

# కాలజ్ఞానములో ఆనంద గురువు


రచయిత

**ధన్వంతరి** (M.Sc)

రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం సభ్యుడు

శ్రీకాకుళం జిల్లా






ప్రచురించిన వారు

**రావణబ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం**

(Regd.No.: 309/2015)

త్రైత శకము–38 ప్రథమ ముద్రణ : ఏప్రిల్–2016

ప్రతులు : 1000 **వెల : 60 /-**

## ఇందూ జ్ఞానవేదిక ప్రచురణలు

01) త్రైత సిద్ధాంత భగవద్గీత.
02) ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.
03) ధర్మము-అధర్మము.
04) ఇందుత్వమును కాపాడుదాం.
05) యజ్ఞములు (నిజమా-అబద్ధమా?).
06) దయ్యాల-భూతాల యదార్థసంఘటనలు.
07) సత్యాన్వేషి కథ.
08) మంత్రము-మహిమ (నిజమా-అబద్ధమా?).
09) శ్రీకృష్ణుడు దేవుడా, భగవంతుడా.
10) గీతా పరిచయము (తె/ఇ).
11) కలియుగము (ఎప్పటికీ యుగాంతము కాదు).
12) జనన మరణ సిద్ధాంతము.
13) మరణ రహస్యము.
14) పునర్జన్మ రహస్యము.
15) త్రైతాకార రహస్యము (త్రైతాకార బెర్ముడా).
16) కథల జ్ఞానము.
17) సామెతల జ్ఞానము.
18) పొడుపు కథల జ్ఞానము.
19) తత్త్వముల జ్ఞానము.
20) తిట్ల జ్ఞానము-దీవెనల అజ్ఞానము.
21) గీతం-గీత (పాటల జ్ఞానము).
22) తత్త్వార్థ బొమ్మల జ్ఞానము.
23) దేవాలయ రహస్యములు (తె/ఇ/క).
24) ఇందూ సాంప్రదాయములు.
25) మన పండుగలు (ఎలా చేయాలో తెలుసా?).
26) జ్యోతిష్యశాస్త్రము (శాస్త్రమా-అశాస్త్రమా?).
27) తల్లి తండ్రి.
28) గురు ప్రార్థనామంజరి.
29) త్రైతారాధన.
30) సమాధి.
31) ప్రబోధ.
32) సుబోధ.
33) ప్రసిద్ధి బోధ.
34) సుప్రసిద్ధి బోధ.
35) సిలువ దేవుడా?
36) దేవుని గుర్తు-963.
37) మతము-పథము.
38) ఇందువు క్రైస్తవుడా?
39) ఆత్మలింగార్థము.
40) నాస్తికులు-ఆస్తికులు.
41) గుత్తా.
42) ప్రబోధ తరంగాలు.
43) త్రైత సిద్ధాంతము.
44) రూపము మారిన గీత.
45) ద్రావిడ బ్రాహ్మణ.
46) తీర్పు.
47) కర్మ పత్రము.
48) ప్రవక్తలు ఎవరు?
49) ధర్మశాస్త్రము ఏది?
50) వార్తకుడు-వర్తకుడు.
51) దేవుని చిహ్నము.
52) ఏది నిజమైన జ్ఞానము?
53) నిగూఢ తత్త్వార్థ బోధిని.
54) ప్రబోధానందం నాటికలు.
55) మత మార్పిడి దైవద్రోహము.
56) మతాతీత దేవుని మార్గము.
57) హేతువాదము-ప్రతివాదము.
58) నీకు నా లేఖ.
59) జీహాద్ అంటే యుద్ధమా?
60) త్రైతశక పంచాంగము.

## ఇందూ జ్ఞానవేదిక మరియు ఇతర సంఘముల ప్రచురణలు

61) త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక ఘంటు.
62) దేవుని జ్ఞానము కబ్జా అయ్యింది.
63) అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు.
64) మరణము తర్వాత జీవితము.
65) ఏ మతములో ఎంత మతద్వేషము?
66) హిందూ మతములో సిద్ధాంతకర్తలు.
67) మూడు గ్రంథములు, ఇద్దరు గురువులు.
68) ప్రతిమ × విగ్రహ-దైవము × దైయ్యము.
69) స్వర్గము ఇంద్రలోకమా!-నరకము యమరాజ్యమా!!
70) ఒక మాట మూడు గ్రంథములు.
**71) ప్రథమ దైవగ్రంథము భగవద్గీత.**
**72) మధ్యమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**73) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**
**74) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు (రెండవ భాగము)**
75) లు అంటే ఏమిటి? (తెలుగు)
76) ఆదిత్య.
77) చెట్టుముందా! విత్తుముందా?

### ఖుదా ఇస్లామిక్ స్పిరిచ్యువల్ సొసైటీ

1. అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు. 2. ఖుర్ఆన్‌లో ఆణిముత్యాలు.
3. అంతిమ దైవగ్రంథములో అర్థాలు-అపార్థాలు. 4. జకాత్ (ఆర్థిక సేవ).
5. అంతిమ దైవగ్రంథములో జ్ఞాన రత్నాలు. 6. షరియతా-జ్ఞానమా.
7. అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు. 8. ఖుదా-అల్లాహ్. 9. రెక్కల గుఱ్ఱము.
10. చంద్రుడు-నక్షత్రము.

### సువార్త క్రైస్తవ సంఘం

1. సువార్త బైబిలు. 2. దేవుని మార్గము-మన ప్రయాణము.
3. మత్తయి సువార్త మర్మాలు. 4. మతాలన్నిటికి ప్రాథమిక జ్ఞానము.
5. మత ధిక్కారము కాదు-సత్యగ్రాహితము. 6. పాప క్షమాపణ ఎలా కలదు?
7. ముందు చూపు.

### ద్రావిడ శ్రేష్ఠి సంఘం

1. సంఖ్య లో అంఖ్య

### రావణ బ్రహ్మ ద్రావిడ బ్రాహ్మణ సంఘం

1. త్రైత సిద్ధాంత పరిశీలన
2. త్రైత సిద్ధాంతం సూపర్ సైన్స్
3. కాలజ్ఞానములో ఆనంద గురువు.

## యోగీశ్వరుల వారి సంచలనాత్మక, ఆధ్యాత్మిక ప్రసంగములు

*DVD'S*

01. సంతకము.
02. సాంప్రదాయము.
03. త్రైతశకము.
04. కోడిపుంజు-పాదరసము.
05. యుగము-యోగము.
06. నైజం-సహజం.
07. ఆత్మకు వెంట్రుక గుర్తు.
08. పైత్యం-సైత్యం.
09. శైవము-వైష్ణవము.
10. ఇందూమహాసముద్రము.
11. సృష్టి-సృష్టికర్త.
12. కాయ-పండు-కాయ.
13. జ్ఞానము-విజ్ఞానము.
14. వార-మాస-వత్సర.
15. సేకూవలి-కూలిసేవా.
16. ధర్మము-అధర్మము.
17. ఏక్‌నిరంజన్-అలక్‌నిరంజన్.
18. గురువులేని విద్య గ్రుడ్డివిద్య.
19. బట్టతల.
20. భగవంతుడు.
21. ద్రావిడులు-ఆర్యులు.
22. ప్రభువు-ప్రభుత్వం.
23. భూతం-మహాభూతం.
24. ప్రభు-ప్రజ.
25. యాదవ్.
26. పుస్తకము-గ్రంథము.
27. వెలుగుబంటు.
28. ప్రకృతి-వికృతి.
29. మాట-మందు.
30. ఏకత-ఏకాగ్రత.
31. హరికాలు-హరచేయి.
32. పుట్టగోసి-మొలత్రాడు.
33. 1 2 3 గురుపౌర్ణమి.
34. చమత్కార ఆత్మ.
35. క్షమించరాని పాపము.
36. మాయకుడు-అమాయకుడు.
37. మరణము-శరీరము.
38. ఎదమీదముద్ర-తల్లి తండ్రి గుర్తు.
39. ద్వితీయుడు-అద్వితీయుడు.
40. బయటి సమాజం-లోపలి సమాజం.
41. సేవా శాతము.
42. ప్రపంచ శ్రద్ధ-పరమాత్మ శ్రద్ధ.
43. శ్రీకృష్ణాష్టమి.
44. దేవునిజ్ఞానము-మాయమహత్యము
45. తల్లి తండ్రి.
46. తల్లి తండ్రి-గురువు దైవము.
47. సమాధి.
48. మతము-పథము.
49. కలియుగము.
50. దివ్యఖురాన్-హదీసు.
51. పుట్టుట-గిట్టుట.
52. తల్లి.
53. గోరు-గురు.
54. కర్మ మర్మము.
55. ఆత్మ.

## యోగీశ్వరుల వారి సంచలనాత్మక, ఆధ్యాత్మిక ప్రసంగములు

*DVD'S*

56. తాత.
57. గురుపౌర్ణమి.
58. ఇందువు-హిందువు.
59. శ్రీకృష్ణజన్మ మధుర.
60. ఆత్మపని.
61. కర్మ లేని కృష్ణుడు- కర్మ ఉన్న కృష్ణుడు.
62. త్రైత సిద్ధాంతము.
63. సహజ మరణం- తాత్కాలిక మరణం.
64. స్త్రీ-పు / లింగము.
65. దేశం మోసం-దేహం మోహం.
66. యోగీశ్వరుల జన్మదిన సందేశము.
67. జీర్ణ+ఆశయము.
68. మేఘం ఒకభూతం- రోగం ఒకభూతం.
69. దేవునికి మతమున్నదా?
70. ఇచ్ఛాధీన కార్యములు- అనిచ్ఛాధీన కార్యములు.
71. ఏది ధర్మము.
72. అధర్మ ఆరాధనలు.
73. మూడు పుట్టుకలు-రెండు జాగాలు.
74. పుట్టినరోజు ఎవ్వరికీ రాదు.
75. నిదర్శ - నిరూప.
76. నటించే ఆత్మ.
77. సంచిత కర్మ.
78. గురువు ఎవరు?
79. శ్రీకృష్ణుడు ఎవరు?
80. సుఖము-ఆనందము.
81. టక్కుటమారా, ఇంద్రజాల మహేంద్రజాల, గజకర్ణ, గోకర్ణ.
82. భయం.
83. దశ-దిశలు.
84. ఆడించే ఆత్మ.
85. స్వార్థ రాజకీయం (స్వ+అర్థ రాజకీయం)
86. మూడు నిర్మాణాలు-ఒక పరిశుభ్రత.
87. ఏది శాస్త్రము?
88. తెలుగులో మూడు-ఆరు-తొమ్మిది.
89. 6-3=6.
90. గుర్తింపబడనివాడు గురువు.
91. జ్ఞానము దగ్గర జాగ్రత్త!
92. చంద్రాకారము (బట్టతల).
93. మతములలో పవిత్రయుద్ధము.
94. మూడు గ్రంథములు.
95. ఏడు ఆకాశములు.
96. దైవగ్రంథము
97. జ్ఞానము కబ్జా అయ్యింది.
98. భక్తి-భయము.
99. జ్ఞానశక్తి.
100. కాలజ్ఞాన వాక్యములు.
101. అర్థము-అపార్థము.
102. తోలేవాడు.
103. గురు చిహ్నం.
104. భక్తి-శ్రద్ధలు.
105. దేవుడు ఇద్దరా! ఒక్కరా!!
106. పురుషోత్తమ.
107. మతద్వేషము.
108. నీ వెనుక వాడు.
109. గ్రంథము - బోధ.
110. ఆట - దోబూచులాట.
111. ప్రజలు-మానవులు.
112. ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.

# ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

## ప్రబోధాశ్రమము (శ్రీకృష్ణమందిరము)

చిన్నపొడమల (గ్రా), తాడిపత్రి (మం), అనంతపురం (జిల్లా) A.P.
Cell : 98665 12667, 99516 75081, 94903 63038.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**

అనంతపురము టౌన్, A.P.
Cell : 97059 59390, 99855 80099

**కె.లక్ష్మీనారాయణాచారి** (ప్రెసిడెంట్)

మార్కెట్‌స్ట్రీట్, ధర్మవరం,
అనంతపురం (జిల్లా),
Cell : 94405 56968,
92900 12413, 94406 01136.

**బి. ఆదిశేషయ్య** (టీచర్) (ప్రెసిడెంట్)

గుత్తి, అనంతపురం జిల్లా
Cell : 9491362448, 7382986963.

**పి. ఆదినారాయణ** (ప్ర.సభ్యుడు)

ముద్దిరెడ్డి పల్లి (గ్రా॥), అనంతపురం (జిల్లా).
Cell : 9440745800, 7259851861.

**ఎ. నాగేంద్ర** (ప్రెసిడెంట్)

క్రొత్త చెరువు (గ్రా,మం)
అనంతపురం జిల్లా. Cell:9493622669
9959316410, 9949995090.

**టి.వి. రమణ** (ప్రెసిడెంట్)

ముదిగుబ్బ (గ్రా) అనంతపురం జిల్లా
Cell : 9440980036, 8185020272.

**పి. నాగయ్య** (ప్ర.సభ్యుడు)

వీకర్ సెక్షన్ కాలనీ, కర్నూలు టౌన్
Cell : 9440244598, 9849303902

**ఇందూ జ్ఞానవేదిక** (Head Office)

చైతన్యపురి,దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రం, Cell:94910 40963,
90329 63963, 98485 90172.

**కె.వెంకటేశ్వర్లు** (ప్ర.సభ్యుడు)

నందికొట్కూరు, కర్నూలు జిల్లా
Cell : 9440047256, 9701956599

**కె.అశోక్‌బాబు** (టీచర్) (ప్రెసిడెంట్)

రామాపురం (గ్రా), వి.కోట (మం).
చిత్తూరు జిల్లా. Cell : 9440305700

**వి. రామక్రిష్ణన్** (వైస్ ప్రెసిడెంట్)

కుప్పం, చిత్తూరు జిల్లా.
Cell : 96527 55110

**డి. బాలాజీ** (వైస్ ప్రెసిడెంట్)

బంగారు పాళ్యం (గ్రా), చిత్తూరు జిల్లా.
Cell : 9985483241, 7396077408.

**బాలం లక్ష్మీనరసింహులు** (ప్రెసిడెంట్)

మదనపల్లి, చిత్తూరు జిల్లా.
Cell : 9440825533, 8519938999.

**వై. రేణుక దేవి** (ఇ.సభ్యులు)

పద్మావతినగర్, తిరుపతి టౌన్,
చిత్తూరు జిల్లా.
Cell : 9491773455, 9032903955.

## ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

**డా॥యం. వెంకటేశ్వర రావు** (ప్రెసిడెంట్)
MD (acu)
శాంతినగర్, నెల్లూరు జిల్లా.
Cell : 9440615064, 9246770277.

**టి. వీరనారాయణ రెడ్డి** (ప్ర.సభ్యుడు)
బట్టేపాడు గ్రా॥ ఆత్మకూరు మం॥,
నెల్లూరు జిల్లా.
Cell : 9494618322, 8374923363

**అనమల మహేశ్వర్** (ప్రెసిడెంట్)
చవటపాల్యం (గ్రా), నెల్లూరు జిల్లా.
Cell : 9494631664, 9490809181, 8106065300.

**రౌతు శ్రీనివాసరావు** (ప్రెసిడెంట్)
ఏటుకూరు రోడ్, దర్గామాన్యం,
గుంటూరు జిల్లా.
Cell : 9948014366, 9052870853

**ఘడియం. పెద్దరెడ్డి** (ప్ర.సభ్యుడు)
నరసరావు పేట, గుంటూరు జిల్లా
Cell : 9989204097, 9849555738

**నర్రా శ్రీనివాస్ రెడ్డి**
కంభం (మం), ప్రకాశం జిల్లా.
Cell : 9849883261, 8142853311,
8187084516.

**చెన్న ఆంజనేయులు** (కరెస్పాండెంట్)
జ్ఞానోదయ హైస్కూల్, ఇటిక్యాల,
రాయికల్ మం॥, కరీంనగర్ (జిల్లా)
Cell : 95507 97782, 95538 30871

**టి. ఉదయకుమార్** (ప్రెసిడెంట్)
భీమవరం వన్‌టౌన్, పశ్చిమ.గో.జిల్లా
Cell : 99482 75984, 73864 33834.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
విశాఖపట్టణము, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.
Cell : 76749 79663, 94400 42763,
89777 13666, 92478 26253.

**ఎన్.బి. నాయక్** (ప్ర.సభ్యుడు)
పెదమడక, అగనంపూడి,
విశాఖపట్నం (జిల్లా), Cell : 73964 92239,
92483 15309, 73862 12589.

**వి.సి.వర్మ (గురూజీ) ఆనందాశ్రమము**
మజ్జివలస (గ్రా, పోస్టు), భీమిలి
(మం), విశాఖపట్నం (జిల్లా).
Cell : 94415 67394, 9502 172711.

**వి. శంకర రావు** (టీచర్) (ప్రెసిడెంట్)
అశోక్‌నగర్, విజయనగరము (జిల్లా).
Cell : 9703534224, 9491785963.

**డా॥బి. ధర్మలింగాచారి** (ప్ర.సభ్యుడు)
శ్రీ కనక మహాలక్ష్మి క్లినిక్,
(S కోట), విజయనగరము (జిల్లా).
Cell: 08966-275208, 9704911737

**తులసీ రావు**
Opp. T.T.D కళ్యాణమండపం,
విజయనగరము (జిల్లా).
Cell : 9441878096, 9030089206.

## ఇందూ జ్ఞానవేదిక ఆధ్యాత్మిక ప్రచురణలు లభించు చిరునామా

**యస్. అనిల్‌కుమార్**
కాకినాడ టౌన్, తూర్పు గోదావరి జిల్లా
Cell:9866195252,
9640526520, 7396038888

**బండారు సత్యనారాయణ**
మామిడి కుదురు (మం),
తూ.గోదావరి జిల్లా, Cell:95535 07141,
84669 20419, 94902 95577

**ఎన్.వి. రామకృష్ణ** (ప్ర.సభ్యుడు)
బొద్దాం (గ్రా), రాజాం (మం),
శ్రీకాకుళం (జిల్లా).
Cell : 9494248963, 9959779187.

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
మల్లిగాం (గ్రా), కొత్తపేట్ (పో),
రాయగడ (జి), ఒడిశా (రాష్ట్రం)
09437527499, 09437527470, 09437975781

**షఫీ షేక్** (Vice President, K.I.S.S)
చెన్నై, తమిళనాడు రాష్ట్రం.
Ph:09445554354.

**షేక్ ఇబ్రహీం** (K.I.S.S Member)
కర్నూల్ టౌన్, ఆం.ప్ర. Ph:70950 08369

**యం. అల్లీపీర్** (K.I.S.S Member)
మడకశిరా, అనంతపురం జిల్లా, ఆం.ప్ర.
Cell : 89780 58081

**షేక్ అమీర్ అలీ** (President, K.I.S.S)
నల్గొండ జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
Cell : 9505768181

**యం. జైరాంనాయక్**
పద్మావతి కాలనీ,
మహబూబ్‌నగర్ టౌన్.
Cell :70321 74830, 90009 16419

**ఇందూ జ్ఞానవేదిక శాఖ**
కొత్తకోట (మం), మహబూబ్‌నగర్ (జిల్లా).
Cell : 87905 58815,
9440655409, 9701261165.

**యం. మురళి**
క్రొత్త బస్టాండు ప్రక్కన, జడ్చర్ల,
మహబూబ్‌నగర్ జిల్లా.
Cell : 97057 16459

**పోటు వెంకటేశ్వర్లు (గురూజీ)**
(ప్రెసిడెంట్)
హుజూర్‌నగర్, నల్గొండ జిల్లా.
Cell : 9848574803, 9866423853.

**బి. దేవేందర్**
సీతానగర్, భువనగిరి టౌన్,
నల్గొండ జిల్లా. Cell : 9948060838
9704885964, 9848141703.

**వి. దుర్గావరప్రసాద్**
భవానీ నగర్, కోదాడ టౌన్, నల్గొండ జిల్లా.
Cell:9963287001, 9866357001.

**ఇ. శ్రీనాథ్ శ్రేష్ఠి**
గణేష్ స్ట్రీట్, జనగాం, వరంగల్ జిల్లా.
Cell : 9573552963, 8096958359.

**ఎ. రాఘవేంద్ర శ్రేష్ఠి**
శ్రీకృష్ణా ఫార్మా, కాలేజీ రోడ్,
హోస్పేట, బళ్ళారి జిల్లా,
కర్ణాటక రాష్ట్రం.
Cell : 097318 16452, 096111 33635.

# మా మాట

భారతదేశ నోస్ట్రడామస్‌గా పేరుపొందిన శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామివారు 400 సంవత్సరాల క్రితం ఈ ప్రపంచములో జరుగబోతున్న విషయములను చెప్పే ప్రయత్నంలో భాగంగా **"కాలజ్ఞానం"** అనే పేరుగా తాళపత్రములపై ఆ దేవుడే రచింపజేసెను.

శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారు తెలియజేసిన అనేక విషయములు జరగటం మనము ఇప్పుడు చూస్తునే ఉన్నాము. ఇంకా జరగాల్సినవి చాలా కలవు. కాలమే వాటిని చూపించగలదు.

శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారు వ్రాసిన అనేక విషయాలు గ్రంథ రూపములలో ఉన్ననూ కొన్ని మాత్రమే లభ్యమైనవి. ఇంకా కొన్ని బయటపడాల్సినవి ఉన్ననూ, అవి ప్రస్తుతం అందుబాటులో లేకపోయినా, భవిష్యత్తులో ఇంకా బయటపడునని నా విశ్వాసము.

మన భారతదేశాన్ని కృతయుగమునుండి ఇందూ దేశమనేవారు. ఎందుకంటే ఈ ప్రపంచమంతా అనేక దేశాలుగా ఇప్పుడున్నట్లు లేకుండా అంతా కలిసి ఉండేది. అయితే ఇందూ దేశమని ఎందుకన్నారంటే, **"ఇందూ"** అనగా "చంద్రుడు" అని అర్థము. చంద్రుడు "జ్ఞానము"నకు గుర్తుగా ఉన్నాడు. అందుకనే శంకరుడు అతని తల భాగంలో బాలచంద్రాకార (నెలవంక) ఆభరణాన్ని ధరించి, నేను జ్ఞానిని అని చెప్పకనే చూపించాడు. అటువంటి ఇందూ దేశములో ఎందరో మహానుభావులు జన్మించారు. మహర్షులు, రాజర్షులు, దేవర్షులు, బ్రహ్మర్షులు జన్మించిన ప్రదేశం మన భారత దేశం, అలాంటి ఆ పెద్దలందరూ కనిపెట్టిన పేరే జ్ఞానదేశము. దానికి పర్యాయపదమే ఇందూ దేశము. మానవులుగా మన జ్ఞానేంద్రియ

ముల శక్తి పరిధి కలిగినది. కనుక మనము గ్రహించిన లేదా తెలియజేయ బోయే విషయములకు కూడా ఆ పరిధే ఉండును గానీ పరిపూర్ణత ఉండదు. ఆ పరిపూర్ణత దేవునికే కలదు. ఆయన తలచుకుంటేనే పరిపూర్ణమైన సమాచారం అందగలదు.. కనుక నా పరిశోధనలో ఏవైనా లోపములు కనిపిస్తే విజ్ఞులగువారు క్రోధా వేశులైకాక, సౌమ్యంగా నన్ను హెచ్చరించి సరిదిద్దవలసినదిగా విజ్ఞప్తి... నా పరిశీలనలో భాగంగా, కాలజ్ఞాన వాక్యములలో కొన్నింటిని చర్చారూప కములుగా తెలుప నిర్ణయించితిని... వాటిని చదివి నన్ను ప్రోత్సహించవలసి నదిగా కోరుచున్నాను. ఇక చదవండి... ఇందులో పాత్రలన్నీ కల్పితములు... ఎవరినీ కించపరచాలని వ్రాయలేదు... పాత్రధారుల ద్వారా తెలుపబడిన విషయములు మాత్రము వాస్తవమని విన్నవించుకుంటున్నాను.

ఇట్లు

ఓ భక్త పరమాణువు

**ధన్వంతరి**

**త్రైత సిద్ధాంతం**

**సూపర్ సైన్స్**

రచయిత

**ధన్వంతరి** (M.Sc)

# కాలజ్ఞానములో ఆనంద గురువు

ఒక సైన్స్ లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నేను వివిధ రచయితలు శ్రీ కాలజ్ఞానాన్ని వారికి అర్థమైన వాటిని వారి శైలిలో రచించిన రచనలను చదవటం జరిగింది. నేను చదివిన కాలజ్ఞాన గ్రంథములలో అందరూ వారి అభిప్రాయాన్ని తెలియజేశారు. వాటిని చదివిన తరువాత ఆ మహానుభావుడు రచించిన కాలజ్ఞానంపై నేను కూడా నా అభిప్రాయాన్ని, నాకర్థమైన రీతిలో వివరించాలనీ, మీతో ఆ విషయాలు పంచుకోవాలని నా శుభ ఆకాంక్ష. "శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారు వ్రాసిన కాలజ్ఞాన విషయములు అర్థము చేసుకోవటం, అర్థము అవడం అనేది దైవ సంకల్పం లేకుండా జరుగదు" అనేది నా అభిప్రాయం. చిన్న చీమ పెద్దబండను కదిలించిందంటే, ఉడుత ఏటిలో ఉన్న నీరు పీల్చేసిందంటే, ఇవన్నీ దైవ అనుగ్రహం లేకుండా జరుగవు. కనుక శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారు వ్రాసిన కాలజ్ఞానముపై పరిశోధన, పరిశీలన చేయటం ఎవ్వరికైనా పెద్ద సాహసమే అగును. అందులో భాగంగా ఆధ్యాత్మిక కోణంలో నేను చేసిన పరిశోధనలో కొన్ని వజ్రాలు, మరికొన్ని ముత్యాలు, పగడములలాంటివి కూడా దొరికాయి. అయితే ప్రపంచపరమైన వస్తువులతో శ్రీ బ్రహ్మంగారు వ్రాసిన విషయాలను పోల్చటం సబబు కానప్పటికీ... వారి వాక్యాలను మన పరంగా పోల్చటం జరిగింది తప్ప, వారిని సరిపోల్చటం కాదు అని విజ్ఞులు అర్థము చేసుకోగలరు.

నేను సేకరించిన గ్రంథములనుండి, నాకు అర్థమైన రీతిలో మీతో పంచుకోవాలనుకుంటున్నాను. అయితే నేను వెలిబుచ్చిన అభిప్రాయము లతో ఏకీభవించమని ఎవరినీ నిర్బంధించుటలేదు. నేను వ్రాసిన అంశాలలో ఉన్న అర్థములు ఒక్కసారి తొందరపడకుండా ఆలోచించండి...మీకే కొంతకు కొంతైనా లేదా అంతా అయినా వాస్తవమని అనిపిస్తే విశ్వసించండి, లేకపోతే ఈ గ్రంథాన్ని వదిలివేయండి అని చెబుతూ ప్రారంభిస్తున్నాను.

అది ఒక పెద్ద కళాశాల కళాప్రాంగణము. విద్యార్థినీ విద్యార్థు లందరూ ఆ ప్రాంగణములో, ఉద్యానవనమంతా సీతాకోక చిలుకలతో నిండినట్లుగా శోభాయమానంగా ఉన్నారు. అది కళాశాలకు విద్యార్థులు వచ్చే సమయం కనుక ప్రాంగణమంతా వర్షఋతువులో నీటితో పొంగుతున్న ఏరులాగా ఉంది. ఇంతలో కళాశాల మొదటి గంట మ్రోగింది. విద్యార్థులు ఎవరి తరగతి గదులకు వారు వెళ్తున్నారు. ఎదురుగా వస్తున్న ఉపాధ్యాయు లకు నమస్కరిస్తూ విద్యార్థులు అందరూ తరగతి గదులలోకి చేరారు. క్రమశిక్షణకు మారుపేరైన ఆ కళాశాలలో నిశ్శబ్ద వాతావరణం సంతరించు కున్నది. తరగతి గదులకు ఉపాధ్యాయులు వెళ్ళి పాఠాలు చెప్పనారంభించారు. (ఒక తరగతి గదిలో జరుగుచున్న సంభాషణగా మిమ్మల్ని ముందుకు తీసుకు వెళ్ళే ప్రయత్నం చేస్తున్నాను. చదివే ప్రయత్నం చేయండి) ఉపాధ్యాయుడు ప్రవేశించగానే....

**విద్యార్థులు :-** నమస్కారం మాష్టారూ!

**శ్రీ సూర్యప్రతాప్ గారు (ఉపాధ్యాయుడు) :-** నమస్కారం విద్యార్థి మిత్రులారా! మనకు ఈ సంవత్సరము కేటాయించిన పాఠ్యాంశములు అన్నీ అయిపోయాయి. ఇప్పుడు పునఃవిశ్లేషణతో పాటు ఆ అంశాలలో ఉన్న విషయాలను పరిశోధనాత్మకంగా కూడా తెలుసుకునేందుకు అవకాశము ఇచ్చి ఇప్పటికి ఐదు దినములు అయింది. ఎవరైనా ఆ దిశగా ఆలోచించే ప్రయత్నం ఏమైనా చేశారా?

**చంద్రమౌళి (విద్యార్థి) :-** నేను కొంత ప్రయత్నం చేశాను సార్! ఇంకా కొంత చేయాల్సి ఉంది. దానికి మీ సహకారం అవసరము సార్.

**శ్రీ సూర్య ప్రతాప్ గారు :-** మిస్టర్ చంద్రమౌళీ! నువ్వు ఒక్క అడుగు ముందుకు వేస్తే నిన్ను వంద అడుగులు ముందుకు తీసుకువెళ్తాను. ఇంతకీ

ఏ విషయమై పరిశోధన జరుపుచున్నావో చెప్పినచో దానిని అనుసరించి నా సహకారం తప్పక ఉంటుంది.

**చంద్రమౌళి :-** కృతజ్ఞున్ని సార్! నేను మన కళాశాలలో ఉన్న తాళపత్ర గ్రంథములుగా భద్రపరచిన వాటిలో, నిన్ననే కొన్నింటిని చూసి, చదవటం జరిగింది. ఆ తాళప్రత గ్రంథములను ఏ సౌకర్యాలు లేని ఆ రోజులలో ఎంతో శ్రమకోర్చి, తాటి ఆకులపైన వ్రాయటం చాలా ఓపికతో కూడిన పని అని అర్థమయినది. వాటిలో సుమారు 400 సంవత్సరముల క్రితం వ్రాసిన **"కాలజ్ఞానం"** అనే పేరుతో తాళపత్ర గ్రంథాన్ని చూసి కొంత ఆశ్చర్యపడితిని. దానిని అనుసరించి వాటిలో కొన్ని వాక్యాలను పరిశీలించి వాటికి వివరణ ఏమైనా అందించగలమేమో, తద్వారా వివిధ రచయితలు శ్రీ వీరబ్రహ్మంగారు వ్రాసిన కాలజ్ఞాన వాక్యాలను అర్థము చేసుకున్నట్లుగానే మనమూ మన అభిప్రాయాన్ని తెలుపాలని కుతూహలంగా ఉంది. అయితే ఆ గ్రంథమే కాకుండా ఇంకా ఎవరైనా రచయితలు వ్రాసిన కాలజ్ఞాన వివరణలు నాకు మీరిచ్చిన వాటితో సంకలనం చేసి, తద్వారా నా అభిప్రాయాన్ని తెలుపాలని నా కోరిక.

**విశ్వనాథ్ (విద్యార్థి) :-** నా దగ్గర 'కాలజ్ఞానం' అని పేరుతో గ్రంథము కలదు గానీ రచయిత పేరు కలిగిన కాగితములు చిరిగిపోయాయి. కాని అది సుమారు 70-80 సంవత్సరముల క్రితం ముద్రణ జరిగినట్లు కనిపిస్తున్నది. బహుశా ఆ గ్రంథములో ఏదో పేజీలో చెన్నపట్నం అని వ్రాసివుంది. బహుశా ఇప్పుడు మద్రాస్, చెన్నై అని చెప్పుకునేది చెన్నపట్న మేమో. ఆ గ్రంథాన్ని తెమ్మనినచో తెచ్చెదను.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** తప్పకుండా తెమ్మనమనే చెప్తున్నాను. నా వద్ద కూడా ఎవరో రచయిత వ్రాసిన కాలజ్ఞాన గ్రంథముంది. దానిని కూడా తెచ్చి పరిశీలిద్దాం...

**వీరాచార్యులు (విద్యార్థి) :-** మాష్టారూ! శ్రీ బ్రహ్మంగారిని భారతదేశ నోస్ట్రడామస్ అంటారు కదా! ఆయనెవరు, ఏ దేశస్తుడు? మన బ్రహ్మంగారిని ఆ విధముగా అనుటకు కారణమేమి? అని నా సందేహం.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** మైఖేల్ డి నోస్ట్రడామస్ (Michel de Nostredamus) అనునది అతని పూర్తి పేరు. ఆయన ఫ్రెంచ్ దేశస్థుడు. ఆయన 16వ శతాబ్దానికి చెందిన ఒక తత్త్వవేత్త. ఈయన కూడా బ్రహ్మంగారు వలె ఎన్నో భవిష్యత్తులో జరిగే విషయాలను చెప్పగలిగారు. ఆ విధముగా జరిగాయి కూడా. ప్రపంచమంతా తెలియబడిన నోస్ట్రడామస్‌ను ఉదహరిస్తూ, సరిపోల్చుతూ అదే విధముగా భవిష్యత్తులో జరిగే సంఘటనలు చెప్పగలిగిన శ్రీ వీరబ్రహ్మంగారిని కూడా ప్రపంచమంతా తెలిపే విధముగా భారతదేశ నోస్ట్రడామస్ అని సరిపోల్చి చెప్పటం జరుగుచున్నది.

**జలంధర్ (విద్యార్థి) :-** బ్రహ్మంగారు కాలజ్ఞానముతో పాటు తత్త్వములు కూడా వ్రాశారు కదండీ! అందులో నిగూఢమైన రహస్యములు కలవని విన్నాను. వాస్తవమేనా సార్.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** వాస్తవమే జలంధర్! అందుకు ఉదాహరణగా నేను చిన్నప్పుడు ఎప్పుడో చదివిన తత్త్వంలో ఒక భాగము గుర్తుకు వస్తున్నది. అది ఏమంటే...

స్వయముగా వెలిగేటి శక్తి దేనికీ లేదు
సర్వేశ్వరునికి తప్ప అని తెలియండయ్యా!
సూర్యచంద్రాదులు సర్వ గ్రహములు
ఆ వెలుగులోనే వెలుగుచున్నాయయ్యా!

**పృథ్వి (విద్యార్థి) :-** ఇటువంటి విషయాలు కొందరు అంగీకరించరు ఎందుకు?

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** ఏ విషయములను గూర్చి అంగీకరించ రంటున్నావు?

**పృథ్వి :-** అంటే ఈ ప్రపంచానికి అంతటికీ అణురహితమైన ఆత్మ, పరమాత్మ, జీవాత్మలున్నాయని, ఈ సృష్టికి అంతటికీ కారణం ఒక శక్తి ఉందనీ, దానిని నిర్వచింపలేమని అనే మాటను పై తత్త్వంలో "దేనికీ వెలుగు లేదు సర్వేశ్వరునికి తప్ప" అనే విషయాలను అంగీకరించరు కదా కొందరు, ఎందుకు? అని నా సందేహం.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** అందుకే ఒక ప్రముఖ వ్యక్తి అంటాడు. "తెలివైన వారు చేసే మొదటి పనిని తెలివి తక్కువవారు చివరిలో చేస్తారు" అని. ఎప్పటికైనా దైవశక్తి ఒకటి ఉందని అందరూ తెలుసుకుంటారు. ఆ విధముగా తెలుసుకునే సందర్భం వస్తుందని ఎందుకు మనము ఆశించ కూడదు. విజ్ఞాన శాస్త్రములో పేరొందిన మేధావులైన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, నీల్స్‌బోర్, ఐజక్ న్యూటన్ మొదలగువారు సుమారు వందమంది పైగా సైంటిస్ట్‌లే ఈ ప్రపంచాన్ని నడిపించే శక్తి ఉందని అంగీకరించినప్పుడు కొందరు అంగీకరించక పోవటం కూడా దానికి పరోక్షంగా విలువనిచ్చినట్లే అగును కదా! అందుకే "దేవుడు అనేవాడు లేకపోతే, ఆయన లేడు అనే భావము కూడా ఆ కొందరికి వచ్చి ఉండేదికాదు" అని నా భావన.

**పృథ్వి :-** మాష్టారూ! నాకో సందేహం అదేమంటే భవిష్యత్తులో జరుగబోయే విషయాలను చెప్పటం ఏ వ్యక్తికైనా ఎట్లు సాధ్యపడుతుంది. ఒక విధముగా శ్రీ బ్రహ్మంగారు బ్రహ్మర్షి స్థాయికి చెందిన వ్యక్తి కనుక ఆ విధముగా చెప్పి యుండవచ్చు అని ఆధ్యాత్మిక కోణంలో అంగీకరించవచ్చును. కానీ,

నోస్ట్రడామస్ మహాశయునికి కూడా అంటువంటి శక్తి ఉందా? ఉంటే దానిని ఇప్పుడున్న సైన్స్‌తో అనుసంధానించి చెప్పుటకు అవకాశము ఉందంటారా? దీనిని సైన్స్‌తో వివరణ ఇవ్వగలిగితే ఆధ్మాతిక కోణం బలపడుతుందేమో అని నా ఆలోచన.

**శ్రీ చంద్రకాత్ (కళాశాల ప్రిన్స్‌పాల్ గారు) :-** ఏమిటి మాష్టారూ! పృథ్వి ఏవో ప్రశ్నల బాణాలు సంధిస్తున్నాడు? సైన్స్, ఆధ్యాత్మికం అంటున్నాడు. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మహాశయుని గూర్చి చర్చ జరుగుతున్నట్లున్నది. ఎందుకంటే ఆయన సైన్స్ ఆధ్యాత్మికము గురించి ఒక మంచి మాట అన్నాడు. **"ఆధ్యాత్మికత లేని విజ్ఞానం కుంటిది, విజ్ఞానం లేని ఆధ్యాత్మికత గుడ్డిది"** అని ఆయన అన్నట్లు ఎక్కడో చదివాను.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** ఏమీ లేదుసార్! మన విద్యార్థి చంద్రమౌళి తన ప్రాజెక్ట్‌లో భాగంగా "బ్రహ్మంగారి కాలజ్ఞానం" పైన పరిశోధన చేయాలని అనుకుంటున్నాడు. అయితే వాడికి కొన్ని సందేహాలున్నాయి. నేను వాటి గురించి చెప్తూవుంటే, పృథ్వి కూడా కొన్ని ప్రశ్నలు సంధించాడు అంతేసార్!

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** ఏమిటా ప్రశ్నలు? ప్రశ్నలంటే నాకు చాలా ఇష్టం, ఎందుకంటే జవాబులు మనవద్ద లేకపోతే మన బుద్ధికి పని పడుతుంది. మనం పదును తేరుతాం. ఎందుకంటే ప్రతీవ్యక్తి ఒక అభ్యాసకుడే అయి ఉండాలి అనేది నా ఉద్దేశ్యం.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** పృథ్వీ అడగవోయ్! నీకు వచ్చిన సందేహాలు.

**పృథ్వీ :-** అలాగే ప్రిన్సిపాల్‌గారూ! భారతదేశ నోస్ట్రడామస్‌గా పేరు పొందిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు ఏ విధముగా జరుగబోయే విషయాలను చెప్పి ఉంటారు. ఆధ్యాత్మిక కోణంలో ఏదో వివరించలేని శక్తి అతనిచేత వ్రాయిస్తే, అదే శక్తి నోస్ట్రడామస్ మహాశయునికి కూడా ఉందా? ఉంటే

ఆ శక్తి ఏది? దానికి సైన్స్ కోణంలో వివరణ ఉందా? వివరణ ఉంటే తద్వారా సైంటిస్ట్‌లు ఆధ్యాత్మికత వైపు పరిశోధన సాగిస్తారు కదా! అనేది నా ప్రశ్న.

**శ్రీ చంద్రకాంత్ గారు :–** మంచి ప్రశ్నవేసి నా మెదడుకు పని కల్పించావు. నోస్ట్రడామస్ మహాశయుడు గానీ, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములు వారు గానీ చెప్పిన విషయాలు **ఆత్మబలంతో, ఆత్మద్వారా** చెప్పగలిగారు అనేది అసలైన సమాధానం అవుతుంది. సైన్స్ కోణంలో చెప్పడం ఎట్లా అంటే, దానినే మేధావులు "ప్రీకాగ్నిషన్" అని పేరు పెట్టారు. జరుగబోయే విషయాలను చెప్పటం అని దాని అర్థము. అయినా ప్రీకాగ్నిషన్ అనే శక్తి కూడా అణు రహితమైన మన శరీరములలో ఉన్న ఆత్మ చేయిస్తేనే జరిగేది. ఆ విధముగా జరిపించటం ఆత్మ ఒప్పుదలను బట్టి ఉంటుంది. ఆ ఒప్పుదల పై వారిద్దరి శరీరాలనుండి జరిగాయి.

**చంద్రమౌళి :–** అటువంటి ఒప్పుదల అందరిలోనూ ఎందుకు జరగటం లేదు?

**శ్రీ చంద్రకాంత్ గారు :–** ఆత్మవిద్యకు నీవు దరఖాస్తు చేసుకుంటున్నావు కనుక, నీకు ఆ ఒప్పుదల అర్థమవ్వాలని ఆశిస్తున్నాను.

**పృథ్వి :–** అదేంటి సార్! అదేదో కళాశాలలో ప్రవేశించేందుకు పెట్టే దరఖాస్తులాగా ఆత్మవిద్యకు దరఖాస్తు పెట్టాలంటున్నారు. నాకు అర్థమయ్యేటట్లు చెప్పండి ప్లీజ్...

**శ్రీ చంద్రకాంత్‌గారు :–** ఇందులో అర్థము కాకపోవడానికి ఏముంది? కళాశాలలో చేరేందుకు దరఖాస్తు పెడితే నీకు సీటు రావచ్చు, రాకపోవచ్చు. కానీ ఆత్మవిద్యలో నీవు ప్రవేశించేందుకు దరఖాస్తు పెడితే తప్పకుండా

అవకాశం వస్తుంది అందులో చేరేందుకు, ఎంత నిండినా ఇంకా ఒకరికి అవకాశము ఉంటూనే ఉంటుంది. అలాగని ప్రపంచ విద్యలు నేర్వవద్దని చెప్పటం లేదు.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** ఏమయింది సార్! ఈ దినము. ఇన్నాళ్ళ మీ మాటలలో ఆత్మవిద్య అనే మాటలు వినలేదు. అదియునూ గాక మీరు సైన్స్ సబ్జెక్ట్‌లో నిష్ణాతులై ఉండి, మరో కోణంలో ఎందుకు మాట్లాడు చున్నారు. ఆ విద్యలో నాకు ప్రావీణ్యత లేకపోయినా ప్రవేశం మాత్రం ఉంది మీరు మీ మాటలతో ప్రావీణ్యం ఉన్నట్లు అనిపిస్తున్నది. దీనికి మీరేమంటారు?

**శ్రీ చంద్రకాంత్ గారు :-** ఆత్మవిద్యను బయటకు చెప్పాలంటే ఒక్క దేవునికే సాధ్యం. తద్వారా మనమెంతయినా విశ్లేషణ చేయవచ్చు అని అంటాను. దేనినైనా నమ్మడానికి కారణాలు అక్కరలేదు గానీ నమ్మకపోవడానికి కారణాలు వెతుక్కోవాలి, అందుకే ఒక ప్రముఖ వ్యక్తి అంటారు **"కానితనం తెలిస్తే, అయినతనం అందివస్తుంది"** అని. అంటే ప్రపంచములో శాశ్వతం కానిది ఏదో తెలిస్తే శాశ్వతమైనది తెలుస్తుందని దాని అర్థము.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** మీరిప్పుడు చెప్పే **"ఆత్మవిద్య"** అనే మాట వలన, ఆ విద్యవలన దేవుడు తెలియబడతాడా! సార్.

**శ్రీ చంద్రకాంత్ గారు :-** అసలు 'దేవుడు' అనే మాటను మీరు నిర్వచించ గలరా?

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** దేవుడు అనే మాటను నిర్వచించటం అంటే ఏమిటో? అ ప్రశ్నే అర్థము కాలేదు.

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** "దేవుడు" అనే పదం 'దేవులాడు' అనే పదము

నుండి వచ్చింది. దేవులాడుట అంటే వెతకుట అని అర్థము. దేవుడు అంటే **'దేవులాడబడే వాడు'** అని అర్థము. ఆ విధముగా నీవు దేవులాడితే "దేవుడు" అనే పదానికి అర్థము తెలిసి దేవుడు ఎలా ఉన్నాడో అర్థమవు తుంది. ఈ రోజు దేవుడు అంటే ఈ సమాజంలో భక్తికంటే భయం ఎక్కువగా ఉంది. దేవుడు అంటే భయం లేకపోతేనే జ్ఞాన వికాసం జరుగుతుంది. అంటే భయం లేకపోవటం అంటే దేవుడు లేడు అని చెప్పటంలో తప్పుగా అర్థము చేసుకోకపోతేనే అంతరార్థం అర్థమవుతుంది. "భౌతిక బందీఖానా నుండి విడుదలైతేనే ఆత్మ అనే భవనపు తలుపులు తెరచుకుంటాయి.

**చంద్రమౌళి :-** అంటే "ప్రీ కాగ్నిషన్" అనే అతీంద్రియ శక్తులను మన సైన్స్ అంగీకరించిందా సార్! ఒకవేళ అతీంద్రియ శక్తులు ఉన్నవి అనేందుకు సైన్స్ జ్ఞానం తోడ్పడితే ఆధ్యాత్మిక మార్గములోకి వారిని ఆకర్షించటం సులువు అవుతుందేమో అని నా ఉద్దేశ్యం. తద్వారా శ్రీ బ్రహ్మంగారు చెప్పిన కాలజ్ఞానమున, ఆత్మజ్ఞాన విషయాలలో ఉన్న సైన్స్ అర్థమవగలదేమో! అని నా భావన.

**శ్రీ చంద్రకాంత్ గారు :-** ఆధ్యాత్మిక విద్యలోకి ఆకర్షింప చేసుకోవటం అనటానికి ఆధ్యాత్మిక విద్య ఏమీ అమ్ముడుపోయే వస్తువు కాదు. ఎవరికి వారు అహాన్ని తగ్గించుకుని నోటికి పని చెప్పకుండా కొంత సమయం చెవులకు పని చెప్పాల్సి ఉంటుంది. అందుకు ముందు మనమందరం నోటికి తాళం వేసి, చెవులు రిక్కించి అప్పుడప్పుడు నోటికి తాళం నెమ్మదిగా తీస్తూ ఉంటే, అప్పుడు నీవు బుద్ధికి పదునుపెడుతూ ఉంటే, నీవు పదునెక్కు తున్నట్లే. సరే! ప్రస్తుతానికి విషయానికి వస్తే, ప్రీకాగ్నిషన్, టెలిపతీ, క్లైయర్ వాయన్స్‌లాంటి అతీంద్రియ శక్తులు ఉన్నవారిని గూర్చి కొంత పరిశోధన చేసి, మేధావులైన కొందరు చెప్పిన మాటలను ముందు చెప్పుకుని తరువాత మా అభిప్రాయాన్ని, మా గురువుగారి అభిప్రాయాన్ని జోడించి విశ్లేషిస్తాను.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** అంటే మీకు Ph.D (పి.హెచ్.డి) ఇచ్చిన వారా సార్!

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** కాదు, కాదు ప్రపంచ విద్యలలో గురువులం అని పిలిపించుకునే వారు ఉండవచ్చును. వాస్తవముగా నాతోపాటు, పిల్లలకు పాఠాలు చెప్పేవారందరము బోధకులు అవుతాము తప్ప, గురువులము కాము. అసలు 'గురువు' అనే పదము ఒకటే ఉంది. దానికి బహువచనం ఉండకూడదు. 'గురువు' అనే పదం 'గుర్తు' అనే పదం నుండి వచ్చింది. దేవుడు అనే గుర్తును తెలిపేవాడు కనుక ఆయనను గుర్తు అని కూడా అనేవారు, అంతేకాకుండా 'గురు' అని కూడా అన్నారు. **"గు' కారో గుణాతీతః, 'రు' కారో రూపవర్జితం"** అంటే గుణములున్నా గుణాలలో లేని వాడు, రూపం ఉన్నా రూపంలేనివాడైన దేవునితో సమానం అని అర్థము.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** మరి 'గురువు' అనే పదములో 'వు' దేనిని సూచిస్తుంది.

**శ్రీ చంద్రకాంత్ :-** 'వు' 'డు' అనేవి పదములను పూర్తిగావించుటకు అంత్యపదాలుగా వాడుతుంటారు. అంతేతప్ప ప్రత్యేక అర్థము లేదు. గురువు వలననే దేవుడు తెలియబడతాడు, తల్లి వలననే తండ్రి తెలియబడతాడు, అనే ఉద్దేశ్యంతో తల్లి-తండ్రి, గురువు-దైవము అనే వరుసను పూర్వపు జ్ఞానులు తెలిపారు. కనుక 'గురువు'ను 'గురువులు'గా మార్చకూడదు. ఈ విశ్వానికి ఇంతవరకూ తెలియని విషయాలు ఎక్కడైతే తెలియబడు చున్నాయో, ఎక్కడా ఎవరూ వ్రాయని విషయాలు వ్రాస్తున్నారో, అక్కడ గురువు ద్వారా ఆ విషయాలు తెలుస్తున్నాయి అనేందుకు అవకాశం ఉంది. అటువంటి గురువునే, వాస్తవ గురువుగా లెక్కించాలి. మిగతా వారంతా ఎక్కడో విన్న దానినో, చూసిన దానినో విశ్లేషించి చెప్పగలరు

తప్పు స్వంతంగా చెప్పలేరు, అందుకు మనమందరము బోధకులే అగుదుము, నాకు పి.హెచ్.డి ఇచ్చిన అతను కూడా ఒక బోధకుడే అని ఒప్పుకోవాలి. అంతేగానీ ఆయనను చిన్నబుచ్చానని మీరు అనుకోకూడదు మరి. సత్య ప్రకటన చాలా కష్టమైనది కనుక అపార్థం చేసుకోకండి.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** సరే సార్! ఇంతకీ ఆ గురువు గారు ఎవరు సార్! ఆయన పేరేమి?

**శ్రీ చంద్రకాంత్ గారు :-** ఆయనెవరు అనేది ముందు ముందు అందరికీ తెలుస్తుంది. ఆయనెవరో తెలిపే చినుకులు ప్రారంభమయ్యాయి. అవి జ్ఞానపు చినుకులు. ఆ జ్ఞానపు చినుకులు త్వరలో జ్ఞానవర్షముగా పడబోతున్నది ఈ ప్రపంచమంతా, ఆ జ్ఞానవర్షంలో అందరం ముద్దయి పోయే రోజు తప్పక వస్తుంది అనేది నా అభిప్రాయం. అప్పుడు ఆయనెవరో కొందరికే కాకుండా అందరికీ తెలుస్తుంది. పరిపూర్ణమైన మూలము ఒకటుంది. ఆ పరిపూర్ణమైన మూలమునకు అతీతంగా ఏదీ లేదు. ఆ మూలాన్నే దైవశక్తి అనవచ్చు. దానిని తెలుసుకోవడానికి, వాటి రహస్యాలు ఎరుక పరచడానికి సామాన్య శాస్త్ర విజ్ఞానం ఒక్కటే సరిపోదు. దివ్య జ్ఞానము అనగా అసామాన్య శాస్త్రం కూడా అవసరమవుతుంది. సరే! ప్రస్తుత విషయానికి వస్తే, ప్రీకాగ్నిషన్ అంటే ముందే జరుగబోయే వాటిని గూర్చి చెప్పటం అనేది, ప్రపంచ పరంగా మేథావులైన వారి సమాధానం వింటే ఇట్లా వుంది. "ప్రతీ వ్యక్తిలోనూ పంచేంద్రియాలతో పాటు మరో అతీంద్రియ శక్తి కూడా ఉంటుందని కొందరి అభిప్రాయం. చాలామంది సైంటిస్టులు అతీంద్రియ శక్తులైన టెలీపతి (దూరంగా ఉన్నవాటిని చూడటం) క్లయర్‌వాయన్స్ (ఒక ప్రదేశంలో జరుగుతున్నది కళ్ళకు కట్టినట్లుగా చెప్పగలగడం) ప్రీమానిషన్ (గాలిలో తేలటం) వంటివి ఉన్నాయని ఋజువు

చేశారు. వీటిని పరిశోధించి, వాస్తవమే అని వ్రాసిన వాటిని మన భారతదేశము గర్వించదగ్గ సైకియాట్రిస్ట్, డాక్టరుగారు అయిన డా॥ బి.వి పట్టాభిరామ్ గారు ఆ రోజులలో "ఆంధ్రప్రభ" పత్రికలలో "అద్భుత ప్రపంచం" అనే శీర్షికలో ప్రచురించారు. అవన్నీ ఆయన పరిశోధించి, నమ్మి వ్రాసిన వ్యాసాలవి, దయచేసి చదవండి లేదా ఆయన ఈ మధ్య వ్యాసాలన్నింటిని క్రోడీకరించి ఎమెస్కోబుక్స్ వారు "అద్భుత ప్రపంచం – అతీంద్రియ శక్తులు" అనే టైటిల్‌తో పుస్తకం ఆరవ ముద్రణ సెప్టెంబర్ 2013 న విడుదలైంది. ఆ పుస్తకాన్ని చదవండి. ఆయన ఎంత లోతుగా పరిశోధించి వ్రాశారో తెలుస్తుంది. అంతేగాని హేతువాదం – నాస్తిక వాదం అనే కొడవలితో ప్రతీ దానిని కొట్టివేస్తాం, నరికేస్తాం అనే ధోరణి నుండి బయటకు రండి... మనము చేసే పొరపాట్లు తక్కెడలో సత్యం విలువ కరిగిపోదు అంతరలయంగా ఉంది దానిని వినే ప్రయత్నం చేయక పోవటం అజ్ఞానం కాదు, మూర్ఖత్వం అవుతుంది. ఎందుకంటే అజ్ఞానానికి మందు ఉంది కానీ, మూర్ఖత్వానికి మందే లేదు.

**చంద్రమౌళి :–** అంటే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు చెప్పిన విషయాలు అతీంద్రియ శక్తిద్వారా చెప్పారు, ఆ శక్తి వారిలో ఉండే అణురహితమైన ఆత్మ ద్వారా, అందింపబడితే దానిని ఆయన మన సైన్స్ కోణంలో "ప్రీకాగ్నిషన్" అనే పేరుతో గల శక్తితో వ్రాయగలిగారని చెప్పవచ్చు అన్నమాట.

**శ్రీ చంద్రకాంత్‌గారు :–** అంతే కదా! మానవుడు అంటే ఏమిటి? అతనికి ఉన్న పంచేంద్రియాల పరిధి ఎంత? పంచేంద్రియాలకు ఒక పరిధి ఉంది. ఆ హద్దు దాటి ఏమీ చూడలేడు, వినలేడు, తినలేడు, మాట్లాడలేడు, స్పర్శను తెలుసుకోలేడు. అటువంటి అతుకుల పరిధి పెట్టుకుని, నేను చెప్పేదే,

నాకు తెలిసినదే ప్రమాణం అని విర్రవీగే వారందరూ, తలలు వంచుకోవాల్సిన పరిస్థితులు ఇప్పుడిప్పుడే వారి పరిశోధనలలోనే కనిపిస్తున్నాయి. ఇప్పుడు ఫిజిక్స్, కెమిస్ట్రీ, న్యూరాలజీ, సైకాలజీలలో జరిపిన పరిశోధనా ఫలితాలను పొడి చేస్తే, వాస్తవం బయటపడింది. అది ఏమనంటే శక్తి, పదార్థముల రెండింటి యొక్క క్రీడయే ఈ సృష్టి అంతా అని తెలిసింది. ఆ శక్తే పరమాత్మ, పదార్థము అంతా ప్రకృతి. దీనినే ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మహాశయుడు సాపేక్ష సిద్ధాంతములో చెప్పింది. శక్తిని నిర్వచింపలేము, శక్తిని సృష్టించలేము, శక్తిని నాశనం చేయలేము అని పరిశోధకులే చెప్తున్నారు. శక్తి పదార్థముగా మారగలదు, పదార్థములలో ఉండేదంతా ఆ పరమాత్మ శక్తినుండి ఊడిపడ్డదే. ఆ ప్రకృతి లేదా పదార్థములతో మనము సమస్తము తయారయితే, ఆ పదార్థమునకు స్పందనలు వాటి పనులు చేయాలంటే, ఆ జఢమైన ప్రకృతికి అది సాధ్యపడదు. అందుకు పరమాత్మ అనే శక్తి అవసరం అందుకే ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మహాశయుడు $E=MC^2$ అన్నాడు... ఇక్కడ E అంటే ఎనర్జీ (శక్తి), M అంటే పదార్థం (ప్రకృతి) 'C' అనేది కాంతి యొక్క వేగం ఎంత అంటే 1,86,300 miles/second దీనిని దేనితో పోల్చాడంటే అణువులతో తయారు కాని జీవులలో ఉన్న మనస్సు అనే దానితో పోల్చాడు. దీనిని నా ఉద్దేశ్యములో అయితే నిద్రలో మనస్సు అనే మధ్యవర్తి సెంట్రల్ నెర్వస్ సిస్టమ్ అనే బ్రహ్మనాడిలో ఉండలాగా మారును కనుక, ఎప్పుడూ నీ జఢమైన నీ శరీరాన్ని నడిపించే ఆత్మ చైతన్యంగా కూడా చెప్పుకోవచ్చునేమో...

**శ్రీ సూర్యప్రతాప్ గారు :–** మరి మీరు పైన $E=MC^2$, 'E'ను కూడా ఆత్మశక్తే అని చెప్పారు. అణురహితం అన్నారు. మరి 'C'ను కాంతి యొక్క వేగాన్ని మనస్సు కాదు అని మరల ఆత్మ చైతన్యం అంటున్నారు. రెండింటిలో ఏది వాస్తవం.

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** నేను పైన 'E' ను గురించి చెప్పింది, మొత్తం విశ్వమంతా ఆవహించిన శక్తి గురించి, దానినే మేము పరమాత్మ అని చెప్పింది. దానినే Absolute soul (అబ్‌సల్యూట్ సోల్) అంటాము. దానినుండే మనము చూస్తున్న ప్రకృతి తయారయితే అందులోనే పరమాత్మ శక్తి ఉంది. అయితే ఆ పరమాత్మ శక్తి జీవ, నిర్జీవ పదార్థములలో కూడా కలదు. అయితే జీవ పదార్థములలో కలిగే కదలికలు, స్పందనలు మాత్రము ఆ పరమాత్మ శక్తినుండే వెలువడిన కొంత శక్తి 'ఆత్మగా' మారి స్పందనలు కలుగజేస్తున్నది. జీవులలో అన్ని పనులు ఈ ఆత్మయే కలిగిస్తున్నది కాగా పరమాత్మ అనేవాడు (అనేది) మాత్రము ఏ పనీ చేయకుండా అంతటా తటస్థంగా ఉన్నాడు (ఉంది). ఆ పరమాత్మ నుండి వెలువడిన కొంత శక్తే జడమైన మన శరీరాల ద్వారా అన్ని పనులు చేయిస్తున్నది. కనుక దానినే Immortal soul అనీ, అక్షరుడు అనీ అంటే నాశనం కానిది అని అర్థము. మన శరీరాలలో నిద్రలో కూడా పని చేసేది ఆ ఆత్మయే కనుక, ఆలోచనలు కలిగించేది ఆత్మ కనుక 'C' అనే కాంతివేగాన్ని ఆత్మ చైతన్యంగా పోల్చవచ్చు అనేది నా అభిప్రాయం... $E=MC^2$ అనే విషయంలో 'M' అనే పదార్థమైనా 'C' అనేది కాంతిలాంటి మనస్సు లేదా ఆత్మ. అందుకే ఐన్‌స్టీన్ మహాశయుడు $C^2$ అన్నాడు. అంటే ఒక C మనస్సు, ఇంకొక C ఆత్మ, కానీ రెండింటికి మాత్రం 'E' అనే శక్తి ఆధారం అని అందరూ అంగీకరించాలి. అటువంటి $E=MC^2$ అనే సమీకరణం సంచలనాన్ని కలిగించి ఐన్‌స్టీన్ మహాశయునితో అతనిలో ఉండే **ఆ రెండవ ఆత్మయే** చెప్పించింది. ఆ విధంగానే నోస్ట్రడామస్ మహాశయుడు నుండిగానీ, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి నుండిగానీ భవిష్యత్తులో జరుగబోయే విషయాలను చెప్పించి, వారిలో కూడా ఉండే, దేవునిగా పరిగణించే రెండవ ఆత్మయే అందించింది. దానినే భగవద్గీతలో

**"మత్తః స్మృతిః, జ్ఞాన, మపోహనంచ"** అంటే నీ శరీరములో రెండవ ఆత్మగా ఉండి "నీకు జ్ఞాపకాన్ని, జ్ఞానాన్ని, ఊహను నేనే కలిగిస్తున్నాను" అని అన్నాడు. కనుక ఆ జ్ఞాన, ఊహలు, ఆలోచనలు కూడా ఎవరి ద్వారా, ఎప్పుడు ఎంత ఇవ్వాలి అనేది కొలతను అనుసరించి, కాలాన్ని అనుసరించి ఎప్పటికి ఏది అందించాలో అదే అందిస్తూ ఉంటుంది. అందుకే అంతా ఒక్కసారి అందించినా పంచేద్రియాలకు ఒక పరిధి ఉంది కనుక అంతా మనము గ్రహించలేకపోతున్నాము. కనుక మనము తెలిపే ప్రతీ విషయముకు కూడా పరిధి ఉంది, పూర్ణత లేదు అని ఒప్పుకోవాల్సిందే! అందుకే టోలమీ చెప్పిన భూ కేంద్రక సిద్దాంతమునకు పరిధి ఉంది కనుకనే కోపర్నికస్ సూర్యకేంద్రక సిద్ధాంతమును అంగీకరించాల్సి వచ్చింది. తరువాత ఇంకొక సిద్ధాంతము ఈ సౌరకుటుంబంలో ఏర్పడవచ్చు. కనుకనే వీటినన్నిటినీ కలిపి సామాన్య శాస్త్రం, జనరల్ సైన్స్ అనాల్సి వచ్చింది. అసామాన్య శాస్త్రములోనే పూర్ణత కలదు. కానీ అదెక్కడ ఉందో తెలియలేక పోతున్నాము, చెప్పినా వినే పరిస్థితిలో లేరు.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** అసామాన్య శాస్త్రం అంటే నాకూ తెలియదు సార్! ఏమీ అనుకోకపోతే అదేమిటో చెప్పండి?

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** అందుకే ఒక ప్రముఖుడు అంటాడు **"కుక్కకు పనిలేదు కానీ నిలబడే తీరిక లేదు"** అని బహుశా పై విషయం మనలో కొందరికి సరిపోతుంది. ఎందుకంటే అన్నింటి వెంటా ప్రపంచపరంగా తిరుగుతూ ఉంటారు కానీ దేవుని జ్ఞానం తెలుసుకో అంటే తీరిక ఎక్కడిది అంటారు. ఇది మీకు అంటున్నట్లుగా దయచేసి భావించకండి. మీరు ఆ విధముగా అడగటం వలన మీరు పరోక్షముగా అసామాన్య శాస్త్రం అంటే ఏదో తెలియజేసే అవకాశాన్ని నాకు ఆ దేవుడే ఇచ్చినట్లుగా భావిస్తున్నాను.

**శ్రీ సూర్యప్రతాప్‌గారు :–** 'వాత మీరే పెట్టి వెన్న మీరే రాసినట్లు' అనే సామెత, మీ మాటలలో కనిపిస్తున్నా సమయస్ఫూర్తికి మీకు మీరే సాటి సార్!

**శ్రీ చంద్రకాంత్‌గారు :–** ఎవరికి వారు అదే అగుదురు సరేగానీ, అసామాన్య శాస్త్రం అంటే బ్రహ్మవిద్యా శాస్త్రం అని పేరు కల్గిన భగవద్గీతయే. అందుకే పాశ్చాత్యులు అయిన ఓపన్ హైమర్, షూమేకర్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ మహాశయులను సైతం చదివించగలిగింది. అందులో వారికి సూపర్ సైన్స్ కనిపించింది. వృద్ధ్యాప్యపు ఛాయలను గెలవడం మన చేతుల్లో లేదు గానీ జ్ఞానాన్ని తెలుసుకోవటం మాత్రము మన చేతుల్లో ఉన్న పనే! కాని దానికి శ్రద్ధ అనే దుర్భిణీ (భూతద్దం) అవసరము. అయితే నాకెందుకు ఇదంతా అని మౌనం వహిస్తే మూర్ఖత్వం అవుతుంది. బయటవారితో గొడవపడటం అనేది నీ కర్మలో ఉంటే జరుగుతుంది లేకపోతే లేదు. కానీ నీలో ఉండే మౌనము మాత్రము మాటతో గొడవపడితేనే నీకు జ్ఞానం లభిస్తుంది, అందుకే ఒక వ్యక్తి "మాటకు మౌనానికి గొడవ" అని అన్నారు. అలాగని ప్రతిసారి గొడవ పడినా అవమానపాలు అగుదువు. కోకిలను చూడు గొంతు పదేపదే విప్పదు" కోకిలలా మన జీవితము ఉండాలి. ఒదిగిపోయే జీవితం... జీవితం అనే నాటకంలో ఎన్ని పాత్రలు నీవు పోషించినా, ఎందరో పాత్రధారులను నీవు చూసినా, **ఆ పాత్రధారుల్లో ఉన్న సూత్రధారున్ని తెలుసుకుంటే చాలు** నీవు ఎన్ని పాత్రలను పోషించినా, ఎన్ని పాత్రధారుల్ని చూసినా ఫరవాలేదు అని నా భావన. కనుక భగవద్గీతను పరిపూర్ణమైన అసామాన్యమైన గ్రంథముగా పరిగణించి చదివితే అందులో ఉండే సూపర్ సైన్స్ కనిపిస్తుంది. ఆ విధముగా చూడకపోతే మనము పంటను వదలివేసి పరిగెను ఏరుకున్నట్లు అవుతుంది.

**విశ్వనాథ్ :-** నాగరికత ఈ రోజు హద్దు మీరుతోంది. ఇటువంటి సమయంలో యువత ఇటువంటి జ్ఞానమార్గం వైపు మరలుట జరుగుతుందా సార్? శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారు చెప్పిన విషయాలను పాతరాతి యుగపు మాటలుగా కొట్టివేయువారు ఎక్కువుగా ఉన్నారు. ఇటువంటి సందర్భములో బ్రహ్మంగారి కాలజ్ఞానం పైన పరిశోధన చేస్తున్న మా స్నేహితుడు మౌళిని చూసి గేళి చేయరంటారా? మరి ఈ అవరోధాన్ని దాటడం ఎట్లు?

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** అందుకే ఒక మహానుభావుడు ఈ విధముగా అన్నారు.

జ్ఞాన శూన్యం, సౌఖ్య విలాసం
స్వార్థ పూరితం, అదే నాగరికం

ఈ విధముగా ఉన్న సమాజంలో, మార్పు రావాలంటే జ్ఞాన ఖడ్గం కావాలి. అంతేగానీ ఇదే నాగరికత అని హద్దులు మీరిన వారిని నీలాంటి ఆవేశ పరులు, అటువంటి మూర్ఖులను చంపినా, మళ్ళీ అటువంటి గుణముల తోనే పుడతారు. భగవద్గీత అదే చెప్తున్నది. 'ఎవరు ఏ భావములో అంత్యంగా (చనిపోయే ముందు) ఉందురో వారు అదే అగుదురు' అని కనుక ఆవేశ పడకుండా, పరమాత్మ జ్ఞానం అనే ఖడ్గంతో వారిలో ఉండే దుష్టత్వాన్ని లేకుండా చేయాలి గానీ, దుష్టున్ని కాదు. ఆ రోజు దగ్గరలోనే ఉంది. అప్పుడు నీవు ఉందువు, నేనూ ఉందును, అందరమూ ఉండెదము.

**శ్రీ సూర్యప్రతాప్‌గారు :-** క్షమించాలి ప్రిన్సిపాల్ గారూ! మరి భగవద్గీతలో దుష్టశిక్షణ, శిష్టరక్షణ చేసేందుకు ప్రతీ యుగమునందు వస్తానన్నాడు కదా! ఆ శ్లోకం ఏదంటే...

*శ్లో॥ పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం।*
*ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే॥*

దీనిని అనుసరించి వారిని సంహరిస్తాననే కదా! మరి మీరు సంహరించకుండా జ్ఞానఖడ్గం ద్వారా మార్చాలి అంటున్నారు.

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** ఇక్కడ మీరు చాలా జాగ్రత్తగా పరిశోధించాల్సి ఉంటుంది. ఎవ్వరి చావైనా ముందే నిర్ణయించబడి ఉంటుంది. ఆ సమయం వచ్చినప్పుడు తప్పక మరణించాల్సిందే మీరు పై శ్లోకంలో పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం" అన్నారు. ఇక్కడ "దుష్కృతాం" అనగా 'దుష్కృతములు' అంటే 'చెడ్డపనులు' అనే అర్థము కదా! కాకుండా 'చెడ్డ పనులు చేసేవారు' అని అర్థము పై మాటలో ఉందా చెప్పండి? "దుష్కృతులు వేరు, దుష్కృతములు వేరు" దుష్కృతములు చేసేవారు దుష్కృతులు కదా! మరి పై శ్లోకంలో దుష్కృతములు లేకుండా చేస్తానన్నాడు గానీ దుష్కృతులను అంటే దుష్టమైన పనులు చేసేవారిని లేకుండా చేస్తాననలేదు అని మీరు గ్రహించాలి. అదియును దుష్కృతాలను కూడా ఎట్లా లేకుండా చేస్తానో అని కూడా రెండవ శ్లోక పాదంలో చెప్పడం జరిగింది. సావధానంగా చూడండి. "ధర్మసంస్థాపనార్థాయ' ధర్మములు సంస్థాపన చేసి దుష్కృతములు చేయకుండా ఉన్నవారిగా చేస్తాను అని అన్నాడు. దుష్కృతములు అంటే ఇవీ అని దేవుని ధర్మముల ద్వారా తెలుసుకున్నవాడు దుష్కృతడు కాకుండా పోతే ఇక మిగిలేది శిష్టులే కదా! కాదు కాదు అది నిజము కాదంటే, భగవద్గీతలో జ్ఞానం చెప్పిన శ్రీకృష్ణుడు ఇంకొక శ్లోకములో "ఏ గుణ భాగంలో ఉండి చనిపోతే వారు ఆ గుణములతోనే తిరిగి జన్మిస్తారు" అనుమాట చెప్పాడు కదా! అటువంటి పై శ్లోకములో సంహరిస్తాను అని ఆయన చెప్పనట్లే కదా! ఆ విధముగా చంపినా ప్రయోజనం లేదు కదా! ఆ విధంగా చంపుకుపోతే ఈ రోజు దుష్కృతులు కాని వారెవరు? మిగిలే శిష్టులు 60-70 మంది ప్రపంచములో

మిగులుతారు. ఆ 60–70 మందికొరకు ఇందరిని చంపటం సమంజసమా? కనుక పై శ్లోకములో ఎక్కడా "సంహరిస్తాను" అనే మాటకు పై శ్లోకములో అర్థము లేదు ఒకసారి పరికించండి.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :–** ఈ విధంగా నేనెక్కడా వినలేదు, చదువలేదు ఇది మీ అభిప్రాయమా, లేక మీరు ఎక్కడైనా చదివారా?

**శ్రీ చంద్రకాంత్‌గారు :–** దేవుని విషయములు దేవునికే తెలియును, దేవుడు రూపరహితుడు, క్రియారహితుడు, నామరహితుడు. కానీ దేవుని జ్ఞానము జనులకు తెలియవలెనంటే ఆయన మనిషిలా వచ్చి, చెప్పి వెళ్ళాలి. ఆ ప్రయత్నంలో భాగంగా శ్రీ కృష్ణుని యదార్థ భావాన్ని బయట విశ్వానికి తెలుపుటకు వచ్చిన వారు తెలుపుచున్నవే నేను చదివి, మీకు చెప్తున్నాను తప్ప నా అభిప్రాయం కాదు.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :–** ఆయనే మీ గురువుగా ఇది వరకు చెప్పారు కదా! ఆయన గురించే కదా! ఇప్పుడు చెప్తున్నది. ఆయన పేరేమిటి? ఎక్కడ ఉంటారు? ఎలా ఉంటారు? ఎందుకంటే మీరు ప్రిన్సిపాల్‌గా చెప్తున్నారంటే, మీరు ఎంతో విశ్వాసం ఉంటే తప్ప మీరే ఎవరి గురించి చెప్పరు. చాలా ఇంట్రస్టింగ్ ఉంది. చెప్పండి సార్!

**శ్రీ చంద్రకాంత్‌గారు :–** ఈ రోజు సామాన్యమైన ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న నేను ఆయన పేరు, ఆయన ఆశ్రమము పేరు చెప్పేకంటే, 400 సంవత్సరాల క్రితం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు తన కాలజ్ఞాన వాక్యాలలో నిగూఢంగా కొన్ని వాక్యాలను మరియు బాహాటంగా కొన్ని వాక్యాలను చెప్పారు అని అంటే ఆయన ఎవరో తెలుసుకునేందుకు అవకాశం ఉంటుందేమో... తద్వారా మీకు నమ్మిక కుదురుతుంది.

**చంద్రమౌళి :-** వాస్తవమా సార్! ఎందుకంటే నా పరిశోధన కాలజ్ఞాన వాక్యాలపైనే కదా! మరి ఈ “కాల జ్ఞానం” అనే తాళపత్ర గ్రంథములో ఉన్నాయా సార్. ఈ గ్రంథములో ఆయనెవరో తెలుసుకోవచ్చునా? అలాగయితే శ్రీ కృష్ణుని యదార్థ భావాన్ని తెలిపే గురువును తెలుసుకోవచ్చు. ఎందుకంటే బ్రహ్మంగారు చెప్పినవి ఇప్పటికి చాలా జరిగాయి, ఈ విషయం కూడా ప్రపంచానికి మనమే ముందు తెలియజేద్దాం. ఎందుకనగా! గురువుగా ఆయన ఇప్పుడు భూమిమీద ఉన్నారంటున్నారు కదా. నాకు చాలా ఆతృతగా ఉంది. ఆ వాక్యాలు ఈ “ఏష్య కాల జ్ఞానం” అనే గ్రంథములో ఉన్నాయా సార్!

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** నేను చాలా రచయితలు వ్రాసిన శ్రీ వీరబ్రహేంద్ర స్వామివారు వ్రాసిన కాలజ్ఞాన వాక్యాలు చదివితిని. కొందరు రచయితలు వారికందిన సమాచారాన్ని వ్రాశారు. మరికొందరు మరికొంత పరిశోధన చేసి మరికొన్ని నిగూఢమైన వాక్యాలను సైతం వ్రాయగలిగారు. ఎందుకనగా బ్రహ్మంగారు వ్రాసిన కాలంలో ఇటువంటి వ్రాత సదుపాయాలు లేవు కనుక, తాళపత్రములపై ఆయన వ్రాసినవి కొన్ని అందుబాటులో లేవు. అయినా కొందరు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారి వద్ద దగ్గరిగా ఉన్న భక్తులు బ్రహ్మంగారు వ్రాసిన కొన్ని తాళపత్రములను సంపాదించగలిగారు. కనుక ఎవరికి ఎంతవరకు అందిన వాక్యాలను వారు తిరిగి వ్రాయగలిగారు. పురాతనమైన తాళపత్ర యొకటి “తిరుపతి ఓరియంటల్ లైబ్రరీలో “ఏష్య కాల జ్ఞానము” అనే టైటిల్‌తో తాళపత్ర ప్రతి కలదు. ఇప్పుడు మన కాలేజీలో ఉన్నది కూడా అటువంటిదే. పురాతనమైన దానిని కాగితాలపైన గ్రంథస్తం చేయించారు. తిరుపతి ఓరియంటల్ లైబ్రరీ వారు అందులో మా గురువుగారి సమాచారం శ్రీ బ్రహ్మంగారు వ్రాశారు. దాని జిరాక్స్

ప్రతి నా దగ్గర ఉంది. బహుశా అటువంటి ప్రతే మన కాలేజీలో కూడా ఉంది అనుకుంటాను. నీవు నా దగ్గర ఉన్న "ఏష్య కాలజ్ఞానము" అనే గ్రంథాన్ని నీ దగ్గర ఉన్న ఆ పురాతన గ్రంథాన్ని పరిశీలించు. ఈ కళాశాల అయిన తదుపరి, నా ఛాంబర్‌కి వస్తే నీకు "ఏష్య కాలజ్ఞానము" అనే గ్రంథమును ఇస్తాను. అందులో మా గురువు పేరు నిగూఢంగా, ఆశ్రమము పేరు బాహాటంగా ఉంది నీ బుద్ధితో కనుక్కొని రేపటి ఉదయం చెప్పగలవు. ఇప్పుడు కాలము మించిపోయింది... ఇక వెళ్దాం...

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** మమ్మల్ని కూడా ఆ గ్రంథాన్ని చూసి పరిశోధించే అవకాశము ఇవ్వరా సార్!

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** మౌళి మాత్రమే కాదు. ఇప్పుడు అందరూ పరిశోధించాల్సిందే. ఆ సమయం వచ్చేసింది, రండి అందరూ! రేపటి దినం పరిశీలించి, పరిశోధిస్తే కలుద్దాం...

(మరునాటి ఉదయం యథాప్రకారము అందరూ కళాశాలకు వస్తారు. మరలా చర్చ ప్రారంభమయింది.)

**శ్రీ చంద్రకాంత్ గారు :-** మిస్టర్ మహేష్, నేను తృతీయ సంవత్సరపు తరగతి విభాగ గదులకు విద్యార్థులతో వారి ప్రాజెక్ట్ వర్క్ గూర్చి మాట్లాడుటకు వెళ్తున్నాను. నా సంతకములు అవసరమైనచో అక్కడికే వాటికి సంబంధించిన పేపర్లు తెండి.

**మహేష్ (గుమస్తా) :-** అలాగే సార్! తప్పకుండా అట్లానే చేస్తాను సార్.

(కళాశాల ప్రిన్సిపాల్‌గారు శ్రీ చంద్రకాంత్‌గారు, ఉపాధ్యాయులు శ్రీ సూర్యప్రతాప్ గారు నిన్న చర్చ జరిగిన తరగతి గదియందు ప్రవేశిస్తారు. తరువాత జరిగిన చర్చను చదవండి)

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** కూర్చోండి విద్యార్థులారా! అరే! సంజీవయ్యగారు, సన్యాసరావుగారు ఉన్నారేంటి ఇక్కడ, మీరెప్పుడు ఇక్కడకు వచ్చారు?

**శ్రీ సంజీవయ్య గారు (ఉపాధ్యాయుడు) :-** ఇప్పుడే వచ్చాం సార్! మీరు ఇప్పుడు విద్యార్థులతో చర్చించబోయే విషయంలో నేను కూడా పాల్గొనాలని అనుకుంటున్నాను. మీరు అనుమతిస్తే నేను, మన సన్యాసరావు గారు కూడా చర్చలో మా అభిప్రాయాలు కూడా తెలియబరుస్తాము.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :-** అదే సార్! నిన్న నేను కళాశాల విడిచిపెట్టిన తరువాత సంజీవయ్యగారు, సన్యాసరావుగారు త్రోవలో కలిసి ఏమిటీ? నిన్నంతా ప్రిన్సిపాల్‌గారు, మీ తరగతి గదిలో విద్యార్థులతో ఏ విషయమై సుదీర్ఘ చర్చ జరిపారు? ఏ అని అడిగారు. అందుకు నేను నిన్న జరిగినది చెప్పగా, కొంత విమర్శతో మన సంజీవయ్యగారు దీని విషయమై సమీక్షలో మేమూ పాల్గొనెదము అని ఇచ్చటకు వస్తామన్నారు. అందుకే ఇప్పుడు వచ్చారు సార్!

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** తప్పకుండా మిమ్ములను ఆహ్వానిస్తున్నాము. ఏ విషయమైనా విమర్శ వలననే ఆ విషయానికి హేతుబద్ధత ఏర్పడుతుంది, తద్వారా సమాజానికి మంచి సమాచారం అందినట్లు అవుతుంది. అయితే విమర్శకులు ఎవరైనా విషయం ఏదైనా "తానుబట్టిన కుందేలుకు మూడే కాళ్ళు" అనే భ్రమనుండి బయటపడి, చెప్పేందుకే కాకుండా వినేందుకు కూడా సిద్ధపడితే విమర్శకులు విజ్ఞులు అనిపించుకుంటారు అనేది నా అభిప్రాయం. అయితే ఇక్కడున్నవారు ఎవరూ కూడా, వారి అభిప్రాయాల్ని చెప్పేందుకు భయపడవద్దు. ప్రిన్సిపాల్‌గారితో ఏకీభవించకపోతే ఏమవుతుందో అని అనుకోవద్దు. ఈ చర్చ జరుగుచున్నంతసేపు నన్ను మీలో ఒక సభ్యునిగా మాత్రమే పరిగణించండి, తద్వారా మన భావాలు

స్వతంత్రంగా చెప్పవచ్చు. సరే ప్రస్తుత విషయానికి వస్తే, విద్యార్థులారా! ముఖ్యంగా, మిస్టర్ చంద్రమౌళి, విశ్వనాథ్, పృథ్వి మొదలగువారు మీరు ఏమి చేశారు? గ్రంథం చూశారా! నేను నిన్న ఇచ్చిన గ్రంథములో మీరు అనుకున్న విషయాలు దొరికాయా?

**చంద్రమౌళి :-** ముందుగా ఈ చర్చలో పాల్గొనేందుకు వచ్చిన, కళాశాల ప్రిన్సిపాల్ గారు, శ్రీ చంద్రకాంత్‌గారు, అదే విధముగా శ్రీ సూర్యప్రతాప్ గారు, శ్రీ సంజీవయ్యగారు, శ్రీ సన్యాసరావు గారు అందరికీ నమస్కారాలు. నా సహ విద్యార్థులకు నా అభినందనలు... ప్రస్తుత విషయానికి వస్తే, మీ వద్ద తీసుకున్న "ఏష్య కాలజ్ఞానం" అనే గ్రంథాన్ని పరిశీలించాను సార్... అందులో ఉండే ముఖ్య విషయాలు. గురువుగా గుర్తించి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు సూచించి వ్రాసిన నిగూఢ విషయాలు, గురువుగా ఆయన గుర్తించిన ఆశ్రమం పేరు... నాకు ఉన్న పరిజ్ఞానము మేరకు గుర్తించగలిగాను... వాటి పేజీనెంబర్స్ కూడా ప్రక్కన వేసితిని... ఒక్కసారి చూడండి... (కొన్ని కాగితములను ప్రిన్సిపాల్‌గారి చేతికి ఇవ్వగా ఆయన వాటిని పరిశీలిస్తుండగా)

**శ్రీ సంజీవయ్యగారు :-** అదేమిటీ! కాలజ్ఞానం అనే పదానికి ముందు ఏదో తగిలించారు 'ఏష్యం' అని, అదేదో క్రొత్తగా వ్రాసినదా? రచయిత ఎవరు?

**శ్రీ సూర్య ప్రతాప్‌గారు :-** చూశారా సార్! విమర్శ అప్పుడే ప్రారంభమయి పోయింది, ఎంతైనా సంజీవయ్యగారి మదిలో ప్రశ్నల బాణాలు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటాయి.

**శ్రీ సంజీవయ్యగారు :-** మీరు నన్ను ఇప్పుడు పొగుడుతూ, తిడుతున్నారని కూడా నాకు అర్థమవుతోంది గానీ, మీరు మాత్రం తక్కువ విమర్శకులా

ఏమిటి? నవ్వుతూనే మాటల తూటాలు పేలుస్తారు... మరి ప్రిన్సిపాల్‌గారు నవ్వకుండా ముక్కుసూటిగా జవాబులు అందిస్తారు ఏది ఏమైనా ఎవరి ప్రత్యేకత వారిది.

**శ్రీ చంద్రకాత్‌గారు :-** మనకు మనం పొగుడుకునే సందర్భము కాదు గానీ మీరు ఒక ప్రశ్నవేశారు. కాలజ్ఞానమునకు ముందు ఏదో తగిలించారు అని? మీరు పెద్దలు, విజ్ఞులు మీ ప్రశ్న ఆ విధంగా "ఏదో తగిలించారు" అని వ్యంగ్యంగా అడగటం. హుందాతనం అనిపించుకోదేమో అనిపిస్తున్నది. శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములు వారు 400 సంవత్సరాల క్రితం, గురుజాల ముల్లుతో ఎంతో కష్టపడి, తాళపత్రములపై కొన్ని సంవత్సరాల పాటు శ్రమించి వ్రాసిన విషయాలు సత్యదూరము కావు. ఆధునిక పద్ధతులలో ఇన్ని సౌకర్యాలు ఉన్ననూ మనము ఒక గంట వ్రాసేందుకే విసుగు వస్తున్నది. అటువంటిది విద్యుత్ సౌకర్యాలు లేని ఆ రోజులలో కాగితములు, కలములు లేని ఆ రోజులలో శ్రమటోర్చి సమాజానికి వారు ఏదో సమాచారం అందింపజేయాలని అనుకోవటం, ప్రజలలో ఏదో గొప్ప పొందాలని చేసింది అయితే మాత్రం కాదు. పూర్వీకులకు వారు అందరి ముందు గుర్తుంపు పొందాలనే ఆలోచనే ఉండేది కాదు. వారు విశ్వసించి, నమ్మిన విషయాలనే శ్రమటోర్చి వ్రాసేవారు. అలాగని ఇప్పటి కాలంలో వ్రాతలు అటువంటివి లేవు అని కూడా నేను అనటం లేదు. కనుక దయచేసి, మనము మాట్లాడేటప్పుడు గౌరవం ఇస్తూ గౌరవాన్ని పుచ్చుకునేటట్లు ఉండాలి అనేది నా అభిప్రాయం... మన విద్యార్థులకు మనం నేర్పవలసింది అదే! మిస్టర్ చంద్రమౌళీ నీవు సేకరించిన విషయాలు నువ్వే బయటకు చదువు తద్వారా అందరూ వినగలరు.

**చంద్రమౌళి :-** అలాగే సార్!

**శ్రీ సంజీవయ్యగారు :-** ప్రిన్సిపాల్‌గారు నా ప్రశ్నకు జవాబు చెప్పక దాటవేశారు బహుశా తరువాత చెప్తారేమో?

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** ఎప్పుడో అక్కరలేదు సంజీవయ్యగారు ఇప్పుడే చెప్తాను "ఏష్యం" అంటే జరుగబోయేదానికి గుర్తు" అని అర్థము. దీనిని మీరు 'పిలిప్స్ బ్రౌన్‌గారు వ్రాసిన "తెలుగు-ఇంగ్లీష్" డిక్షనరీలో 202వ పేజీలో కలదు పరిశీలించండి. "ఏష్యకాల జ్ఞానం అంటే జరుగబోయే కాలంలో జరిగే విషయాల జ్ఞానం" అని అర్థము.

**శ్రీ సంజీవయ్యగారు :-** తప్పకుండా చూస్తాను సార్, నువ్వు చదువవోయ్ చంద్రమౌళీ...

**చంద్రమౌళీ :-** అలాగే సార్! నేను ఇప్పుడు చదువబోయేవి ఏష్య కాలజ్ఞానం అనే గ్రంథములోనివి. వీటిని మేము తిరుపతి ఓరియంటల్ లైబ్రరీలో ఉండే తాళపత్రములపై ఉన్నవాటిని ఆ కళాశాలలోనుండి సేకరించి తెచ్చినవిగా ముందు తెలియజేస్తున్నాను. ఆ గ్రంథము 270 పేజీలు కల గ్రంథము. అందులో కొన్ని విషయాలను మాత్రమే పేజీ నెంబర్ అనుసరిస్తూ మీకవి చదివి వినిపిస్తున్నాను దయచేసి వినగలరు.

1) సాంద్రసింధు వేదమే కారణమై వున్నాము. Pg.No.22
2) మహాదేవతలందరూ ఆనందాశ్రముల వద్దనే వున్నారు. Pg.No.22
3) మాకు మీకు ఆనందాశ్రముల గురువే సాక్షి Pg.No.23
4) ఆరువేల కులమనే ఆనంద గురువే సాక్షి Pg.No.23
5) ఆనందాశ్రయులు చాలా అతి సూక్ష్మ, అనంత, అత్నోపలశ్రోప కరణాలు యిప్పించి Pg.No.24
6) సాంధ్రసిందూ వేదమంతా ఉపదేశంగా ఇస్తిమి. Pg.No.24

7) అమార్వమనె ఆది వేదమే సాక్షి. Pg.No.23

8) చెండ మేకమనే దోర్ధండ బాహు పరాక్రమాలు ఆనందాశ్రముల చేత యిప్పిస్తిమి. సాంద్రసింధూ వేదమే ఇప్పిస్తిమి. ఇది నేటి దినమే నడిచేది. Pg.No.24

9) ఆనందాశ్రయుల చేత చిణకె బెణకె, అతి దేదీప్యమానమైన తేజస్సు యిస్తిమి, ఇవి సర్వమూ ఇందులోవే. ఇది సాంగోపాంగమైన, అతి సూక్ష్మమైన, అతి రహస్యమైన పంత వాక్యము Pg.No.24

10) జంబమేక దేవదేవా, అముక్తికామౌకాభరణాలు ఆనందాశ్రయులు యిప్పించెను. Pg.No.25

11. మూడు ఒకటాయెను. Pg.No.26

12. మాకున్ను, ప్రద్యుంన్మనికిన్నీ ఆనందాశ్రయులే గురువులు

Pg.No.27

13. ఆనందాశ్రయులు ఆది అన్నాడు కనుక మీకు మాకు ఆనందాశ్రయులే గురువులు. Pg.No.27

14. సాంగోపాంగమైన ఆదివేదమునకు ఆనంద గురువే కర్త. జయజయ జయ సిద్ధాంత శిరోమణి. బ్రహ్మాది దేవతలలోనూ ఆనందాశ్రయులు ఆదిమూర్తి. ఆయన వలన మేము వింటిమి. Pg.No.33

15. మాకు మీకు దేవుడు వొక్కడే. మాకు మీకు నారాయణ అనే వాక్యం మంత్రం, మాకు మీకు ఆనందాశ్రయులే గురువులు... అంతటికీ సాంద్రసింధూ వేదమే కారణం. Pg.No.34

16. కావ్య నాటక అలంకారాలు, సకల వేద రహస్యాలు, ఆది వేదమైన సాంద్రసింధు వేద రహస్యం ఆనంద భోగమైన సర్వతో సామ్రాజ్యం నాడే కలిగెను. Pg.No.35

17. ఆది కులమందు పుట్టిన ఆనందాశ్రయుల పాదమే సాక్షి.
ఇంకా ఒక పుట్టరానిమాట ఆనతిచ్చేము. Pg.No.37

18. ప్రబోధాశ్రమము వారి ఆది గుణమెల్ల శయనాధిపతికి
ఉన్నది. Pg.No.38

19. ఆనందాశ్రమమునకు దూరముగాయున్న వాన్ని తలచనే వద్దు.
నిశ్చయము, నిజము, తథ్యము, మహాకుటికాడు, ద్రోహి, పాపమెల్ల
వాడిని పట్టుకొని వేలాడుచుండును. Pg.No.39

20. ఆనగొందిలో యున్న ఆరువేల వారెల్లా సాంద్రసింధు వేదానికి ఎదురు
చూస్తూ ఉన్నారు. Pg.No.40

21. బ్రహ్మసమయమైన సుజ్ఞానానికి రేపే కనుపించేను. శాంతాకారమైన
చోద్య వేద్యాలు రేపే కనుపించేను. శయనాధిపతికి మేలు మేలు అనే
వార్త రేపే కనుపించేను Pg.No.40

22. సాంద్రజ్యోతిమయోమయం అనే వేదం రేపే కానవచ్చేను.
Pg.No.41

23. ఆనందాశ్రయుల ఆనతి ధర్మకాలవచ్చెగనుక తామే నడిచేరు.
Pg.No.42

24. శయనాధిపతికి సర్వదా ఆనందం, బ్రహ్మాది దేవతలెల్ల దీవించేరు,
జారు వాక్యములు ఆడినవారెల్లా నాశనమై పొయ్యేరు, కీడుతలచిన వారెల్లా
ధూళియై పొయ్యేరు, కమ్మ జాజుల పాన్పు రేపే కలిగేను Pg.No.42

25. ఆనందాశ్రమము వారి వాక్యం సప్తమి నిశ్చయము. సర్వదా సప్తమి
అగును. Pg.No.48

26) సిద్ధాంత శిరోమణిమణియైన ఆనందాశ్రమముల వద్దను కూడా
విద్యాభ్యాసమున నూరు యేండ్లు చేస్తిమి. Pg.No.51

27) పారేనీళ్ళ కాళ్ళు గడిగితే పాపము లేదు, నిలచిన నీళ్ళు కాళ్ళు కడిగితే పాపమని పెద్దలు చెప్పుదురు. యిందుకు ఆనతిచ్చేవల్లా సాంద్ర సింధూ వేదములోనివే. మెల్లగా అర్థము తెలుసుకొనేది. Pg.No.40

28) యీ ప్రొద్దే ఆనందాశ్రయుల శిష్యుని కార్యం లెస్స ఆయెను. Pg.52

29. శ్రీ వీరబ్రహ్మ యోగీంద్రుడు వీరత్వము చేత, బ్రహ్మ మహత్యము చేత దశావతారములెత్తి, ఆనందాశ్రమముల శిష్యుడై అంతర్భ విష్య సాంద్ర సింధు వేదంబు చదివి బనగానపల్లె చేరి కార్తీక బహుళను మీద దివ్యదేహము చేసినాము. Pg.No.62

30. మాకు మీకును ఆనందాశ్రయుల పట్నపు దివసమే కారణం. ఆనందాశ్రయులు పంచమ వేదమునకు ఆది దేవతా Pg.No.63

31. ఇంద్రుని వాయిద్యం డోలు, నగసరాలు, ఆది విష్ణు వాయిద్యాలు సున్న వీరణాలు, పిల్లంగ్రోవులు. Pg.No.63

32. మధ్యాత్మ యోగ పురుషుని మహత్తు మహాప్రకాశమయ్యేను. Pg.No.67

33. గ్రంథ విశ్వాసం కలవారికి కైవల్యం కరతలామల్కమయ్యేను. యీ కమ్మ మా సొమ్ముగా నమ్మి పమ్మిన భక్తితో ఉంటే పరమానందం కలిగేను. ఇది సర్వ సంతోషాలకున్ను కూర్చిన జాబు వివరం. Pg.No.70

34. ఆత్మాత్మ కాంతియే కాంతు ఆనంద గురు అన్యదా. Pg.No.77

35) కారణార్థము కొరకు మేము అవతరించినాము. మా సహవాసు లయిన పురుషులు అవతరించినారు. అందరము ఈ భూలోకములోనే యున్నాము. అయినా వారివారి స్వరూపములు వారికి తెలియకుండా మాయ చేసివేసినాము. మర్మముగా యుండునట్లు చేసినాము Pg.No.71

36. ఆనంద గురు మహిమ నాడె కనుపించెను Pg.No.87
37. ఈ సాంద్రసింధు వేదములోని మాటలు బ్రహ్మకున్ను తెలియవు. భార్గవాత్మకమైన బ్రాహ్మలకు తెలియదు. అర్కసోములకు తెలియదు, ఆది విష్ణువునకును యెరుకలేదు. Pg.No.95,108
38. ఆది వేదములన్నియూ ఆనందాశ్రమము వెంటనే వచ్చేను. మీకు మాకు అదే గోత్రము. Pg.No.99
39. శ్రావణమాసాన క్షీరసముద్రంలోను వైకుంఠవాసుని సన్నిధాన వుండవలెను. అక్కడ ఆనంద ఆశ్రమము గురువుల చేత అనుమతి చేత గిరి గగన శిఖరం యొక్క, ఆనంద గురువులకు సాష్టాంగ దండ ప్రణామములు చేసి నీలగిరి అనే నిర్మితములైన ఆది పురుషోత్తమ స్వామిని సేవించి, ఆశ్వీజాన విజయనగర ప్రవేశం. Pg.No.101
40. సాంద్రసింధూ వేదం సకలమైన వారికి వినిపించవలెను. Pg.No.110
41. సర్వశాస్త్రాలకు ఘనమైనది సాంద్రసింధు వేదం, సకలమైన మునీశ్వరులలో ఘనుండు ఆనందాశ్రయుల చేత సాంద్రసింధు వేదము ఉపదేశము ఇప్పించేము. Pg.No.112
42. జాంబవ శాస్త్రం అనగా జరామరణం లేనిది గనుక జాంబవ శాస్త్రం అనిపించుకొనును. Pg.No.111
43. ఈ వివరం ఆనంద గురువులు అనిన వివరం, ధర్మదేవత తనకు తానే నడిపించెను. Pg.No.115
44. కమ్మలు తాటిపత్రికి పోయి, ఏకవచనము మీద ఈ భూమిలో జనుల పేరిట కమ్మజాతికి జాతులకెల్లా సంశయము లేక శీఘ్రముగా రండని వ్రాసి నట్టియు, ఆ కమ్మల మీద గుసగుసలు బోయిరి ప్రజలు, ఆ కమ్మవార్త చలి చలమకు వచ్చె. Pg.No.117
45. సాంద్రసింధూ వేదం ఉపదేశం యిస్తే సకలము కనుపించేను. Pg.No.117

46. బ్రహ్మసూక్షము యెరిగే దివసం వచ్చియున్నాది. Pg.No.127
47. సాంద్రసింధూ వేదానికి ఆనందాశ్రమము కర్త రావలెను. Pg.No.128
48. ఆనందాశ్రయులు వారు ముందుగా రావలెను ఆ వెనుక మేము రావలెను. రామధర్మజ స్వామి రావలెను. Pg.No.132
49. ఆనంద గురువు మహిమ సదా గలిగియుండును. Pg.No.139
50. ఆదినారాయణ పుత్రుడైన వీరప్పయ్య ఆనంద ఆశ్రయుల సేవ చేసుకొని వీరప్పయ్య కుమారుడు అల్లుడు మరిదియై వీరప్పయ్య కుడి ఎడమ కాచుకొని అంతటికి తానే కర్త త్రివేళలా వీరప్పయ్య పాదాల సేవ, ఆనంద ఆశ్రయుల సేవ చేసుకుని. Pg.No.155
51. ఆది వేదాధిపతి ఆనందాశ్రయుల శిష్యుడు కాగా Pg.No.167
52. మహామహా దేవతలెల్లా సాంద్రసింధు వేదమందే పుట్టిరి Pg.No.168
53. వేదాల కెల్లా కారణం సాంద్రసింధువేదం, అందులో బ్రహ్మ దేవునికి స్వతంత్ర్యమే లేదు. Pg.No.171
54. జాహ్నవి పుత్రుండనై వచ్చి యీ మహా యుగములయందు ఆ మీద విష్ణువు బుట్టి, ఆ మీద ఆనంద గురుమూర్తి ఆ రామమంత్రము బుట్టి, ఆ మీద విష్ణుమన్వంతరాలు మీద ఆది గుర్వు మన్వంతరములు అనంతములు వెళ్ళెను. Pg.No.180
55. అజాత, ఆది గురు ఆత్మాత్మాను మేకం ఆనందమూర్తులైన Pg.No.191
56. ఆనంద ఆశ్రయుల పాదము సాక్షిగా ఈ వ్రాసినదంతా తథ్యము. దీనికి ఇక ప్రతి పుట్టదు. ఇది మహా ధర్మసూక్ష్మం. ఆనందాశ్రయులే ఎరుగుదురు. Pg.No.194

57. ఆనంద స్వాముల వారికి నంద్యాల అగ్రహారము సేవించేరయా
Pg.No.203

58. నందిపల్లెలోన బస్వాని కడుపులో నరుని పేరిట కమ్మలున్నావయా ముందర ఆ కమ్మలోని వార్తలు విని మూర్ఛబోయిన నరులు చచ్చేరయా. Pg.No.205

59. ముత్తలూరివద్ద మూనిమాపు గూర్చిండి ముగ్గురు మూర్తులు ముచ్చటలాడేరయా. గుత్తి దుర్గము చేరి గురుపూజకాలాన కోటి ద్రవ్యము దానము యిచ్చేరు. Pg.No.205

60. ఆనంద గురువుల వెంటబెట్టుకుని అహోబిలానికి వచ్చేనయా. ఆనంద గురువుల అనుమతి చేత అన్న సత్తరువు ఆడబెట్టేరయా. Pg.No.206

61. తాటిపర్తిలోన ద్రవ్యము దీసేరు, ధర్మదేవత ధరణి నిలిచేనయా.
Pg.No.209

62. సోమసిద్ధాంతము సొంపుగా నడిచేను. శుభ శుభములు అయ్యేనయా, సాంద్రసింధూ మార్గము చొప్పున సకలమైన వారూ నడిచేరయా.
Pg.No.210

63. బదరికాశ్రమమందు వుండేటి పెద్దలు భగవత్ దర్శనానికి వచ్చేరయా. Pg.No.211

64. కల్ల నిజమాయే, నిజము కల్లాయే Pg.No.212

65. ఆనంద గురువులకు కనకాభిషేకము ఆర్థితో ధర్మజులు చేసారయా
Pg.No.215

66. ఆనందగురువులు ద్రవ్యము దెప్పించి అన్న వెచ్చము చేయించేరయా.
Pg.No.216

67. సిద్ధాంత శిరోమణి గురుస్వామి. గురుస్వామి సిద్ధాంతము నిత్యము సత్యమయ్యేనయా Pg.No.223

68. ఆనంద కందళిత హృదయారవిందులయిన ఆత్మ త్రయాలను Pg.73

69. శాంతాకారామైన చోద్యవేద్యాలు రేపే కనిపించును. శయనాధిపతికి మేలు, మేలు అను వార్త రేపే కనిపించేను. Pg.No.41

70. ప్రబోధాశ్రమము ఉన్నతమైన జ్ఞానము కలది.

**శ్రీ సన్యాసరావు గారు :-** అదేమిటి కాలజ్ఞాన వాక్యాలు అని చెప్పి, భవిష్యత్తులో జరిగే విషయాలు ఏవీ చెప్పకుండా కేవలం **ఆనందగురువు** అనే మాట, **సాంద్ర సింధువేదము** అనే రెండు మాటలే చెప్పారు. మిగతా విషయాలు ఆ గ్రంథములో ఏమయ్యాయి?

**చంద్రమౌళి :-** ఇంకా ఉన్నాయి సార్! అయితే శ్రీ ప్రిన్సిపాల్ గారు కొన్ని ఆధ్యాత్మిక విషయాలు చెప్తూ, **"ఈ ప్రపంచంలో ఇంతకు ముందు ఎన్నడూ వినని, చదవని సమాచారం ఎక్కడనుండి వెలువడుచున్నదో, వారిని గురువుగా గుర్తించవచ్చును"** అని చెప్పారు. అదియునూ కాక ఆయన చెప్పిన ప్రతీవిషయం సంచలనమై మూడు మతములలో ఉన్న జ్ఞానాన్ని విశధీకరించి చెప్పి, మూడు మతములను ఒక్కటిగా చేసి మతసామరస్యము నెరపి, జ్ఞాన పథములోకి ఇటు విజ్ఞానపరంగా అటు ఆధ్యాత్మిక కోణంలో ఆయన చెప్పే విషయాలు విస్మయం చెందించును. అలాగని అవి అతిశయోక్తులు కావు. పరిశోధిస్తే సత్యప్రతీకలు. అటువంటి గురువును గూర్చి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములు వారు 400 సంవత్సరాల క్రితం వారి కాలజ్ఞాన గ్రంథంలో వ్రాశారట దానిని మాత్రమే నేను వెలికి తీసితిని.

**శ్రీ సన్యాసరావు గారు :-** అయితే దొరికారా ఆయన. నీవు సంకలనం చేసిన 70 వాక్యాలలో ఎక్కడున్నాడు? ఆయన పేరు చెప్పగలవా ఈ వాక్యాలు అనుసరించి.

**శ్రీ చంద్రమౌళి :-** పై వాక్యాలు అనుసరించి నాకు అర్థయినది ఏమనగా

ఆయన ఆశ్రమం ప్రబోధ ఆశ్రమం. ఆయన పేరు ఆనందాశ్రయులు లేదా ఆనందగురువు. సాంధ్రసింధూ వేదము అనేది ఆయన చెప్పిన జ్ఞానమునకు పేరు అనుకుంటున్నాను.

**శ్రీ సంజీవయ్యగారు :-** అంతేనా ప్రిన్సిపాల్ గారు! మీరింకా ఏమైనా వివరణ ఇవ్వగలరా! ఆయనెక్కడున్నాడో మీరైనా చెప్పగలరా? అటువంటి సంచలనాత్మక విషయాలు, వస్మయం చెందే విషయాలు ఆయనెవరో చెప్తునారంటే ఈ సమయానికి అందరికీ తెలిసేటట్లు వార్తా పత్రికలలో పతాక శీర్షికలలో వచ్చే ఉండాలి, అట్లాంటిది ఈ మధ్య కాలంలో ఎక్కడా రాలేదు. ఇంతకీ ఆయన భవిష్యత్తులో వస్తారా? వచ్చే ఉన్నారా? వస్తే మా ఇంట్లో మా అవ్వకు కూడా తెలియాలి. అప్పుడే సంచలనంగా ఆయనెవరో చెప్పిన విషయాలు ప్రపంచానికి తెలిసినట్లుగా భావించే వారిలో నేనూ ఒకడిని.

**శ్రీ చంద్రకాంత్ గారు :-** ఆయన గురించి వివరణ ఇచ్చే ముందు, కొంత సమాచారం మీతో చర్చించాలి. జ్ఞానం అనేది రెండు విధములు. ఒకటి ప్రపంచ జ్ఞానం, రెండవది ఆధ్యాత్మిక జ్ఞానం. ప్రపంచజ్ఞానంలో పరిశోధించి వాటి ఫలితాల ద్వారా పరిశోధించిన వ్యక్తులు తొందరగా వార్తా పత్రికలు ద్వారా గుర్తింపు పొందుతారు. ప్రపంచజ్ఞాన ఫలితాలు కొంత వరకు భౌతికములు. అయితే ఆధ్యాత్మిక జ్ఞాన ఫలితాలు అభౌతికాలు కనుక వాటిని గ్రహించడం, వాటిని జీర్ణింపచేసుకోవటం కొరకు కొంతకు కొంత విజ్ఞత, వినయముతో కూడిన పరిశీలన అవసరం. భౌతికమైన శరీరాన్ని స్పందించే అణురహితమైన వాటిని గూర్చి సున్నిత పరిశీలన అవసరం పడుతుంది. దానినే డివైన్ ఫోర్స్ అంటాము. కనుక వాటి ఫలితాలు అంగీకరించేందుకు, అంగీకరింపజేసేందుకు చాలా సమయం పడుతుంది. ఆ ప్రయత్నం ఇప్పుడు ఈ ప్రపంచంలో జరుగుచున్నది. ఇప్పటికి దాదాపు 40 సంవత్సరములు

అనగా 1978 నుండి ఆ ప్రయత్నము జరుగుచున్ననూ దాని ఫలితాలు నెమ్మదిగా వ్యాపిస్తున్నవి. అయితే ఆధ్యాత్మిక జ్ఞానం అనేది అంగడిలో దొరికే తోటకూర కట్టలాంటిది కాదు. **"నహిజ్ఞానేన సదృశం పవిత్ర మిహ విద్యతే"** "జ్ఞానానికి మించి పవిత్రమైన విద్య ఎక్కడా కనిపించదు" అని భగవద్గీతలో భగవంతుడు చెప్పిన వాక్యం ఇది. కనుక అటువంటి పవిత్రమైన జ్ఞానం ప్రపంచంలోకి తెచ్చే వ్యక్తి అంతే పవిత్రమైన రీతిలో, ప్రణాళిక ప్రకారం అందించును గానీ, ఇప్పటి ప్రచార విధానాలుగా ప్రస్తుతం అనుకరించక పోవచ్చు. భవిష్యత్తులో తప్పక పతాక శీర్షికలలో రావచ్చునూ కూడా. అదియునూ చెప్పలేము. ప్రస్తుత విషయానికి వస్తే ఆయన పేరు **శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు** ఆయన ఆశ్రమం పేరు **ప్రబోధాశ్రమము.** ఈ ఆశ్రమం అనంతపురం జిల్లా, తాడిపత్రి మండలం, చిన్నపొడమల గ్రామంలో కలదు. పైన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములు వారు రచించిన కాలజ్ఞానంలో సూచించిన ఆనందగురువే ప్రబోధానంద గురువు. ఆయన చెప్పిన ప్రబోధాశ్రమమే ఇప్పుడు అనంతపురంలో, తాడిపత్రిలో గలదు. ఆయన చెప్తున్న జ్ఞాన గనియే సాంద్రసింధూ వేదము అని నా అభిప్రాయము.

**శ్రీ సన్యాసరావు గారు :-** మీ ఛాంబర్‌లో **"త్రైత సిద్ధాంత భగవద్గీత"** అనే గ్రంథం ఉన్నది. ఆ గ్రంథ రచయిత ప్రబోధానంద యోగీశ్వరులు గారేనా? గోడలపై ఈ మధ్య త్రైతసిద్ధాంత భగవద్గీతను చదవండి, చదివించండి అని చూస్తున్నాము అది వీరే వ్రాయిస్తున్నారా?

**శ్రీ చంద్రకాంత్ గారు :-** కరెక్టుగా చెప్పారు. శ్రీకృష్ణుని యదార్థ భావాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి వచ్చిన భగవంతుడే ఆయన అని చెప్పుటకు నేనైతే సంకోచించను. కానీ ఆయనెవరో ఈ ప్రపంచానికి ఆయనైతే తెలియజేయరు. అది ఆయనలో గొప్పతనం. నేను ఆయన వ్రాసిన 70

గ్రంథములు చదివితిని. అందులో ప్రతీ గ్రంథము సంచలనమే, ఇంతకు ముందూ ఎప్పుడూ వినని, ఎక్కడా చదవని విషయాలే అందులో కలవు. వాటిని చదివేందుకు కావలసినది శ్రద్ధతో కూడిన విమర్శ కావలెను. అంతేగానీ ఈయనెవరు ఉన్న సిద్ధాంతాలు చాలవనా క్రొత్తసిద్ధాంతం తెచ్చారు. అనే ధోరణి కల్గిన వారు మాత్రం ఆ గ్రంథములు చదువరు. తద్వారా వారు చాలా విషయాలు తెలుసుకునే అవకాశం కోల్పోయిన వారు అగుదురు. నేను అప్పుడప్పుడు అనుకుంటున్నాను. నేను ప్రిన్సిపాల్‌ను, అందునా సైన్స్ సబ్జెక్ట్‌లో డాక్టరేట్‌ను. నాకు తెలిసింది చాలా ఎక్కువని ఈ గ్రంథాలను విస్మరించి, చదవకపోతే ఎంత జ్ఞానం కోల్పోయి ఉందునో అనిపిస్తుంటుంది. ఎందుకంటే ఆయన ఇప్పటికి తన 70 గ్రంథములలో సుమారు 10,108 క్రొత్త విషయాలు ప్రపంచానికి అందించారు. అవన్నీ చదవవలసిందే గానీ చెప్పుటకు శక్యము గానిది. విమర్శకులు ఆయన గ్రంథములను చదవకుండా ఏదేదో మాట్లాడుతున్నారు. వారు గానీ ఆ గ్రంథములలో ఒక్కదానిని సువిమర్శనాత్మకంగానైనా చదివినా ఆయనెవరో అర్థమయ్యేది. సరేలెండి! ప్రతీ కార్యమును కాలమే నిర్ణయిస్తుంది.

**శ్రీ సన్యాసరావు గారు :-** "త్రైతము" అంటే మూడు అని అర్థం వస్తున్నది ఏమిటా మూడు? బహుశా ఇది క్రైస్తవబోధనా? వారు కూడా త్రిత్వము అంటారు. ఈ విధంగా ఎవరో మొన్న బస్సులో మాట్లాడుచుంటే విన్నాను. నిజమేనా?

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** ఇక్కడే అందరూ తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. ఆయన గ్రంథాలు ఏవీ చదవకనే ఈ అభిప్రాయాన్ని తెలుపటం శోచనీయం. ఆయన వ్రాసిన 70 గ్రంథములలో **మతము** అనే మాటయే లేకుండా **పథము** అనే మాటను వాడుచుందురు. దేవుడు ప్రపంచానికి ఒక్కడే, ఆయనను తెలుసుకునేది జ్ఞానపథం ద్వారానే సాధ్యం తప్ప, మతం ద్వారా

మాత్రం సాధ్యపడదు. మొదట ఆయన బోధను వినిన ఎవ్వరైనా ఆ విధంగా మాట్లాడరు. ఇంకో విషయం చెప్తే మీరు కూడా పొరపాటు పడినట్లు మీకు అర్థమవుతుంది. అది ఏమనగా శ్రీ ప్రబోధానంద యోగీశ్వరులు ఎప్పుడూ చెప్పే విషయం ఒకటి కలదు. "దేవుడు ఎవరి కర్మానుసారం వారిని ఆ మతములో జన్మింపజేయును. అది ముఖ్యం కాదు. కానీ మధ్యలో మతము అనేదానికి ప్రాముఖ్యత ఇస్తూ ఇంకొక మతంలోకి మారడం తప్పు అగును" అని ఒక గ్రంథం వ్రాశారు అదేమనగా **"మత మార్పిడి దైవ ద్రోహం మహాపాపం"** ఆ గ్రంథం చదివితే ఆయన క్రైస్తవ బోధ చేస్తున్నారా? దేవుని బోధను విపులీకరిస్తున్నారా అని తెలియవచ్చును. మతాలులేని మతాతీత జ్ఞానము ఆయన ఉద్దేశ్యము. ఆయనది జ్ఞాన పథము. ఆయన ఆ పథములోకి ప్రజలను తీసుకురావడమే ఆయన ముఖ్య ఉద్దేశ్యము. త్వరలో ధరఖాస్తు చేసుకునేవారు కొందరైతే, ఆలస్యంగా ధరఖాస్తు చేసుకునేవారు మరికొందరు. చివరికి అందరం అక్కడకే చేరుకుంటాం. నా మాటలు అతిశయోక్తిగా ఉన్ననూ ఆపని మాత్రం తప్పక జరుగుతుంది అనేది నా విశ్వాసం.

**శ్రీసన్యాసరావుగారు :-** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములు వారు చెప్పిన **ప్రబోధాశ్రమము** అనేది అదే అని మీరెలా చెప్పగలరు? అలాంటి పేరుతో ఉన్నది ఒకప్పుడు 400 సంవత్సరాలలో మధ్యలో ఎక్కడైనా వచ్చి, భూకంపాలు, సునామీలు రావటం వలన ఆ పేరుతో ఇంతకు ముందు ఉన్నది నశించిపోయి ఉండవచ్చును కదా! అటువంటప్పుడు ఈయన ఆశ్రమమే వాస్తవం కాకపోవచ్చును కదా! దీనికి మీరేమంటారు?

**శ్రీ చంద్రకాంత్ గారు :-** జరిగిపోయిన కాలంలో అటువంటి పేరుగలిగిన ఆశ్రమాలు ఉన్నట్లు అంతర్జాలంలో నాకు ఎక్కడా దొరకలేదు. మీరు వెదకవచ్చును. మరొక్క విషయం ఏమంటే ఒకవేళ వాస్తవంగా మీరన్నట్లు

అటువంటి ఆశ్రమమే ఉండి ఉంటే ఆ పేరుతో ఉన్న ఆశ్రమంలో ఉన్న గురువు చెప్పిన జ్ఞానంతో ఇప్పటి ప్రపంచమంతా నిండి ఉండేది. అధర్మములే ఉండేవికావు. ఎందుకంటే ఆయన వాడిన ఆయుధం జ్ఞానఖడ్గం కనుక ప్రబోధ ఆశ్రమ గురువు వ్రాసిన 70 గ్రంథాలు చదివిన వ్యక్తిగా నాకు తెలుసు, ఆయన చెప్పే జ్ఞాన ఖణికలు ఒకవేళ ఇంతకు ముందే చెప్పి ఉండుటకు అవకాశమే లేదు. ఎందుకంటే ఇప్పుడు తెలియబడుచున్న విషయాలు ఈ ప్రపంచానికే కాదు ఈ విశ్వానికే క్రొత్త జ్ఞానం. శ్రీ ప్రబోధాశ్రమముల వారు చెప్పిన విషయాలు ఇంతకు ముందు ఎవరైనా చెప్పియుంటే ఆయన చెప్పరు. ఆయన చెప్తున్న విషయాలు భవిష్యత్తులో ఇంకెవరూ చెప్పలేరు అనేది ఆయన గ్రంథములు చదివితే వాటి రుచి తెలుస్తుంది.

**శ్రీ సంజీవయ్య గారు :-** "ప్రబోధ" అనగా ప్రముఖమైన వివరణ అని కదా అర్థం. అటువంటి ప్రముఖమైన వివరణలు ఇప్పుడు ఎవరూ చెప్పటం లేదనా మీ ఉద్దేశ్యం. మీరు మిగతా వారిని అవమానిస్తున్నారు. ప్రముఖమైన వివరణలు ఇచ్చే ఏ ఆధ్యాత్మిక ప్రాంతమైనా ప్రబోధాశ్రమము అని అర్థం వచ్చేటట్లు అనుకోవచ్చును కదా! ఆ ఉద్దేశ్యంతో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారు చెప్పిఉండవచ్చు కదా! దీనికి మీరేమంటారు?

**శ్రీ చంద్రకాంత్ గారు :-** ఏమంటాను! మీ ప్రశ్నలోనే మీకు జవాబు కలదు అంటాను. ప్రముఖమైన వివరణనే **"ప్రబోధ"** అని అన్నప్పుడు ఎన్నో గ్రంథములు చదివిన మీరు చాలా విషయాలు గ్రహించే ఉంటారు వాటిని తులనాత్మక పరిశీలన చేస్తూ శ్రీ ప్రబోధానంద యోగీశ్వరులు వారి గ్రంథములు చదవండి. అప్పుడు మీకు తెలిసిపోతుంది. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములు వారు ఎవరి గురించి చెప్పారో తెలుస్తుంది. మిత్రమా! నీ కంటే నేను పెద్ద హేతువాదిని. అలాగని కనిపించిన వినిపించిన ప్రతీ విషయాన్ని

ఖండించడమే పనిగా పెట్టుకున్న హేతువాదిని మాత్రం కాను. ప్రతీ విషయాన్ని ముందు విని, చదివి అందులో ఉండే విషయం అర్థం కాకపోతే అహాన్ని విడిచిపెట్టి నిత్య అభ్యాసకుడిగా మారి తెలుసుకుని, ఖండించ వలసి వస్తే ఎవరికి నష్టం జరిగినా వెనక్కు తగ్గని హేతువాదిని నేను. శ్రీ స్వామి వారి గ్రంథములను పరిశీలించి, పరిశోధించి నేను నమ్మిన తరువాతే ఈ విషయాల్ని పూర్తి ధైర్యంతో చెప్పగలుగుచున్నాను. ఆయన ఈ ప్రపంచంలో మతము అనే దానిని సమూలంగా జ్ఞానమనే ఖడ్గం ద్వారా నరకివేసి దేవుని పథమును పారదర్శకంగా చూపేందుకు వచ్చిన భగవంతుడు. మీరూ ఆయన వ్రాసిన గ్రంథములు చదవండి. సూపర్ సైన్స్ అంటే ఏమిటో తెలుస్తుంది. కనుక ప్రముఖమైన వివరణ ఇప్పుడే మానవాళికి అందుతుంది. కనుక ప్రబోధాశ్రమము, ప్రస్తుతం తాడిపత్రిలో ఉన్నది. ఆశ్రమముల గురువే శ్రీ ప్రబోధానంద యోగీశ్వరులు. విశ్వంలోకి వచ్చిన గురువును మన విజ్ఞతతో పోల్చుకోవాలని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు ఆయన పేరును నిగూఢముగా చెప్పారు.

**శ్రీ సన్యాసరావు గారు :–** మీరు సేకరించిన 70 అంశాలలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు "ఆనంద ఆశ్రముల వారు" అనీ, "ఆనంద ఆశ్రయులు" అనీ, "ఆనందగురువు" అని సంబోధించినది ఆయన గురించి అనగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములువారి గురించి చెప్పుకున్నాడు అని అనిపిస్తున్నది. ఎందుకనగా! ఆయన హరిహర పురంలో "ఆనంద ఆశ్రమం" అని పేరుతో ఒక ఆశ్రమం ఉంది. అందులో ఆయన ఉన్నారు. కనుక శ్రీ వీరబ్రహ్మేంద్రులే ఆనంద ఆశ్రయులు అని అనుకోవచ్చును కదా! మీరు చెప్తున్న ప్రబోధానంద స్వామే ఆ ఆనందగురువు అని ఎందుకనుకోవాలి? మీరు చెట్టుపేరు చెప్పి పండ్లు అమ్ముకున్నట్లు ఉంది అని నేనంటాను. దానికి మీ సమాధానం ఏమిటి?

**శ్రీ చంద్రాంత్ గారు :-** నేనంటాను, నేనన్నాను అని ప్రతీవ్యక్తి అనేయటం ఈ రోజు సులువు అయిపోయింది మరియు అలవాటు అయిపోయింది. ఆయితే వారు వేసింది ప్రశ్నో కాదో కూడా వారికి తెలియదు. ఇక్కడ మీకు శ్రీవీరబ్రహ్మేంద్ర స్వాములవారు తాను ఆనందగురువునని ఎక్కడా చెప్పలేదు. ముందు పై వాక్యాలు ఒక్కసారి చదవండి. "ఏష్య కాలజ్ఞానము" అనే గ్రంథములోనే కాకుండా నేను మొత్తం ఎనిమిది మంది వ్రాసిన కాలజ్ఞాన గ్రంథములు చదివితిని. అందులో ప్రముఖ రచయిత శ్రీజవంగుల నాగభూషణ దాసు గారు రచించిన గ్రంథములు కూడా చదివితిని. ఎక్కడ కూడా ఆనందగురువును నేనే అని పరోక్షంగా కూడా ఎక్కడా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు సూచించుకోలేదు. పైగా **"ఆనంద గురువు మీకు గురువే నాకు గురువే"** అని చెప్పారు. అలాగే పై వాక్యాలలో 26వ వాక్యము చూడండి **"సిద్ధాంత శిరోమణియైన ఆనందా ఆశ్రమముల వద్దను కూడా విద్యాభ్యాసము నూరేండ్లు చేస్తిమి"** అని ఉంది. అదియును గాకుండా 48వ వాక్యము చూడండి. **"ఆనంద ఆశ్రములవారు ముందుగా రావలెను. ఆ వెనుక మేము రావలెను (వీరభోగవసంత రాయునిగా)"** అని ఉంది. ఇంకా చాలా వాక్యాలు పైన ఉన్నాయి. చదవండి. ఆయన ఎవరి గురించి చెప్పారో తెలుస్తుంది. చాలా మంది రచయితలు వ్రాసిన కాలజ్ఞాన గ్రంథము లందు అన్నింటా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు పది అవతారములుగా చెప్తున్న పది పూర్వజన్మలలో కూడా **"ఆనంద ఆశ్రముల వారికి శిష్యుండునై"** అని చెప్పారు. ఒక్కసారి ఏ రచయిత వ్రాసిన కాలజ్ఞాన గ్రంథమైనా చదవండి తెలుస్తుంది. శ్రీ సిద్దయ్య గారు అడిగిన ప్రశ్నకు జవాబుగా ఆనందగురువులు వద్ద శిష్యరికం చేసినట్లుగా కొన్ని గ్రంథములలో "బ్రహ్మానందుడు అనే శిష్యుడు అడిగిన ప్రశ్నకు జవాబుగా పది అవతారాలు

శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములు వారు **"ఆనంద ఆశ్రయుల వారి వద్ద శిష్యుండునై"** అని చెప్పటం జరిగింది. కనుక ఆయన చెప్పిన దానిని అనుసరించి శ్రీవీరబ్రహ్మేంద్ర స్వాములవారు ఆనందగురువు గూర్చి చెప్పినట్లుగా అర్థం చేసుకోవలెను.

**శ్రీ సన్యాసరావు :-** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములవారు తన గురువు ఆనందాశ్రయులుగా చెప్పింది వైకుంఠంలో ఉన్న విష్ణుమూర్తిగా నాకు అర్థమయింది. పది జన్మలలో కూడ ఆయనే గురువుగా చెప్పుకున్నారు. అదే వాస్తవం ఎందుకనగా! మీరు చెప్తున్న ప్రబోధానందులు ఇప్పటి వారు. అనగా బహుశా ఆయనకు ఇప్పుడు అరవై సంవత్సరాలు దాటి ఉండవచ్చు. మరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు పూర్వజన్మలలో కూడా ఆనంద ఆశ్రయులువారే గురువు అని చెప్పటం వలన ప్రబోధానంద స్వామికి ఎట్లు సాధ్యమయింది? కనుక ఆనంద గురువు ఈయన కాదు అని నా అభిప్రాయం.

**శ్రీ చంద్రకాంత్ గారు :-** మీరు ముందు ప్రశ్నలో ఆనందగురువు శ్రీ వీరబ్రహ్మేంద్రులే అని చెప్పారు. ఇప్పుడు విష్ణుమూర్తి అంటున్నారు. మరి రెండింటిలో మీకే స్పష్టత లేదు. సరే నా పరిజ్ఞానంతో నేను చెప్తున్నది ఏమనగా! ఇటువంటి ప్రశ్నయే భగవద్గీతలో అర్జునుడు శ్రీకృష్ణున్ని అడుగుతాడు. "కృష్ణా! నీవేమో ద్వాపర యుగంలో అనగా ఇప్పుడు పుట్టావు. మరి సృష్ఠి ఆదిలో సూర్యునికి జ్ఞానాన్ని చెప్పానంటావు ఇదెట్లా సాధ్యం" అని అడిగితే శ్రీకృష్ణుడు సమాధానం ఏమి చెప్పాడంటే "నేను ఎన్ని సార్లు జన్మించానో నాకు గుర్తు ఉంది. నీవూ ఎన్నో జన్మలు ఎత్తితివి గానీ నీకు గుర్తు లేదు అంతే కారణం" అని చెప్పాడు. ఇప్పుడు మీ ప్రశ్నకు జవాబు కొంత దొరికింది అనుకుంటాను మరి కొంత మీరు ఆలోచించండి.

**శ్రీ సంజీవయ్య గారు :-** అంటే మీ గురువుగారు శ్రీ ప్రబోధానంద యోగీశ్వరులు వైకుంఠంలో ఉన్న విష్ణుమూర్తియా? ఆయన ఇప్పుడు అనంతపురంలో ఉంటున్నారా? మరి ఆయన అట్లా చెప్పుకోవటం ఎందుకు చేయటం లేదు. అదియునూ గాక బయట ఫోటోలలో కూడా అట్లా ఉన్నట్లు అనిపించదు ఎందుకు? ఎందుకంటే మీ ఛాంబర్‌లో ఉన్న గ్రంథములలో ఆయన ఫోటో చూశాను అందుకని?

**శ్రీ చంద్రకాంత్ గారు :-** మీరు అనుకుంటున్నట్లుగానే ప్రస్తుతానికి విష్ణుమూర్తియే! అయితే మీరు ఆయన వ్రాసిన గ్రంథములు చదివినచో ఇంకా ఆయనెవరో పూర్తిగా అర్థమయిపోతుంది. ఆయన ఎందుకు ప్రచారము చేసుకోవటం లేదు అని మీరు అన్నారు. ఆయన ప్రచారం చేసుకోవటం ఆయనకు ఇష్టంలేని పనులలో అది ఒకటి. ఆయన చెప్పిన జ్ఞానం చాలా పవిత్రమైనది. అందుకు దానిని ఒక వస్తువువలె ప్రచారం చేయటం ఇష్టం ఉండదు. కనుక ఆయన జ్ఞానాన్ని ప్రచారం ఇతరులకు ఆ జ్ఞానపు రుచి చూపించుటకే జరుగును. తరువాత మనమే ఆయన గ్రంథములు చదవాలనే శ్రద్ధ కలిగి ఆ గ్రంథములు తెప్పించి చదవగలం. ఇదంతా మీకు ఒక్కసారి చెప్తే అతిశయోక్తిగా ఉంటుంది. కాలమే ప్రతి విషయానికి జవాబు చెప్పగలదు. “పెన్సిల్ బాహ్యరూపం ముఖ్యం కాదు దానిలోపల పనియే మార్గదర్శకం” అట్లాగ ఆయన రూపంతో మనకేమి పని, ఆయన జ్ఞానమే మార్గదర్శకం కావాలి అనేది నా అభిప్రాయం.

**శ్రీ సన్యాసరావు గారు :-** శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు మరల జన్మించి శ్రీ వీరభోగ వసంతరాయలుగా వచ్చెదనన్నాడు గదా! మరి అట్లా వస్తాడా, మరి వస్తే ఈ ప్రబోధాశ్రమమునకు, ఆనందగురువు వద్దకు రావలెను కదా! అట్లా వస్తానని ఏమైనా కాలజ్ఞానంలో ఏమైనా చెప్పినారా? అటువంటి ప్రస్తావనే లేదంటారా?

**శ్రీ చంద్రకాంత్ గారు :-** మీరు ఇటువంటి ప్రశ్నవేస్తారనే, ఆయన జవాబుతో సిద్ధంగా ఉన్నట్లు ఆయన వ్రాసిన కాలజ్ఞానములో వ్రాశారు. ఒక పురాతన కాలజ్ఞాన గ్రంథములో దానికి జవాబు కలదు. బహుశా ఆ గ్రంథము యొక్క రచయిత పేరు లేకుండా, అంటే కొంత చినిగి పోయినది నాకు దొరికింది. మధ్యలో ఒక పేజీలో "కృష్ణా బుక్ డిపో-మదరాసు" అని కనిపించింది. ఆ గ్రంథంలో బ్రహ్మానందుడు అనే శిష్యుడుతో తను మరలా జన్మించే తీరును అని చెప్పారు. ఆ విషయాన్ని నేను చెప్పేకంటే యధాతథంగా ఆ కాగితములను తర్వాత పేజీలలో చూపిస్తున్నాను చదవండి.

ఇప్పుడు చెప్పండి ఆయన చెప్పింది ఎవరి గురించో! ఆనంద గురువుగా ఎవరిని గూర్చి చెప్పినట్లు? ఎందుకనగా ప్రబోధానంద ఆశ్రమములో ఉన్న ప్రబోధానంద గురువులు వారి గ్రంథములలో 54వ పేజీలో సూచించిన విధముగా స్థూల, సూక్ష్మ వివరములు మొదలగునవి వారిబోధలలో కలవు. ఆనందాశ్రమాన్ని ఎట్లు పోల్చుకుంటాను అని బ్రహ్మానందుడు అడగటం, దానికి సమాధానం కూడా చదివే ఉంటారు. అసలైన బ్రహ్మజ్ఞానం ఈ విశ్వంలో ప్రబోధాశ్రమముల వారే చెప్పుచున్నారు అని బల్ల గ్రుద్ది చెప్పగలను. ఎందుకనగా! ఆ గ్రంథములను నేను పూర్తిగా జీర్ణము చేసుకొని వాటిని విశ్వసించి చెప్తున్న మాటలే తప్ప గర్వం, అహంతో మాట్లాడుచున్నవిగా అనుకోవద్దు అని విజ్ఞులకు విజ్ఞప్తి. **"ప్రబోధాశ్రమము ఉన్నతమైన జ్ఞానము కలది"** యని కాలజ్ఞానములోని వాక్యమును మరువకూడదు.

**శ్రీ సన్యాసరావు గారు :-** ఆయన **"సాంద్రసింధు వేదాన్ని చదివి ఆనంద ఆశ్రమ శిష్యుడునై యుండి కార్తీక బహుళ తదియనాడు ఈ దేహమున యవతరించితిని"** అని చెప్పాడు. "యవతరించెదను" అని చెప్పాలి కదా!

యవతరించితిని అని ఎందుకు చెప్పినట్లు? "పాము ఎప్పుడో పైకి ప్రాకిపోయింది అయినా మనం మాత్రం దాని జాడను ఇంకా బాదుతూనే ఉన్నాం" అని అనిపిస్తున్నది దీనికి మీరేమంటారు?


126 శ్రీ పోతులూరి-వీరబ్రహ్మంగారి జీవిత చరిత్ర

యుందుంటివి. త్వరలో నేనిచ్చటనుండి వేరొక చోటికిపోయి "వీరబ్రహ్మము" అను పేరుతో గృహస్థుడనై యుండును అపు డెందరో శిష్యులు నన్ను జేరుచుందురు. వారలతోడను ధర్మోపదేశము లొనరింతును అంత ఆనందభైరవయోగి తన యవతారమును జాలించి నాకు శిష్యుడుగ జన్మించును. ఆవల మేమిరువురును దేశసంచార మొనరించుచు పతితుల పరమపావనుల నొనరింతుము. ఆవల నేను జీవసమాధినొంది నాకు బదులు నాకు శిష్యుడై జన్మించు ఆనందభైరవయోగికి నామఠమున కధికారిగ జేతును. అనంతరము మరల ధర్మ సంస్థాపనార్థము వీరభోగవసంతరాయలు అను పేరుతో నవతరించువాడ నేను సాంద్రసింధ వేదమును చదివి ఆనందాశ్రమ శిష్యుడనై యుండి కార్తిక బహుళ తదియనాడు ఆ దివ్య దేహమున యవతరించితిని.

అనుచుండ బ్రహ్మానందుడు! స్వామీ! ఆనందాశ్రమ మననేమో నేను గ్రహింపజాలకుంటిని. దయయుంచి తెలుపు డనగా వీరంబొట్లయ్య నాయనా! వినుము.

క. బ్రహ్మానందా! విను పర
బ్రహ్మస్వరూపంబె పరమ ♦ బ్రహ్మానందం
బ్రహ్మను దెలియగ వీర
బ్రహ్మను నేనుంటి నందు ♦ బ్రహ్మస్వరూపా॥

అంత యోగాక మరియు నాలకింపుము



మూడవ ప్రకరణము 127

బ్రహ్మానందా! జాగ్రత్త స్వప్న సుషుప్తులను మూడును యవస్థాత్రయము లనంబడును. అవస్థాత్రయమును పంచకోశ వ్యతిరిక్తము, పంచకోశ వివరణము, స్థూలాంగ సూక్ష్మాంగ కారణాంగ వివరముల దెలిసికొన్నచో ఆనందాశ్రమమున శిష్యత్వము వహింప నర్హత గలుగును.

స్వామీ! మీదివ్యసూక్తుల వినినందున నా సంశయములు దీరినవి. ఇక మీరు విశ్రమింపుడు అని నమస్కరింప శయనింప వెళ్ళెను. వీరంబొట్లయ్య కాలజ్ఞానమును రచింప గోరెను.

**శ్రీ చంద్రకాంత్ గారు :–** మీలాంటి వారికి ప్రతీదీ నెగిటివ్‌గా అర్థమవుతూనే ఉంటుంది. అలాగే అర్థమయ్యేటట్లు చేయటం దేవుని పనే అయి ఉంటుంది. ఎందుకంటే పైన ఉన్న ఎక్కువ వివరణను వదిలివేసి, చిన్న దోషాన్ని పట్టుకుని రంధ్రాన్వేషణ చేయటం శోచనీయం. "ఎదురుగా కనిపిస్తుంటే తొంగి తొంగి చూసినట్లుగా" ఉన్నాయి మీ మాటలు. అది ప్రింటింగ్ తప్పైనా అయి ఉండవచ్చును. పూర్వం 400 పంవత్సరాల క్రితము తెలుగుభాష వాడుకలో అట్లా చెప్పి యుండవచ్చు. ఎందుకంటే మా చిన్నప్పుడు మా నాయనమ్మ గారు ఒక వంటకాన్ని గురించి చెప్తూ ఇట్లా అనేవారు "వంకాయలు కడిగేది, ఆ తరువాత నాలుగు కోతలు పెట్టేది, కారం ఉప్పు, ఉల్లిపాయలు, ఆ కాయలలో కూరేది. తరువాత నూనెలో వేచేది. తరువాత తినేది అప్పుడు ఉంటుంది దాని రుచి" అని అనటం జరిగేది. ఇక్కడ 30 సంవత్సరాల క్రితం తెలుగు భాష ప్రయోగం ఇట్లా ఉంటే 400 సంవత్సరాల క్రితం భాషలో అవతరించెదను అనే భవిష్యత్ మాటను ఇప్పటి పరిస్థితిలో చెప్పటం

అలవాటుగా ఉన్నవారు ఆ ప్రయోగాలు చేసేవారు అటువంటి ప్రయోగమే కనుక మన పరిస్థితులలో "అవతరించెదను" అనే అర్థం చేసుకోవాలి. పైన మా నాయనమ్మ గారు చెప్పిన వాక్యాలు పరిశీలించితే కూర వండనేలేదు, వంకాయలు అక్కడ ఆమె చెప్పినప్పుడు లేనేలేవు కానీ ఆమె ఆ పని అయిపోయినట్లు కూర తరిగేది, తినేది అని జరుగుచున్నట్లు చెప్తున్నట్లు చెప్పినా, ఆ పని జరగటం లేదన్నట్లు మనం భావించాలి. అట్లా వండండి అని అర్థంగా అన్వయించుకోవాలి. ఇప్పటికి మీకు కొంత అర్థమయింది అనుకుంటున్నాను. మీరు "పాము పైకి పోయింది కానీ దాని జాడను బాదేస్తున్నాము" అని ఏదో మాటను వాడారు. ఆ వాక్యం అనటం సందర్భమే కాదు అని అనిపిస్తున్నది. అయినా మీరు అన్నారు కనుక ఆ విధంగా పాము పైకి ఎక్కడికో వెళ్ళిపోయింది అన్నారు. మాయ అనే పాము మన తలలోకే పోయింది. ఎందుకనగా! మాయకు గుర్తు పాముగా చెప్పుకుంటారు కనుక. ఆ మాయ అనే పాము మన తలలోనే గుణముల రూపంలో (సత్వ, రజో, తమో) ఉన్నది. దానిని తెలుసుకుంటే, అది నీకు అడ్డుగా ఉంది అని తెలుస్తుంది. దానిని వదిలించుకోవాలంటే జ్ఞానము అనే అగ్ని అవసరం. అసలు మనకు మాయ అనేది మన తలలోనే ఉంది అనే విషయమే తెలియని మూర్ఖులం కనుకనే శ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారు మాయ అంటే ఏదో ఎక్కడ ఉందో స్పష్టంగా వారి గ్రంథముల ద్వారా తెలుపుచున్నారు మనమందరం పాము పైకి ఎక్కడికో బయటికి పోయింది అని మనం అనుకుంటున్నాం. అది మన తలలోనే ఉంది అని ఆ మాయను దాని స్థానాన్ని చూపించి ప్రబోధిస్తున్నారు ప్రబోధానంద యోగీశ్వరులు. మాయ అనే పాము ఎక్కడ ఉందో చెప్పటమే కాక దాని నుండి బయట పడే విధానాన్ని కూడా చెప్తూ, జ్ఞానమనే అగ్నిని ఇస్తున్నారు. ఆ జ్ఞానాగ్నిని మన

తలలోకి ఎక్కిస్తే , ఆ జ్ఞానాగ్ని వేడికి పాము బయటకు పోతుంది. అంటే మాయ అనే అజ్ఞానం మన తల నుండి బయటకు పోతుంది. ఎందుకంటే దేనికైనా చెదపురుగులు పట్టి చెదపట్టించగలవు గానీ అగ్నికి చెదలు పట్టలేవు. జ్ఞానాగ్ని మన తలలోకి ఎక్కిస్తే మనకు అజ్ఞానమనే చెదలు పట్టవు. ఎందుకంటే చెదపురుగులు అగ్నికి చెదపట్టాలని వెళ్తే ముందే అవి భస్మమవుతాయి. కనుక పాము జాడలను ఎవరు బాదేస్తున్నారో బహుశా మీకు అర్థమయ్యే ఉంటుంది. మీరు ఇంతకు ముందు కూడా "చెట్టుపేరు చెప్పి పండ్లు అమ్ముకున్నట్లు" గా ఉంది అన్నారు. సామెత బాగుంది కదా! అని ఎక్కడ పడితే అక్కడ వాడకూడదు అనే విషయం మీకు తెలియనది కాదు. ఎవరో, ఎప్పుడో చెప్పినవి మరల జిడ్డులాగా సాగదీయటం మా గురువుగారికి ఇష్టం ఉండదు. ఆయన చెప్పిన 10,108 విషయాలలో కొన్ని ఆధ్యాత్మిక కోణంలో కొన్ని వైజ్ఞానిక కోణంలోనూ కలవు. అయితే 10,108 విషయాలలో ఏ ఒక్క విషయం ఇంతకు ముందు ఎవరూ చెప్పనివే ఎక్కడా లేనివే అందుకు సాక్ష్యం హేతువాదినైన నేనే. ఎందుకంటే అందరూ విమర్శించినట్లుగా, పైన అట్టలపై ఫోటో చూసి, అసూయ చెందో, ఇతనికి ఇంత అహమా! అని విమర్శించో ఈయన ఏ జాతివారు అనియో, ఇతనికేమి తెలిసిఉంటుందులే బోడి అనియో విమర్శించకుండా ఏమి వ్రాసారో చూద్దాం అని విజ్ఞతతో చూసాను. ఓర్పుతో చదవగలిగాను. ఎక్కడా తొందరపడకుండా పరిశీలించి, పరిశోధించే చెప్తున్నాను. ఆయన మనలను మతము అనే మత్తును వదలించి, జ్ఞాన పథములోకి ప్రయాణం సాగింపచేసేందుకు వచ్చిన భగవత్‌స్వరూపులని, అయితే ఈ విషయాన్ని ఎవరికి వారే నిర్ధారణ చేసుకోవాలి. ఇదంతా జరగాలంటే "కప్పకు నుయ్యే సముద్రం" అనే సిద్ధాంతం నుండి బయటకు రావాల్సి ఉంటుంది. కనుక దయచేసి ఆయన గ్రంథములు చదవండి మీకే తెలుస్తుంది.

**శ్రీ సంజీవయ్య గారు :-** మీరేమో త్రైతసిద్ధాంతం అంటున్నారు, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాములు వారు "సాంద్ర సింధూవేదం" అంటున్నారు. మరి రెండూ ఒకటే అని ఎట్లా అనగలం. ఒక విధంగా కాలజ్ఞానాన్నే కొందరు సాంద్రసింధూవేదం అన్నట్లుగా మేము విన్నాము. వాటికి వివరణ ఏమి ఇవ్వగలరు?

**శ్రీ చంద్రకాంత్ గారు :-** "త్రైతసిద్ధాంతం" అనేది క్రొత్తగా ప్రతిపాదించినది కాదు అని ముందు మీరు తెలుసుకోవాలి. త్రైతము అనగా మూడు అని అర్థం. మూడు ఆత్మల సిద్ధాంతమే త్రైతసిద్ధాంతము. ఇది బ్రహ్మవిద్యా శాస్త్రమైన భగవద్గీతలో పురుషోత్తమ ప్రాప్తి యోగము అను అధ్యాయములో 16,17 శ్లోకములలో కలదు. ముగ్గురు పురుషులుగా విభజించబడి, అన్ని జీవశరీరాలలో అణురహితంగా కలవు. అవే లింగబేధం లేకుండా అన్ని జీవులచేత వారివారి కర్మానుసారం నడిపిస్తున్నాయి అని చెప్పాడు శ్రీకృష్ణుడు. బహుశా మనకు ఇంతవరకు అర్థం కాక ఈ త్రైత సిద్ధాంతం అనగానే చాలా విధాలుగా విమర్శిస్తున్నారు మూర్ఖులైన కొందరు. బహుశా వారైనా ఒక్కసారి దయచేసి చదివితే బాగుండును అని అనిపిస్తుంది. ఆ శ్లోకములను చూడండి. ఇంకా వివరం కొరకు శ్రీశ్రీశ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన **"త్రైతసిద్ధాంత భగవద్గీత"** చదవండి తెలుస్తుంది. సైన్స్ మరియు సూపర్ సైన్స్.

*16వ శ్లో॥ ద్వా విమౌ పురుషౌ లోకే క్షరశ్చాక్షర ఏవచ!*
*క్షర స్సర్వాణి భూతాని కూటస్థో అక్షర ఉచ్యతే ॥*

ఈ లోకంలో ఇద్దరు పురుషులుగా విభజించబడినవారిలో ఒకడు నాశనం అయ్యే క్షరుడు, నాశనం కాని అక్షరుడు కలరు. క్షరుడు అందరి,

అన్ని శరీరాలలో కలడు వాడే జీవాత్మ లేదా జీవుడు. వాడు అందరి, అన్ని శరీరాలలో తలలో ఒకచోట రవ్వంత ఉంటే వాడికి శక్తినిచ్చి కర్మానుసారం అన్ని జీవాత్మల శరీరాలకు శక్తినిచ్చి పనులన్ని చేయించే కూటస్థుడైన రెండవ ఆత్మ అక్షరుడు కలడు అని చెప్పబడింది. తరువాత శ్లోకంలో ఇంకొక పురుషున్ని గురించి చెప్పారు చూడండి.

*17వ శ్లో॥ ఉత్తమ: పురుష స్త్వన్య: పరమాత్మే త్యుదాహృత: ।*
*యోలోక త్రయ మా విశ్వ బిభర్త వ్యయ ఈశ్వర: ॥*

మూడవ పురుషునిగా పరమాత్మ అనేవాడు కలడు. వాడు అన్నిటియందు సాక్షిగా కలడు. ఆయన్నే దేవునిగా చెప్పవచ్చు. 17వ శ్లోకంలో ఉన్న పరమాత్మ, 16వ శ్లోకంలో జీవాత్మ (క్షర), ఆత్మ (అక్షరుని)తో కలిపితే ముగ్గురు అవలేదా! ఆ ముగ్గురు పురుషులుగా చెప్పబడే వారే లింగ బేధం లేకుండా అన్ని జీవులయందు అణురహితంగా సూక్ష్మముగా ఉన్నారు. వారిలో పరమాత్మ ఈ విశ్వమంతా వ్యాపించి ఉన్నాడు. జీవాత్మ, ఆత్మలు జీవులుగా ఉన్నవారిలోనే కలరు. అందుకే లింగబేధం లేకుండా ఆడ, మగ, ఎవరు చనిపోయినా వారిలో జీవుడు బయటకు పోయాడు అని పురుషవాచకంలోనే మనం ప్రయోగిస్తున్నాము కానీ స్త్రీ చనిపోతే జీవురాలు పోయింది అని, పురుషుడు చనిపోతే జీవుడు పోయాడు అనీ అనటం లేదు కదా! లింగబేధం లేకుండా, ఇద్దరిలో జీవుడు పోయాడు అని పురుషవాచకంగానే చెప్తున్నాము అని గుర్తు చేస్తున్నాను. కనుక పై శ్లోకాలలో ముగ్గురిని పురుషులగానే తాత్పర్యం చెప్పవలెను అని అర్థం చేసుకోవలెను. ఇప్పుడు చెప్పండి త్రైత సిద్ధాంతం (మూడు ఆత్మల సిద్ధాంతం) శ్రీశ్రీశ్రీ ప్రబోధానంద యోశ్వరులు వారు మన కొరకు, వెతకి భగవద్గీతలో త్రైత

సిద్ధాంతం ఉంది అని చెప్తే సంతోషించాల్సింది పోయి విమర్శిస్తారా. చూడండి మనలో కొందరు తొందరపడుతున్నారేమో ఆలోచించండి. సావధానంగా ఆయన గ్రంథాలు చదవండి. సాంద్రసింధూవేదమంటే సాంద్రత కల్గిన అంటే చాలా ఉన్నతమైనది అని అర్థం. ఉప్పు సాంద్రత ఎక్కువగా సముద్రంలో ఉంటుంది కనుక జ్ఞానాన్ని సముద్రంతో పోల్చారు. జ్ఞాన సాంద్రత కలిగినది త్రైత సిద్ధాంతంలోనే కలదు కనుక శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు నిగూఢంగా **"సాంద్రసింధూ వేదం"** అని పేరు పెట్టారు. దానికి కర్తగా ఆనంద ఆశ్రయులే రావలెను అని ఏష్య కాలజ్ఞానంలో 128వ పేజీ యందు కలదు చూడండి. మిగతా కాలజ్ఞాన గ్రంథములలో కూడా నిగూఢంగా ఆ విషయాలు కలవు. ఏష్య కాలజ్ఞానం అనే పేరుతో ఉన్న గ్రంథంలో కొంత ఎక్కువగా విపులీకరించి చెప్పారు.

**శ్రీ సంజీవయ్యగారు :-** మీరు చదవండి, చదవండి అంటున్నారు కానీ ఆ గ్రంథాలు ఎక్కడ ఉన్నాయో చెప్పటం లేదు. చెప్తే కదా చదివేది.

**శ్రీ చంద్రకాంత్ గారు :-** "ఎరుక కలవాడే అన్నింటినీ ఎరుగు" అనే వాక్యానుసారము మీకు శ్రద్ధ కలిగింది కనుక తప్పక మీకు గ్రంథములు చేరే ఏర్పాటు జరుగుతుంది. ఆ విషయాన్ని మీరు ఊహించలేరు. అయితే ఇప్పుడు ఒక సదుపాయాన్ని శ్రీశ్రీశ్రీ ప్రబోధానంద యోగీశ్వరులు వారు కల్పించారు. ఆయన ఇచ్చిన వెబ్‌సైట్ లో గ్రంథాలన్నీ ఉన్నాయి. చదువుకొన వచ్చును దాని పేరు www.thraithashakam.org అని టైప్ చేసి అంతర్జాలంలో చూడండి. చదవండి. జ్ఞానామృతాన్ని త్రాగండి. తరువాత జరిగేది నేను చెప్పనక్కర లేదు. మీరే చెప్తారు.

**శ్రీ సన్యాసరావు గారు :-** మేము ఆ వెబ్‌సైట్‌లో గ్రంథాలు చదివెదము గానీ, అంతకు ముందు మీరు ఆ గ్రంథాలలో ఉండే రుచిని చూపిస్తే

ఆస్వాదిస్తాము. టూకీగా కొన్ని మీరు సంచలనాలు అని 10, 108 విషయాలలో కొన్నింటిని చెప్పండి. అవి సంచలనాలో కావో నేనే చెప్పేస్తాను. తదుపరి మీరు 70 వాక్యాలలో చెప్పే ఆనందగురువు అవునా కాదా అని కూడా తెలిసిపోతుంది. సోమసిద్ధాంతం త్రైత సిద్ధాంతమా కాదా తెలుస్తుంది. సాంద్ర సింధూవేదములో సాంద్రత తెలుస్తుంది. ఆయన ఉన్నది తాడిపత్రి అని పైన చెప్పిన వాక్యం అనుసరించి శోధించవచ్చు.

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** మీకు శ్రీశ్రీశ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారి గ్రంథములు చదవాలనే కోరిక కలగటం నాకు సంతోషంగా ఉంది. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు చెప్పిన ఆనందగురువు అవునో కాదో అని శోధించటం చాలా పెద్ద సాహసము అవుతుంది. ఎందుకంటే ఎన్నో అవరోధాలు, నిగూఢ అర్థాలతో కలిగిన సమాచారాన్ని త్రోవలోకి తెచ్చి అనుసంధానించటం చాలా కష్టమైన పని. అటువంటి సాక్ష్యాన్ని బలపరచటం ఆయన గ్రంథములు పూర్తిగా చదివితే గానే చదువరులు ఈ విషయమును జీర్ణింపచేసుకోలేక, వాంతి కూడా చేసుకున్నా ఆశ్చర్య పడనక్కరలేదు, చదివితే మాత్రం జీర్ణము చేసుకొనుటయే కాక వారి రక్తములో మిళితమై శరీరమంతా జ్ఞానప్రవాహం ఉండును. అటువంటి గ్రంథముల సమాచారమంతా ఒక్క జ్ఞాన ఉదుటున అదియునూ టూకీగా చెప్పటం పెద్ద సాహసమే అగును. అయిననూ మీరు అడిగారు కనుక మా గురు దేవుల ఆశీస్సులతో కొంత ప్రయత్నం చేస్తాను. ముందుగా త్రిమత ఏకైక గురువుగా, త్రైతసిద్ధాంత ఆదికర్తగా శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గారు వ్రాసిన మొత్తం గ్రంథముల నామములను చూడండి. అవి ఏమనగా...

## యోగీశ్వరుల వారి సంచలనాత్మక, ఆధ్యాత్మిక రచనలు

01) త్రైత సిద్ధాంత భగవద్గీత.
02) ఆధ్యాత్మిక ప్రశ్నలు-జవాబులు.
03) ధర్మము-అధర్మము.
04) ఇందుత్వమును కాపాడుదాం.
05) యజ్ఞములు (నిజమా-అబద్దమా?).
06) దయ్యాల-భూతాల యదార్థసంఘటనలు.
07) సత్యాన్వేషి కథ.
08) మంత్రము-మహిమ (నిజమా-అబద్దమా?).
09) శ్రీకృష్ణుడు దేవుడా, భగవంతుడా.
10) గీతా పరిచయము (తె/ఇ).
11) కలియుగము (ఎప్పటికీ యుగాంతము కాదు).
12) జనన మరణ సిద్ధాంతము.
13) మరణ రహస్యము.
14) పునర్జన్మ రహస్యము.
15) త్రైతాకార రహస్యము (త్రైతాకార బెర్ముడా).
16) కథల జ్ఞానము.
17) సామెతల జ్ఞానము.
18) పొడుపు కథల జ్ఞానము.
19) తత్త్వముల జ్ఞానము.
20) తిట్ల జ్ఞానము-దీవెనల అజ్ఞానము.
21) గీతం-గీత (పాటల జ్ఞానము).
22) తత్త్వార్థ బొమ్మల జ్ఞానము.
23) దేవాలయ రహస్యములు (తె/ఇ/క).

24) ఇందూ సాంప్రదాయములు.
25) మన పండుగలు (ఎలా చేయాలో తెలుసా?).
26) జ్యోతిష్యశాస్త్రము (శాస్త్రమా-అశాస్త్రమా?).
27) తల్లి తండ్రి.
28) గురు ప్రార్థనామంజరి.
29) త్రైతారాధన.
30) సమాధి.
31) ప్రబోధ.
32) సుబోధ.
33) ప్రసిద్ధి బోధ.
34) సుప్రసిద్ధి బోధ.
35) సిలువ దేవుడా?
36) దేవుని గుర్తు-963.
37) మతము-పథము.
38) ఇందువు క్రైస్తవుడా?
39) ఆత్మలింగార్థము.
40) నాస్తికులు-ఆస్తికులు.
41) గుత్తా.
42) ప్రబోధ తరంగాలు.
43) త్రైత సిద్ధాంతము.
44) రూపము మారిన గీత.
45) ద్రావిడ బ్రాహ్మణ.
46) తీర్పు.
47) కర్మ పత్రము.
48) ప్రవక్తలు ఎవరు?

49) ధర్మశాస్త్రము ఏది?

50) వార్తకుడు-వర్తకుడు.

51) దేవుని చిహ్నము.

52) ఏది నిజమైన జ్ఞానము?

53) నిగూఢ తత్త్వార్థ బోధిని.

54) ప్రబోధానందం నాటికలు.

55) మత మార్పిడి దైవద్రోహము.

56) మతాతీత దేవుని మార్గము.

57) హేతువాదము-ప్రతివాదము.

58) నీకు నా లేఖ.

59) జీహాద్ అంటే యుద్ధమా?

60) త్రైతశక పంచాంగము.

61) త్రైత సిద్ధాంత ఆధ్యాత్మిక ఘంటు.

62) దేవుని జ్ఞానము కబ్జా అయ్యింది.

63) అజ్ఞానములో ఉగ్రవాద బీజాలు.

64) మరణము తర్వాత జీవితము.

65) ఏ మతములో ఎంత మతద్వేషము?

66) హిందూ మతములో సిద్ధాంతకర్తలు.

67) మూడు గ్రంథములు, ఇద్దరు గురువులు.

68) ప్రతిమ × విగ్రహ-దైవము × దెయ్యము.

69) స్వర్గము ఇంద్రలోకమా!-నరకము యమరాజ్యమా!!

70) ఒక మాట మూడు గ్రంథములు.

71) లు అంటే ఏమిటి? (తెలుగు)

72) ఆదిత్య.

73) చెట్టు ముందా! విత్తు ముందా?

**74) ప్రథమ దైవగ్రంథము భగవద్గీత.**

**75) మధ్యమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**

**76) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు.**

**77) అంతిమ దైవగ్రంథములో జ్ఞానవాక్యములు (రెండవ భాగము)**

ఇప్పుడు మీరు చూసిన గ్రంథముల పేర్లలోనే కొంత జ్ఞానపు వెలుగు కనిపించే ఉంటుంది. అన్ని గ్రంథములలోనివి కాకపోయినా కొన్నింటిలో ఉండే విషయాలను టూకీగా చెప్తున్నాను వినండి.

**"దేవాలయ రహస్యములు"** గ్రంథంలో శ్రీ యోగీశ్వరుల వారు చాలా అంశాలు విశదీకరించారు అందులో "షట్‌గోప్యము" అనే అంశాన్ని తీసుకుంటే ఆ పదం ఇప్పుడు "శఠగోపం, షడగోపం" అనే పదాలుగా మారి ఉంది. అందులో వాస్తవ అర్థం ఏమనగా మన తలలో ఆరు మంచి గుణములు, ఆరు చెడ్డ గుణములు కలవు. అవి ఏమనగా

| | | |
|---|---|---|
| 1) కామము | × | 1) దానము |
| 2) క్రోధము | × | 2) దయ |
| 3) లోభము | × | 3) ఔదార్యము |
| 4) మోహము | × | 4) వైరాగ్యము |
| 5) మదము | × | 5) వినయము |
| 6) మత్సరము | × | 6) ప్రేమ |

మొత్తము పన్నెండు గుణములు గలవు గదా! మంచి గుణములైన ఆరింటి వలన పుణ్యం వస్తుంది. చెడు గుణముల వలన పాపం వస్తుంది.

పరమాత్మ అనే ఎటర్నల్ ఫోర్స్‌లోకి ఐక్యము కావాలంటే మంచి, చెడు కర్మ ఫలములు రెండూ లేకుండా పోవాలి. అందుకే గుడులలో ఒక టోపీలాంటి పరికరాన్ని మన తలలపైన అక్కడున్న వారు రెండు మార్లు తాకించెదరు. అలా తాకించినప్పుడే నీ తలలో ఉండే చెడు, మంచి గుణముల సమూహము పైకి కనిపించకుండా పోవలెనని **షట్ గోప్యము, షట్ గోప్యము** అని రెండు మార్లు అనేవారు. ఆ విషయం ఎల్లకాలము గుర్తుండునట్లు ఆ పరికరాన్ని షట్‌గోప్యము అన్నారు. షట్ అనగా ఆరు, గోప్యము అనగా గుప్తముగా అని అర్థం కదా, మరి ఈ విషయం మానవాళికి క్రొత్త విషయం కాదా! మరి దేవుని గుడిలో వికృతాకారంగా ఉండే మకర తోరణం లేదా **సింహతలాటం** యొక్క అర్థం మాయకు ప్రతిరూపమే, సింహంవంటి వికృతంగా, బలంగా నీ తలలో మాయ ఉంది. దానిని ముందు గెలచి, తెలుసుకుంటే అప్పుడు దేవుడునైన నేను తెలియబడతాను అని చెప్పే సందేశం సంచలనం కాదా!

అభయహస్తంగా దేవుని గుడిలో ప్రతిమలు చేయిని చూపేవిధానము గురించి చూస్తే, ప్రతీ చేయిలో మూడు గీతలు ఉంటాయి. అందులో రెండు గీతలు కలసి ఉంటాయి. ఒక గీత వేరుగా ఉంటుంది. అ కలసి ఉన్న రెండు గీతలు క్షర, అక్షరులు కూటస్థంగా ఉన్నారన్న భగవద్గీత పురుషోత్తమ ప్రాప్తి యోగమను అధ్యాయంలో 16వ శ్లోకానికి గుర్తుగా ఉన్నాయి. వేరుగా ఉన్న గీత పురుషోత్తమ లేదా పరమాత్మగా 17వ శ్లోకానికి గుర్తుగా ఉన్నాయి. అందుకే "అరచేతిలోనే వైకుంఠం ఉంది" అనే మాట వచ్చింది అని మనం తెలుసుకోలేక ఇంకేదో అర్థం చెప్తే అది అధర్మం కాదా? అందుకే మన పెద్దలు కూడా నీవు నిద్రలేవగానే నీ అరచేతిని చూసుకో అనేందుకు ఆంతర్యం అర్థమయింది. ఇది సంచలనాత్మక విషయం కాదా.. ఇంకా


"గోవిందా... గో...విందా" అనే దానికి వాస్తవ అర్థము ఇంకా 40 విషయాలు ఆ గ్రంథాలలో కలవు. అన్నీ ఇక్కడ చెప్పాలనే నాకున్నా సమయం చాలదు. ఇక రెండవ గ్రంథమైన **"ఇందూ సాంప్రదాయములు"** అనే గ్రంథంలో 35 అంశాలు ఉన్నాయి. చంద్రుడు జ్ఞానానికి గుర్తుగా మనందరమూ మొదట ఇందువులమే.. తరువాత హిందువులం అయ్యాము కనుక మన సాంప్రదాయాలు ఇందూ సాంప్రదాయాలే. మొత్తం భూమండలమంతా ఒకప్పుడు కలిసే ఉండేది అని విజ్ఞానులు మీకు తెలుసు. దీనిని శ్రీ స్వామివారు ఇందూదేశము మనది అని చెప్తే చాలామందికి మంటెత్తి పోయింది. అయితే శ్రీ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చెప్పినా వినని వారు మూర్ఖులు అగుదురు. తర్వాత పేజీలోని వార్తా పత్రికలో వచ్చిన వార్తను ఒక్కసారి జాగ్రత్తగా చూడండి.....

తలంబరములు పెండ్లిలో పెళ్ళికొడుకు పెళ్ళికూతురు జ్ఞానాన్ని ఒకరికొకరం పంచుకుంటాం అని జ్ఞానానికి చిహ్నం చంద్రుని ధాన్యము అయిన బియ్యాన్ని వారి తలలపైన పోసుకునేవారు. తలలో మనం జ్ఞానం ఒకరికొకరం పంచుకుని అంబరానికి అంటే గగనానికి (ఆకాశానికి) శూన్యమైన గుర్తుగా ఉన్న దేవునిలో ఐక్యమయ్యెదము అనే సూచన తలంబరములలో ఉందన్న సమాచారము కొత్తది కాదా? పిల్లలను ఊయలలో వేయటం నీవు జీవునిగా ఎత్తు పల్లాలుగా ఉండే జీవితాన్ని అనగా కష్టము, సుఖములుగా ఉన్నదున్నట్లుగా ఊయల అటూ ఇటూ కదలిస్తూ నీ జీవితం ఇట్లాగే ఉంటుంది అని అందరికీ తెలయచేసే సూచన ఉంది అనే విషయం క్రొత్తది కాదా. ఇంకా చాలా అంశాలు ఈ గ్రంథంలో కలవు చదవండి.

"మన పండుగలు" అనే గ్రంథములో భోగి, సంక్రాంతి అనే పండుగలు భోగములనుండి బయటపడతానని, దానికి సూచికగా

**సాక్షి న్యూస్ పేపరు 21-01-2014**

ప్రముఖుల లేఖ



# ఇందు దేశమే ఇండియా!

హిమాలయాలకు, వింధ్యపర్వతాలకు మధ్యగా అప్పటి ఆర్యా వర్తనం (ఆర్యుల భూభాగం) ఎక్కడ ఉండేదో మన దేశ పటంలో నువ్వు చూశావు. అది బాల చంద్రాకారంగా ఉన్నట్లు కనిపిస్తుంది. అందుకే ఆర్యావర్తానికి ఇందుదేశమని పేరు వచ్చింది. ఇందు దేశమే హిందూదేశమయింది.

రామాయణం పుట్టిన చాలాకాలానికి మహాభారతం పుట్టింది. అది రామాయణం కంటే పెద్ద గ్రంథం. దానిలో చెప్పింది ఆర్యద్రావిడ యుద్ధం కాదు. ఆర్యుల మధ్య ఏర్పడిన కుటుంబకలహామే భారతకథ. భారతంలో చెప్పిన కథలు, ధర్మాలు ఇన్నీ అన్నీ కావు. అవి చాలా అందంగా, గంభీరంగా ఉంటాయి. వీటి అన్నిటికంటే గొప్పదైన భగవద్గీత అనే మహా గ్రంథం మహాభారతంలో ఉన్న కారణాన అది మనకందరికీ ప్రియతమమైనది అయింది. వేల సంవత్సరాల క్రితమే మన దేశంలో ఇలాంటి గొప్ప గ్రంథాలు పుట్టాయి. మహానుభావులే వీటిని రాసి ఉంటారు. ఈ గ్రంథాలు పుట్టి ఇంతకాలం గడిచినా వాటి గురించి తెలుసుకోని పిల్లలు, ప్రయోజనం పొందని పెద్దలు అంటూ ఉండరు.

* నెహ్రూ ఇందిరకు రాసిన లేఖలోనుంచి

ఉత్తరాయణం మొదటిరోజున మంటలు వేసి కట్టెలు కాల్చి, నేను ఈ రోజు నుండి జ్ఞానమనే అగ్నిలో కర్మలు, భోగాలు అనే కట్టెలు వేస్తున్నాను అని చెప్పి, వాటినుండి విముక్తి పొంది మంచిదైన జ్ఞానాన్ని తెలుసుకోవటం కొరకు మాయపైన పోరాటం చేస్తున్నాను, మంచి తిరుగుబాటు చేస్తాను అనే సూచికగా సం+క్రాంతి=సంక్రాంతి అనే పండుగ వుంది అని ఎంత మందికి తెలుసు? ఇచ్చట సం అనగా మంచి క్రాంతి అనగా పోరాటం (తిరుగుబాటు) అనే విషయం క్రొత్తది కాదా? ఇంకా మిగతా పండుగల వివరములు కూడా సత్యానికి దగ్గరగా ఉన్నాయి చదవండి.

**పృథ్వి :-** సార్! మూడవ గంట మ్రోగి పది నిమిషములు అయింది.

**శ్రీ చంద్రకాంత్ గారు :-** సంజీవయ్య గారు! మీకు కొంత రుచి చూపించాను ఇక దానిని పూర్తిగా ఆ గ్రంథములను చదివి ఆస్వాదించండి. అన్నిటినీ ఇప్పుడు చెప్పుట అలవి కాదు. దయచేసి ఇంకా చదవలేదు అని ఎప్పుడైనా మిమ్మల్ని అడిగినప్పుడు చెప్పవద్దు.

**శ్రీ సంజీవయ్య గారు :-** ఇప్పుడు విన్న అంశాలననుసరించి నేనెక్కడా ఇలాంటి వివరణలను వినలేదని ఒప్పుకుంటున్నాను. ఇప్పుడు తెలిసింది మీరెందుకు వాటిని చదువమన్నారో! తప్పక చదువుతానని మాట ఇస్తున్నాను.

**జలంధర్ :-** సార్! నాకో సందేహం అదేమంటే నాస్తికులుగా చెప్పబడుచున్న కొందరు భౌతికముగా దేవున్ని చూపిస్తేనే నమ్ముతాం అంటున్నారు. మరి వారిని నమ్మించేందుకు శ్రీశ్రీశ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల గ్రంథములు ఏమైనా ప్రయత్నం చేయగలవా అని నా సందేహం.

**శ్రీ చంద్రకాంత్ గారు :-** నీ సందేహానికి నా ద్వారా శ్రీ ప్రబోధానంద యోగీశ్వరులు అందిస్తున్న సందేశము ఏమనగా "ఈ నాగరికతా యుగములో

ఎంతో విజ్ఞానం వికసించినా, విజ్ఞాన వేత్తలలో సంపూర్ణమైన వికాసం ప్రాప్తించలేదు అనవచ్చును. వారంతా రూపాయి బిళ్ళ తీసుకుని, దానిని ఒక ప్రక్క మాత్రమే పరిశోధించి 'అంతా ఇంతే' అంటున్నారు. వారి ఆలోచనలో భౌతికతే తప్ప మరో యోచనకు అవకాశం ఉండదు. నాణేనికి మరో ప్రక్క ఉన్న విషయం గూర్చి వారి మదిలో ఆలోచన రాకపోవటం శోచనీయం. సర్వజీవులు ఎట్లా వచ్చేయో విపులంగా చెప్తారు. వాటి మనుగడ గురించి శోధిస్తారు. ఆ విధంగా వారు అభినందనీయులే! ఈ సృష్టి నిర్మాణ కర్త–ప్రణాళిక–గొప్పతనం గురించి సత్యస్ఫురణ ఎందుకు రావటం లేదో నాకొచ్చిన సందేహాలలో ఇది ఒకటి".

దేవుని ఆరాధించేవారు వారి దృష్టిలో అమాయకులు, అనాగరికులు. ఇదంతా యాధృచ్ఛికంగా జరిగింది అనేది వారి వాదనలో మొదటిది. వారి ఆలోచనా పరిధి దాటి బయటకు రారు. ప్రతీదానిని ఖండించటమే. వారు పై విషయానికి కొన్ని ఉదాహరణలు చెప్తుంటారు. ఒక వ్యక్తి ఆహారం తింటూ రుచిని ఆస్వాదిస్తాడు. ఇక్కడ భౌతికంగా ఆహారం+మనిషి యొక్క సంయోగ చర్య వలననే రుచి అనే అనుభూతిని పొందుతున్నారు. అని వివరిస్తారు. ఇదంతా భౌతికమే కదా! అని అంటారు. అయితే నేను విద్యార్థిగా నువ్వు అడిగిన ప్రశ్నకు నీ వయస్సుకు తగ్గ జవాబు చెప్తాను చూడు. ఆ తరువాత నేను వేసే ప్రశ్నకు వారికి సమాధానం చెప్పమను చూద్దాం.

**పృథ్వీ :–** తప్పకుండా చెప్పండి సార్!

**చంద్రకాంత్ గారు :–** ఒక అబ్బాయి, ఒక అమ్మాయి పరస్పరం ప్రేమలో పడ్డారనుకుందాము, అప్పుడు వారిద్దరి మదిలో ఉండే ఆనందం ప్రతీక్షణం ఉంటుంది. మరి ఆ ఆనందానుభూతి కనిపించదు కదా! ఇక్కడ పైన చెప్పినట్లు పదార్థములు లేవు. మనిషి భౌతికంగా ఒకే చర్యాస్థానం పైన

ఉదాహరణలుగా లేవు. అటువంటి వారిద్దరినీ బయోకెమికల్ పరీక్షలు చేసి, వారిద్దరికీ లింగబేధం తప్ప మీరు చెప్పిన ఆకర్షణ, ఆనందానుభూతులు మా టెస్ట్‌లో కనిపించలేదు. మీరు చెప్తున్నదంతా బూటకపు మాటలు అని వారు చిత్తగిస్తారు, వారికి కూడా ఆ విషయం కొంత అర్థమైనా, అహాన్ని చంపుకోలేరు. అభౌతికములన్నీ అశాస్త్రీయాలే ఎట్లా అగును? పై అమ్మాయి అబ్బాయి ప్రేమలో పడ్డాం అని వారు చెప్తున్నా, ఒట్టి బూటకం అంటే ఎంతటి మూర్ఖులో అర్థం చేసుకోవచ్చును. పునర్జన్మలు ఉన్నాయి అంటే అదంతా ట్రాష్ అంటారు. అలాగన్న వారే పరిశోధించి నిజమే అని తేల్చిన వారు కలరు. వారిలో వర్జీనియా యూనివర్శిటీ ప్రొఫెసర్ ఇవాన్ స్టీవెన్‌సన్ గారు, ఆయన 3000 కేసులు పరిశోధించి చెప్పిన మాటలు కూడా విశ్వసించము అంటే వారిని అజ్ఞానులు అని కూడా అనకుండా, మూర్ఖులు అని అనాలి. ఈ మధ్య ఫ్రాన్స్‌లోని జరిగిన యదార్థ సంఘటనను చదివయినా కొంత ఆలోచించండి. తర్వాత పేజీలోని సమాచారాన్ని చదవండి.

**శ్రీ సూర్యప్రతాప్ గారు :–** వాస్తవమైన జ్ఞానం ఈ ప్రపంచానికి తెలియబడు చున్నందుకు మనమందరము ధన్యులము అగుచున్నామని అర్థమవుతున్నది. తప్పక మీరు చెప్పిన గ్రంథములు ఇప్పుడే చదవాలి అనిపిస్తున్నది.

**శ్రీ చంద్రకాంత్ గారు :–** తప్పక చదవండి. చదివించండి. భౌతికమైనవే నమ్మగలం అనే పరిధినుండి బయటకు వచ్చి చదువుతాం అనే వారందరికీ ఆహ్వానం పలుకుతోంది ప్రబోధాశ్రమము. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాములు వారు ఇంకా భవిష్యత్తులో జరిగే చాలా విషయాలు చెప్తే, మేథావులని పేరు పెట్టుకున్న కొందరు గేలి చేశారు. నీటితో దీపాలు వెలిగిస్తారు అనే మాటను చూసి నవ్వారు. అంతేగానీ హైడ్రో విద్యుత్ అనగా (నీటి నుండి కరెంటు తీసి, లైట్ వెలిగించటం) అని ఆలోచించలేక పోయారు. దీని అర్థం ఇది

# ఎడ్వర్డ్ కాదు.. జేమ్స్!

17/2/16

**అతనికిప్పుడు నాలుగేళ్లు..**
**కానీ, వందేళ్ల క్రితమే అతను చనిపోయాడు..**
**ఇప్పుడు సెకండ్‌లైఫ్ స్టార్ట్ చేశాడు... నిజం.. యూరప్‌లోని ఒక మారుమూల ప్రాంతంలో అతను రెండోసారి జీవిస్తున్నాడు.**

**అతని** పేరు ఎడ్వర్డ్.. తల్లి కడుపులో పుట్టడానికి ముందే అతను జీవించాడు. వందేళ్ల క్రితం వీరుడిగా బతికాడు. మొదటి ప్రపంచ సంగ్రామంలో ఫ్రెంచి సైన్యాలకు బాసటగా నిలిచి వీరమరణం పొందాడు. ఇప్పుడు మళ్లీ జీవిస్తున్నాడు. ఇదేమీ కట్టుకథ కాదు.. నిజం. నాలుగేళ్ల బాలుడు తన పూర్వ జన్మ గురించి చెప్తున్న వాస్తవం.. తల్లిదండ్రులకు.. వైద్యులకు సైతం విస్మయం కలిగించే విచిత్రకథ.

ఎడ్వర్డ్ ఆస్ట్రియన్ అనే ఈ నాలుగేళ్ల పిల్లాడికి గొంతులో ఏదో సమస్య రావటంతో అతని తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు పరీక్షించి అతని గొంతులో ఒక గడ్డ ఉందని, దానిచుట్టూ టాన్సిల్స్ ఉన్నాయని తేల్చారు. ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు. ఆసుపత్రి నుంచి ఇంటికొచ్చాక తల్లి ప్యాట్రీషియా అతను అతి కష్టం మీద అన్న మాట.. 'నాకు బుల్లెట్ తగిలింది'! అని.. మొదట ప్యాట్రీషియా ఈ విషయాన్ని అంతగా పట్టించుకోలేదు. డాక్టర్లు శస్త్ర చికిత్స చేయడానికి తేదీ నిర్ణయించారు. మొదటి దశలో గడ్డ చుట్టూ ఉన్న టాన్సిల్స్‌ను తొలగించారు. గొంతులోని ఇబ్బంది కొంచెం తొలగడంతో ఎడ్వర్డ్ ఒక రోజు అమ్మా నీతో మాట్లాడాలి అన్నాడు. ఈ మాటతో ప్యాట్రీషియాలో ఆనందం మొదలైంది. కానీ ఎడ్వర్డ్ మాటలు విన్నాక భయం, ఆశ్చర్యం ఆమెను వెంటాడాయి.

## 2015 – 1915...

''మీరు అనుకుంటున్నట్టుగా నా పేరు ఎడ్వర్డ్ కాదు.. జేమ్స్! ఫ్రాన్స్‌లోని మారుమూల పల్లెటూరు మాది. మొదటి ప్రపంచ యుద్ధం మొదలవ్వడంతో కుర్రాళ్లందరిలాగే సైన్యంలో చేరాను. అప్పుడు నా వయసు 18 సంవత్సరాలు. నేను మరణించిన రోజు, ప్రదేశం నాకింకా గుర్తున్నాయి. ఆ ప్రదేశమంతా దట్టమైన చెట్లతో నిండి ఉంది. అక్కడి వాతావరణం కూడా వాన పడుతూ అసౌకర్యంగా ఉంది. నా చుట్టూ చాలా మంది సైనికులున్నారు. ఒక్కసారిగా శత్రుసైన్యం మాపై ఒక్కసారిగా విరుచుకుపడింది. ఒక బుల్లెట్ వేరే సైనికుడికి తగిలి అతని శరీరంలోంచి



బయటకు వచ్చి నా గొంతులో దిగింది. నేను మరణించాను అన్నాడు ఎడ్వర్డ్. ఈ కథ విన్న ప్యాట్రీషియా ఒక్కసారిగా దిగ్భ్రాంతికి లోనైంది. అంతే కాదు.. రెండో దశలో టాన్సిల్స్ మధ్యలో ఉన్న గడ్డను తొలగించే ఆపరేషన్ కోసం ఆసుపత్రికి తీసుకువచ్చిన ఎడ్వర్డ్ ను పరీక్షించిన వైద్యులకు మరోషాక్. అతని గొంతులోని గడ్డ మాయమైంది. ఇది సహజంగా మాయమయ్యేది కాదని.. ఎలా జరిగిందో అర్థం కావటం లేదని వైద్యులే అవాక్కయ్యారు. పునర్జన్మ గురించి కథలు వినడమే కానీ.. ఎడ్వర్డ్ చెప్పిన కథనం మరింత ఆసక్తికరంగా మారింది.

- సాక్షి, సెంట్రల్ డెస్క్

అంటే "హైడ్రో ఎలక్ట్రిసిటీ" అని శ్రీ వీరబ్రహ్మం గారు చెప్పలేదు కదా అంటారు నిగూఢంగా 400 సంవత్సరాల క్రితం చెప్పిన విషయాల మూట నీకు విప్పటం చేతకాలేదు. "ఆడలేక మద్దెల ఓడు" అన్నట్లు ఉంది వారి వాదన. కనుక శ్రీ వీరబ్రహ్మంగారు చెప్పిన ఎన్నో విషయాలు జరుగుచున్నా, అద్దంలాగా కనిపిస్తున్నా తొంగి తొంగి చూసేవారిని, ఉలిక్కిపడేవారిని చూస్తే ఏమని అనుకోవాలో అర్థం కావటం లేదు. సరే పరమాత్మడు వారికి కూడా శ్రద్ధ కలిగేటట్లు చేసి జ్ఞాన పథంలోకి తెస్తారని ప్రస్తుతానికి మనం ఆశిద్దాం.

సరే విద్యార్థులారా! మంచి విషయాలు మీరంతా విన్నారు. మీరే ఇప్పుడు సత్యమైన పరమాత్మ సందేశాన్ని తెలుసుకొని ముందుకు తీసుకువెళ్ళి అజ్ఞానపు సంకెళ్ళను బ్రద్దలు కొట్టాలి. ఆధ్యాత్మికతను, విజ్ఞానానికి జోడిస్తూ జ్ఞానపథంలోకి మీరు వచ్చి మిగతా వారిని మీతో కలుపుకొని మనందరము జ్ఞాన పథంలోకి ప్రయాణం సాగిద్దాం. ఇక మీరు తరువాత క్లాస్‌కి సిద్ధం కండి. నేను నా ఛాంబర్‌కి వెళుతున్నాను.

**విద్యార్థులు :-** మాష్టారుల అందరికీ ధన్యవాదాలు! చాలా క్రొత్త అంశాలు మా అందరికీ అందజేసినందుకు. తప్పకుండా మేము ప్రపంచ విద్యలతో పాటు ఎదుగుతూ ఆధ్యాత్మికతను దానికి రంగరించి నిజమైన శాస్త్రవేత్తలుగా ప్రపంచాన్ని జ్ఞానపథంలోకి మార్చే ప్రయత్నం ఈ క్షణం నుండే మొదలు పెడుతున్నామని మాట ఇస్తున్నాం.

**శ్రీ చంద్రకాంత్‌గారు :-** మంచిది, **"శ్రద్ధావాన్ లభతే జ్ఞానమ్"** "కృష్ణమ్ వందే జగద్గురుమ్"

సమాప్తం

ఓం శ్రీ ప్రబోధానంద యోగీశ్వరాయ నమః

# మా చివరి మాట



జ్ఞాన అన్వేషకులారా! మీరు గ్రంథాన్ని మొత్తం చదివే ఉంటారు. చర్చా రూపకముగా ఈ గ్రంథాన్ని ముగించే సమయానికి, శ్రీ వీరబ్రహ్మం గారు చెప్పిన మరికొన్ని విషయములు తెలుసుకునే అవకాశము నాకు కలిగింది. అందులో ముఖ్యమైనది శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు అన్నాజయ్య వేసిన ప్రశ్నలకు జవాబు ఇచ్చిన సన్నివేశం మీరు చదివే ఉంటారు. అందులో "అవతరించెదను" అని బ్రహ్మంగారు చెప్పాల్సిన సందర్భములో "అవతరించితిని" అని చెప్పినందుకు ప్రశ్న మేమే కల్పించి జవాబు కొంత చెప్పగలిగాము. ఇంకా కొంత వివరము అందిస్తే బాగుంటుందేమో అనే సమయంలో మరొక గ్రంథం లభ్యమయింది. శ్రీ కె. వీరబ్రహ్మాచారి గారు సంకలనం చేసిన గ్రంథమది. అందులో ఉన్న సమాచారాన్ని యథాతథంగా ఇస్తున్నాము తర్వాత పేజీలలో ఉన్న సమాచారం చదవండి... ఇంకా ముఖ్యంగా చెప్పవలసింది ఏమంటే శ్రీ బ్రహ్మంగారు చెప్పిన, వ్రాసిన విషయములలో బాహ్యంగా ఒక అర్థము కనిపిస్తుంది, ఆధ్యాత్మికంగా వేరొక అర్థము వినిపిస్తుంది. ఇక ఆయన జన్మ గురించి తీసుకున్నట్లయిన, ఆయన మరలా జన్మిస్తాను? అన్నమాట మాత్రము అందరికీ అర్థమయింది. కానీ ఎప్పుడు, ఎక్కడ జన్మిస్తారు అనే సమాచారము మాత్రము ఇంకా పూర్తిగా అర్థము కాలేదు అని నా భావన. ఆయన కొంత సమాచారము అందజేసినా, దానిలో నిగూఢ రహస్యమేదో ఉందని, ఆధ్యాత్మిక అర్థము ఏదో ఉందని నాకు అనిపిస్తూ ఉంటుంది. ఏది ఏమైనా ఈ జన్మలో ఆనందాశ్రమానికి వస్తానని చెప్పటం, అక్కడ ఆనంద గురువులకు శిష్యుడనై ఉంటానని చెప్పటం మాత్రము వాస్తవం. ఆనంద ఆశ్రమాన్ని ఎలా తెలుసుకోవడం? అనే అన్నాజయ్య ప్రశ్నకు స్థూల, సూక్ష్మ విషయాలు చెప్పేచోట, పరబ్రహ్మ స్వరూపం, పరబ్రహ్మ గురించి

విషయము లన్నియు నాకు ముందుగానే తెలియును. నేను నీకొరకే యీమఠమునగని పెట్టుకొని యుంటిని అందులకే నీవు వచ్చుచుండగనే అన్నాజయ్యా! రమ్మని పిలిచితిననగా, అన్నాజయ్య సంతసించి స్వామి మరికొన్ని సంశయములను నాకున్నవి దయచేసి తెలుపుడని కోరగా బ్రహ్మంగారు రేపురాత్రి సమయమందు చెప్పెదను అని ముగించెను.

## 7. శ్రీ వీరబ్రహ్మం గారు చెప్పిన తమ పూర్వజన్మ వృత్తాంతం

అన్నాజయ్య మరునాడు పగలంతయు మిక్కిలి కష్టముతోగడుపుచు యెపుడు సూర్యుడస్తమించునా, యెపుడు అర్థరాత్రమగునా యని వేచియుండెను. రాత్రి యైనంతనేయతడు స్నానమొనరించి ఫలహార మొనరించి మఠమునందు గూర్చుండి వీరప్పయ్య నామజప మొనరించు చుండెను. ఎందరో భక్తులువచ్చి వీరప్పయ్య దివ్యవాణిని విని పోవుచుండిరి. అంతలో అచ్చమ్మవచ్చి స్వామి విశ్రాంతిగొనువేళ యైనదనగా అందరు వెళ్ళిరి. అపుడు వీరప్పయ్య అన్నాజయ్యను పిలిచి నాయనా! నీ సంశయమేమో చెప్పుమనెను.

అన్నాజయ్య "స్వామి! మీ రెప్పుడును తాటాకులపై యేదో వ్రాయుచుందురు. ఆ పుస్తకము పేరేమి? అందే విషయముల వ్రాయుచుండిరి?" దయయుంచి చెప్పుమని పలికెను. అపుడు వీరంభొట్లయ్య "నాయనా! ఆ గ్రంథమునకు "కాలజ్ఞానము" అను పేరిడితిని, కాలత్రయము అనగా జరిగినది జరుగునది జరగబోవు కాలములని తెలియును. త్రికాలములలో జరిగిన జరుగుచున్న జరగబోవు విషయములను వ్రాసగ్రుచ్చినట్లు ఈ గ్రంథమును వివరించుచుంటిననెను". అందుకు అన్నాజయ్య "దేవా! నాయందు దయయుంచి ముందు జరిగిన దైవీక విషయములను దెలుపుడ"నగా మంచిదనెను.

ఓ బ్రహ్మానందా! అన్నాజయ్యా! ఇపుడు విజయనగర సామ్రాజ్యాధీశు లలో గడపటివారు నరపతివంశరాజులగు రామరాయ తిరుమలరాజుతో ఆరాజ్యమంతరింపగా, హిందూ మత ద్వేషులగు తురుష్క ప్రభువులు ప్రబలి,

శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి జీవితచరిత్ర ———— 46

దేవబ్రాహ్మణ స్త్రీ శిశు గోహత్యల నొనరించుచుండిరి. ఈ పాపకార్యముల బూడజాలక పాప వినాశన మొనరింపదలచి ఆనందభైరవ యోగి అన్నాజయ్యల జన్మింపజేసి నేను చిన్నతనమున వీరప్పయ్య యనియు, ఆవల వీరంబొట్లయ్య యనియు బరగి యిందుంటిని. త్వరలో నేనిచ్చటనుండి వేరొక చోటికి బోయి"వీరబ్రహ్మము" అను పేరుతో గృహస్థుడనై యుందును అపుడెందరో శిష్యులు నన్ను జేరుచుందురు. వారందఱుకు ధర్మోపదేశము లొసరింతును.

అంత అనందభైరవ యోగి తన యవతారమును జాలించి నాకు శిష్యుడుగ జన్మించును. ఆవల మేమిరువురు దేశసంచార మొనరించుచు పతితుల పరమపావనుల నొనరింతుము. ఆవల నేను జీవసమాధినొంది నాకు బదులు నాకు శిష్యుడై జన్మించు ఆనందభైరవయోగిని నామఠమునకు అధికారిగ జేతును. అనంతరము మరల ధర్మ సంస్థాపనార్థము వీరభోగవసంతరాయులు అను పేరుతో అవతరించువాడు నేడు సాంధ్రసింధువేదమును చదివి అనందాశ్రమ శిష్యుడనై యుండి కార్తీక బహుళ తదియనాడు దివ్యదేహమున అవతరించుదును.

అనుచుండ బ్రహ్మానందుడు! స్వామీ! ఆనందాశ్రమ మననేమో నేను గ్రహింపజాలకుంటిని. దయయుంచి తెలుపుడనగా వీరంబొట్లయ్య నాయానా! వినుము అనుచూ ఇట్లు చెప్పనారంభించెను.

బ్రహ్మానందా! జాగ్రత్ స్వప్న సుషుప్తులను మూడును అవస్థాత్రయము లనంబడును. అవస్థాత్రయమును పంచకోశ వ్యతిరిక్తము, పంచకోశ వివరణము, స్థూలాంగ సూక్ష్మాంగ కారణాంగ వివరముల దెలిసికొన్నచో ఆనందాశ్రమమునశిష్యత్వము వహింపనర్హత గలుగును అని తెలిపిరి.

అది విని బ్రహ్మానందుడు, స్వామీ! మీ దివ్యసూక్తుల వినినందున నా సంశయములుదీరినవి. ఇక మీరు విశ్రమింపుడు అని నమస్కరించి శయనింప వెళ్ళెను. వీరంభొట్లయ్య కాలజ్ఞానమును రచింపబోయెను.

ఎక్కడ చెప్పబడుతుందో అదే **"ఆనంద ఆశ్రమం"** అని జవాబుగా చెప్పటం వెనుకగల రహస్యాన్ని ఛేదిస్తే, ఆనందాశ్రమమే, "ప్రబోధానంద ఆశ్రమము" అనీ, అక్కడ ఆనంద గురువుయే ప్రబోధానంద గురువు అని తెలియుచున్నది. శ్రీ ప్రబోధానంద గురువుగారు తెలియజేయుచున్న జ్ఞానం చాలా సాంద్రత కలిగి ఉన్నది కావున దానిని సాంద్రసింధూ వేదమని, దానిని శ్రీ వీరభోగవసంత రాయులుగా వచ్చినప్పుడు దానిని చదివెదను అని చెపుతూ, **"సాంద్రసింధు వేదానికి కర్త ఆనంద ఆశ్రయులు రావలెను"** అని కూడా నిర్థారించి, సాంద్ర సింధూ వేదమంటే ఏదో చెప్పకనే చెప్పారు. ఆయన వ్రాసిన కాలజ్ఞాన వాక్యాలలో ఎక్కువగా శ్రీరామధర్మజుల గూర్చి చెప్పటం జరిగింది. ఎందుకనగా! ఆయన వ్రాసిన వాక్యాలలో **"ఆనందాశ్రయులు ముందు రావలెను, తరువాత మేము రావలెను, శ్రీరామధర్మజులు రావలెను"** అని వ్రాశారు. అయితే ఆయన చెప్పిన ముగ్గురి విషయములలో శ్రీ బ్రహ్మంగారు ఈ కలియుగములో ఎవరో? అలాగే శ్రీరామధర్మజులు అంటే ఎవరో? మనకు తెలియకున్నా శ్రీ కాలజ్ఞాన వాక్యాలలో ఉన్న **"ప్రబోధాశ్రమము"** అనే మాటల ద్వారా నేను ఆనంద గురువెవరో శ్రీ ప్రబోధానంద యోగీశ్వరులు గారు వ్రాసిన గ్రంథముల ద్వారా తెలుసు కున్నాను. ఎందుకంటే శ్రీ బ్రహ్మంగారు వారి కాలజ్ఞాన వాక్యాలలో **"గ్రంథ విశ్వాసం కలవారికి కైవల్యం కరతలామలకం అయ్యేను"** అని వ్రాశారు. నిజంగా ఎవరు త్రైత సిద్ధాంత గ్రంథములు చదివినా, విశ్వాసం కలిగి తప్పక 'కైవల్యం' అంటే ఏమిటో ఎక్కడా వినని విధంగా స్పష్టంగా అర్థమవుతుంది. అదియే కాకుండా కలియుగములో **"మధ్యాత్మ యోగ పురుషుని మహత్తు మహా ప్రకాశమయ్యేను"** అని శ్రీ బ్రహ్మంగారు తెలియజేశారు. ఇక్కడ మీరు బాగా గమనిస్తే మధ్యాత్మ అన్నారు. వాస్తవంగా

త్రైత సిద్ధాంతం అనేది మధ్యాత్మ గురించి ప్రత్యేకంగా, శాస్త్రబద్ధంగా చాలా లోతుగా (సాంద్రతతో) చెప్పబడింది. అదియునూ శ్రీ భగవద్గీతను అనుసరించి వ్రాసినది. **క్షర, అక్షర, పురుషోత్తమ** అని విశధీకరించి క్షరుడు అంటే జీవుడనీ (జీవాత్మ), అక్షరుడు అంటే (మధ్యాత్మ) అనీ, పురుషోత్తముడు అంటే పరమాత్మ అనీ, జీవుడు లేదా జీవాత్మ తన కర్మను మధ్యాత్మ యొక్క శక్తి ద్వారా (ఆత్మ చైతన్యం అంటాము) అనుభవిస్తే, పరమాత్మ వీరిద్దరినీ సాక్షిగా చూస్తూ అంతటా ఉన్నాడు అని వివరించి, శ్రీకృష్ణుని నిజ భావాన్ని తెలిపి **"మధ్యాత్మ"** అన్ని పనులూ చేస్తున్నదనీ, జీవుడు (అంటే మనం) కష్టసుఖాలు అనుభవిస్తున్నామనీ, అన్ని పనులు అందరి శరీరాలలో మధ్యాత్మయే చేస్తున్నదని చెప్పటం, శ్రీ ప్రబోధానంద గురువుగారు చెప్పిన ప్రబోధాలలో అత్యంత ప్రముఖమైన జ్ఞాన విషయం. కనుక ఆ వాక్యం శ్రీ ప్రబోధానంద గురువుగారి పట్ల సరిపోయింది. మధ్యాత్మ బోధలు, మూడు ఆత్మల సిద్ధాంతము. ఇంతవరకు భగవద్గీతలో ఉన్నట్లు ఎవ్వరూ గమనించకపోవటం అనే విషయాన్ని పాఠకులు ముందు తెలుసుకోవాలి, **"సాంద్రసింధూ వేదంలో విషయాలు బ్రహ్మకైనా తెలియవు"** అనేమాట అతిశయోక్తిగా చెప్పినా ఆ విషయం నూరుశాతం వాస్తవము. 10,108 క్రొత్త విషయాలు "త్రైత సిద్ధాంత గ్రంథాల ద్వారా తెలుసుకున్న తరువాత అది నిజమని ఎవ్వరికైనా తెలిసిపోతుంది. తద్వారా సాంద్రసింధూ వేదమని, బ్రహ్మంగారు దేనిని చెప్పారో, ఏది అతను కూడా చదువుతాను అని చెప్పారో ఆ విషయంలో గల సాంద్రత అందరికీ అర్థమవుతుంది. అందుకే శ్రీ బ్రహ్మంగారు ఒక వాక్యంలో అంటారు. **"ఆత్మాత్మ కాంతయే కాంతు ఆనంద గురుం అన్యదా"** అంటే **"ఆత్మల గురించి చెప్పే జ్ఞానం ఆనంద గురువులకు తప్ప మరి ఎవ్వరికీ లేదు"** అని అన్నారు మరి అసలైన మూడు

ఆత్మల బోధ శాస్త్రబద్ధంగా ఎక్కడవుందో పాఠకులు వెతకండి చూద్దాం! అయితే మరి శ్రీ బ్రహ్మంగారు ప్రత్యక్షంగా శ్రీ ప్రబోధానంద గురువులు అని చెప్పి ఆయన ఊరు మొదలగు వివరాలు ఎందుకు చెప్పలేదు? అని ప్రశ్నించవచ్చును. అయితే ఈ విషయం ఎంతో నిగూఢంగా వ్రాయాలనే వ్రాశారు. ఈ విషయం ప్రజలు ఎవరి శ్రద్ధతో వారే తెలుసుకోవాలని, ప్రతీ విషయం విడమర్చి చెప్పేస్తే, మరి మనకు పని ఏముంటుంది? అదియునూ గాక త్రైత సిద్ధాంత గ్రంథములు చదివితే "ప్రబోధానంద గురువులు" అనిగాక, ఆయన పేరు "శ్రీ ప్రబోధానంద యోగీశ్వర్లు" అని కూడా తెలియును. అయన యోగీశ్వరుడు ఎట్లు అగునో ఎవరికి వారే అర్థము చేసుకోవాలి. శ్రీ బ్రహ్మంగారి కాలజ్ఞానంలో ప్రస్తుతం మేము సంకలనం చేసిన వాక్యాలలో ఆనంద గురువులుగా, ఆనందాశ్రయులుగా వ్రాయబడిన వారి యొక్క ఆశ్రమము పేరు రెండు చోట్ల ఉన్నవి. అదే **"ప్రబోధాశ్రమము"** మరియు వారు ఉండే ప్రదేశం కూడా **"తాటిపర్తి"** అని వివరణ శ్రీ బ్రహ్మంగారే ఇచ్చారు. ఆ తాటిపర్తి ఇప్పుడు "తాడిపత్రి"గా మారింది. తాడిపత్రి అనంతపురం జిల్లాలో కలదు. అయితే తాడిపత్రిని, తాటిపర్తిగా బ్రహ్మంగారు చెప్పారు కదా! అంటే తాడిపత్రిగా పిలువబడే ఈ గ్రామం పేరు తాటిపర్తిగా ఇంతకుముందు పిలువబడేది అనేందుకు అంతర్జాలంలో (ఇంటర్‌నెట్) లో blessing southnet.com/../tatiparthi అని టైప్ చేసి చూడండి అందులో "తాడిపత్రి"ని తాటిపర్తి అని పిలవడమే కాక, తమాలపల్లి, తాటివరం అని కూడా పిలుస్తారు. ఎందుకంటే అనంతపురంలో పెన్నేరు అనే ఏటి గట్టున ఉన్న ఈ గ్రామమునకు దక్షిణ దిశగా పెద్ద తాటిచెట్లతో అడవి ఉండేది కనుక దాని గుర్తుగా పై పేర్లు గలవు. అయితే శ్రీ పెమ్మసాని రామలింగనాయుడుగారు (విజయ నగర సామ్రాజ్య ప్రౌఢ

దేవరాయలు గారి పరిపాలనలో) చీఫ్‌గా పనిచేసేవారు. వారి ఆధ్వర్యములో ఈ పేర్లు గలవు. అయితే చివరకు అది తాడిపత్రిగా మార్పు చెందింది. ఇంకా తాటిపర్తిలో (తాడిపత్రిలో) ఆనంద గురువులు ఏ కులంలో జన్మిస్తారు అనేది కూడా పై వాక్యములలో గలదు. మరొక్కసారి చదవండి... యోగీశ్వరుల వారు రచించిన **"హిందూ మతములో సిద్ధాంతకర్తలు"** అనే గ్రంథంలో లోతైన వివరణ వుంది చదువగలరు. ఇంత విపులంగా సమాచారం శ్రీ బ్రహ్మంగారు చెప్పినా ఆ ఆనంద గురువును, ఆయన ప్రబోధాన్ని అందుకోలేకపోవటం శ్రీ బ్రహ్మంగారిని మనము చిన్నబుచ్చినట్లు అవుతుందేమో, పాఠకులు ఒకసారి సావధానంగా ఆలోచించండి. శ్రీ వీర బ్రహ్మంగారే స్వయంగా **"నాకు గురువే, మీకు గురువే"** అని చెప్పినా మనం అర్థము చేసుకోకపోతే, ఆయనకు మనము ఏ పాటి గౌరవము ఇచ్చినట్లు? యోచించండి...

సరే మేము ఎంత చెప్పినా మీరు వినవద్దులెండి. కానీ శ్రీ బ్రహ్మం గారి కాలజ్ఞానము మీద, ఆయన మీద గౌరవం ఉన్నవారందరూ ఆనంద గురువు అన్వేషణలో ఎందరినో ఆనంద గురువుగా ఎవరి పరిధిలో వారు నిర్ణయించుకున్నారు కదా!.. అయితే ఇప్పుడు నేను అనుకున్నట్లు త్రైత సిద్ధాంత బోధలు చెప్పే, తాడిపత్రిలో ఉండే శ్రీశ్రీశ్రీ ప్రబోధానంద యోగీశ్వరులే ఆనంద గురువేమో, ఆయన చెప్పిందే సాంద్రసింధూవేదమేమో అనే నా విశ్వాసాన్ని మీరు పరీక్షించుకోవచ్చును కదా! అప్పుడు శ్రీ వీర బ్రహ్మంగారు చెప్పిన ఆనంద గురువు ఈయనే అని తెలియటమే కాక ఇంకా ఆయనెవరో మరికొంత తెలుస్తుందేమో అని మీరు నాతో ఎందుకు ఏకీభవించకూడదు. ఆలోచించండి... శ్రీ వీరబ్రహ్మంగారు ముఖ్యంగా కాలజ్ఞాన వాక్యాలేగాక, తత్త్వములు కూడా వ్రాశారు. కానీ ఆ తత్త్వములకు

వివరము చెప్పుకోలేక అవహేళన చేసిన ప్రపంచ మేథావులు ఉన్నారు. ఆ తత్త్వములు చదివినచో ఒకింత అర్థముకాక నిగూఢంగా ఉండును. కానీ శ్రీ వీరబ్రహ్మంగారు వ్రాసిన ఆ తత్త్వములకు వివరణ శ్రీశ్రీశ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారు **"తత్త్వముల వివరము"** అనే శీర్షికతో గ్రంథం వ్రాశారు. చదవండి... ఆ గ్రంథాన్ని వెంటనే చదవాలంటే www.thraithashakam.org అనే website లో చూడవచ్చు. అది చదివితే శ్రీశ్రీశ్రీ ప్రబోధానంద యోగీశ్వరులు ఎవరో, శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు ఎవరో తెలుస్తుంది.

పాఠకులకు పూర్తిగా సందేహము నివృత్తి అయింది అనుకుంటాను. శ్రీ బ్రహ్మంగారు చెప్పిన ఇంకొంత సమాచారం ఈ మధ్యనే లభించింది. ప్రముఖ పరిశోధకురాలు ఉషారాణి (శాంభవి అమ్మగారు) పరిశోధించి వ్రాసిన గ్రంథమది. అందులో ఉన్న కొన్ని విషయాలు వ్రాస్తున్నాను గమనించగలరు.

1) ప్రబోధ ఆశ్రమములవారికి ఉన్నతమైన గుణము ఉన్నది. Pg.No.159

2) ఇందులో ఆనతి ఇచ్చినవన్నీ సాంద్రసింధూ వేదములోనివే నెమ్మదిగా అర్థము చేసుకొనేది. Pg.No.159

3) సాదోళ సాత్త్వికాననే దీర్ఘదృష్టితో ఆలోచించి తెలుసుకునేది. Pg.No.159

4) అపూర్వమనే ఆనందం తెలుసుకునేది. Pg.No.159

5) మాకు మీకు ఆనందాశ్రయులే గురువులు. Pg.No.159

6) ఆధ్యాత్మిక యోగపురుషుని మహత్తు మహాప్రకాశము అయ్యేను. Pg.No.170

7) కలియుగము 5110 సంవత్సరములు గడిచిన తరువాత ఆధ్యాత్మిక యోగపురుషుడు ప్రకాశమగును Pg.No.205

8) జ్ఞానవాక్యాలు, హితవచనాలు మూర్ఖులకు అర్థముకావు Pg.No.218

9) సిద్ధాంతులలో శ్రేష్ఠుడైన శ్రీ గురు స్వామి సిద్ధాంతము శాశ్వతముగా నిలుచును Pg.No.371

10) నాదబింధు కళల నవనీత చోరుడు సాధువులను సంరక్షించును Pg.No.373

ముందు పేజీలలో 'ఏష్య కాల జ్ఞానములో' **"ప్రబోధాశ్రమము వారి ఆదిగుణమెల్లా శయానాధిపతికి ఉన్నది"** అనే వాక్యానికి అదనంగా **"ప్రబోధ ఆశ్రమములవారికి ఉన్నతమైన గుణము కలదు."** అనే వాక్యము దొరకటం మేము సేకరించిన సమాచారనికి మరింత బలం చేకూరింది. చివరిలో నాకు లభ్యమైన గ్రంథములో మిగతా విషయాలు అన్నీ అనగా మనము చర్చించిన అన్ని వాక్యాలు కూడా కలవు. మొత్తము అన్ని వాక్యాలు అర్థమై వాస్తవమే అని మీరు గ్రహించాలంటే తప్పక శ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారి గ్రంథములు చదవాల్సిందే! అప్పుడు మేము పరిశోధించినది వాస్తవమో కాదో మీరే నిర్ణయిస్తారు. ఎందరో పరిశోధకులు పై విషయములందు పరిశీలించి, వారి పరిధిలో వారు అనుకున్నవారినే ఆ **'ఆనంద గురువు'** అని నిర్ణయించారు. వారిని నేను కాదు అని అనను, కానీ ప్రబోధాశ్రమము గురించి పరిశోధించి తద్వారా వాస్తవము తెలుసుకొన్న వారు కూడా ఆ పరిశోధకులలో కలరని మాకు ఈ మధ్యనే తెలిసింది. ముఖ్యంగా శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి వారి గ్రంథములు చదివినవారు, పరిశోధించినవారు, మరియు శ్రీ బ్రహ్మంగారి భక్తులు, ఈ విషయంలో ఒక్కసారి ఆలోచించండి. ఆయన సూచించిన ప్రబోధాశ్రమము ఎక్కడుంది? అని తెలుసుకోగలిగితే, తద్వారా శ్రీ ప్రబోధానంద యోగీశ్వరుల వారు రచించిన గ్రంథములు చదివితే, అప్పుడు అసలైన ఆనందాశ్రయులు

ఎవరో తెలుస్తుంది. తద్వారా మనందరమూ ఆధ్యాత్మిక పథములో ప్రయాణించేందుకు మార్గం సుగమం అవుతుందని నాకు తెలుసు కనుక, మీరూ వస్తే అందరమూ జ్ఞాన పథములో ఉండేందుకు అవకాశం ఉంటుంది అనేది నా శుభఆకాంక్ష. లేదు, కాదు మేము అనుకుంటున్నవారే ఆనంద గురువు... మీతో మేము ఏకీభవించము అని అనినా ఫరవాలేదు. మేము అందరినీ నిర్బంధించి చెప్పటానికి ఇవేమీ టీవీలలో, పేపర్లలో వచ్చే వాణిజ్య ప్రకటనలు కావు. ఏదో స్వలాభం కోసమో, స్వార్థ ప్రయోజనాల కోసమో, కీర్తికోసమో మేము ప్రాకులాడడం లేదనీ, కేవలం నిజ దైవజ్ఞానమును తోటివారికి అందించాలనే తాపత్రయం తప్ప మరొకటి లేదని పాఠకులు గమనించగలరు.

**"దేవాలయ రహస్యములు"**, **"ఇందూ సాంప్రదాయములు"**, **"మన పండుగలు"** వివరించిన ఒక వ్యక్తే ప్రపంచానికే సవాల్‌గా నిలిచిన **"బెర్ముడా ట్రయాంగిల్"** గూర్చి వివరణం ఇవ్వడం మానవ మాత్రుడికి సాధ్యము కాదు. అదే విధంగా **"గర్భస్థ శిశువుకు ప్రాణం లేదు"** అని విజ్ఞాన కోణంలో వివరించి సంచలనం కలిగించటం, ఇంతవరకూ ఎవ్వరూ చెప్పని 10,108 క్రొత్త విషయాలు చెప్పటం ఒక మనిషికి సాధ్యం కాదేమో! సరళమైన తెలుగు భాషలో వివరించి, **"తెలుగు"** అనే పదానికి క్రొత్త అర్థము చెప్పటం ఎవరికీ సాధ్యం కాదేమో! అలాగే జ్యోతిష్యశాస్త్రాన్ని ద్వాదశ గ్రహములతో క్రొత్తగా వ్రాయటం పండితులుగా ఉన్నవారికి సైతం సాధ్యం కాదేమో!... ఐన్‌స్టీన్, నికోలాటెస్లా వంటి సైంటిస్ట్‌ల భావాలను సరిక్రొత్త కోణంలో వివరించటం మరెవ్వరికీ సాధ్యంకాదేమో! మూడు మతాల వారికి వారి నుదుటన ఒకే రకమైన ముద్రలు ధరింపచేయటం మతాతీత వ్యక్తికే సాధ్యము.

యోగీశ్వరుల వారి ఏ ఒక్క గ్రంథమునైనా పూర్తిగా చదివి, నరనరాన శోషింపజేసుకుంటే శరీరములో అనిర్వచనీయమైన అనుభూతి కలిగి, ఒళ్ళంతా పులకరించి తెలియకుండానే కనులవెంట ఆనంద భాష్పాలు రాలుతాయి. మాటల్లో చెప్పలేని ఆ గొప్ప అనుభూతిని అనుభవించాల్సిందే గానీ మీకు నేను వివరించలేను.

10,108 క్రొత్త విషయములు కనీ, వినీ ఎరుగనవి, ఈ ప్రపంచానికి చెప్పినా, ఆయనెవరో ఈ ప్రపంచానికి తెలియకుండా ఉండాలని ఆయన అనుకోవటం ఒక మనిషికి సాధ్యంకాదు. **"నా జ్ఞానం అందరూ తెలుసుకుంటే చాలు, నేనెవరో ఎవ్వరికీ తెలియనక్కరలేదు"** అని తనను తాను తగ్గించుకోవటం, మరెవరికీ సాధ్యం కాదు. అందుకే ఆయనకు వున్న భక్తులలో ఒక భక్తునిగా ఆయన గ్రంథాలను చదివిన నేను ఆయన వ్రాసిన విషయాలను పరిశోధించి, పూర్తిగా ఆస్వాదించి ఆయన జ్ఞానాన్ని మీకు పరిచయం చేయాలనే ఒక మంచి ఉద్దేశ్యముతోనే ఈ గ్రంథాన్ని వ్రాశాము. ఆయన సాకారముగా ఈ భూమిమీద ఉదయించిన భగవంతుడే అని మేము ప్రకటిస్తున్నాము. ఆయన అందరిలాంటి సాధారణ వ్యక్తి కాదు. ఆయన మహత్తరమైన ఒక అసాధారణ శక్తి. **"ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే"** అన్న దానికి నిరూపణగా అవతరించిన దైవశక్తి. ఇది మా అభిప్రాయం మాత్రమే! పాఠకులు తొందరపడకుండా ఆయన భగవంతుడా! కాదా! అని పరిశోధించకుండా ముందు ఆయన జ్ఞానాన్ని తెలుసుకోండి. నేనూ అదే చేశాను. రండి.. అందరము జ్ఞాన పథంలోకి అడుగుపెడదాం... తద్వారా అందరినీ వారి ఇష్టంతోనే జ్ఞానపథంలోకి పయనింపచేద్దాం. కాలజ్ఞాన వాక్యాలలో ఇంకా కొన్ని నిగూఢమైనవి వున్నవి. అవి భవిష్యత్తులో అందరికీ తెలియగలవు అని ఆశిద్దాం.

ఇంకా చివరిగా చెప్పాల్సింది ఏమంటే మేము ఈ గ్రంథములో ప్రపంచాన్ని ప్రక్కదోవ పట్టించే దేశద్రోహములాంటి పని ఏమీ చేయలేదు కదా! చదువరులకు ఒక క్రొత్త కోణాన్ని చూపించదలిచాము. నేను సంపాదించిన జ్ఞానాన్ని నాతోటి వారికి పంచాలనుకున్నాను. సత్య అన్వేషకులు, జ్ఞాన జిజ్ఞాసులు పరిశోధించేందుకు ఒక విషయం దొరికింది అని ఆనందించవలసిన మంచి సమయమిది. ఇక ఈ గ్రంథాన్ని చదివి ఇష్టపడకపోతే ప్రక్కకు పెట్టేసి, మీ త్రోవ మీరు చూసుకోవచ్చును లేదా పరిశోధించి ముందుకు రావచ్చును. ఈ విషయములన్నీ నా శరీరములో ఉండే ఆత్మచైతన్యముతోనే వ్రాశాను కనుక, నేను మరియు నాకు శక్తినిచ్చిన అక్షరుడు (ఆత్మ) వ్రాసితిమి గాన **"మా మాట"** అని ముందు పేజీలో, **"మా చివరి మాట"** అని చివరి పేజీలో వ్రాశాము. ఈ పనే కాదు అన్ని పనులు రెండవ ఆత్మ అయిన (మధ్యాత్మ) అక్షరుడే మనందరి శరీరాలలో వుండి, ప్రతి పనీ ఆయనే చేస్తున్నాడు. కనుక ఆ విషయము తెలుసుకున్న వాడినై 'మా మాట', 'మా చివరి మాట' అని వ్రాయవలసి వచ్చింది. అంతేగానీ నన్ను నేను గౌరవించుకునేందుకు వ్రాయలేదని గమనించగలరు. ఆనంద గురువు అయిన శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గారికి సాష్టాంగ నమస్కారములు చేస్తూ ఇంతటితో ముగిస్తున్నాను.

ఇట్లు

ఓ భక్త పరమాణువు

**ధన్వంతరి**

122 శ్రీ పోతులూరి వీరబ్రహ్మంగారి జీవిత చరిత్ర

అన్నాజయ్య స్వామి! మీరు రేప్పుడును తాటాకుల [illegible] వ్రాయుచుందురు, ఆ పుస్తకము పేరేమి? అ[illegible] విషయముల వ్రాయుచుంటిరి? దయయుంచి సెలవిండని [illegible] కను. అపుడు వీరంబొట్లయ్య నాయనా! ఆ గ్రంథము "కాలజ్ఞానము" అను పేరిడితిని, కాలత్రయము అ[illegible] జరిగినది జరుగునది జరగబోవు కాలములని" తెలియు[illegible] ఆ త్రికాలములలో జరిగిన జరుగుచున్న జరుగబోవు విష[illegible] ములను పూసగ్రుచ్చినట్లు ఈ గ్రంథమున వివరించుచు[illegible] న నేను. అందుకు అన్నాజయ్య దేవా! నాయందు [illegible] యుంచి ముందు జరిగిన దైవీక విషయములను దెలుపుడ[illegible] [illegible] నేను.

---

అన్నాజయ్య పూర్వపు విషయముల దెలిసికొనుట

సీ. బ్రహ్మలోకమునందు ♦ బ్రహ్మకల్పంబులు
దెబ్బది రెండింట ♦ రాజ్యమేలి
బ్రహ్మకల్పంబులు ♦ పరిగనే బదిమూడు
గడిపితి రజతాద్రి ♦ కకుముదమున
అంత వైకుంఠము ♦ నందు ముప్పదిమూడు
బ్రహ్మకల్పంబులు ♦ బలగకూర్మ
సింహాసనంబును ♦ జెలగమూడ్వేల, దేమో
జనముల పాడుగుండ ♦ జక్క జేసి

మూడవ ప్రకరణము

సీ. రాజ్యమేలితి దర్వాత ♦ డంబుమీర
జరగనిన్నుట తొమ్మిది ♦ బ్రహ్మకల్ప
ములును పరమాత్మ చర్చలో ♦ నిలిపియుంటి
అన్నాజయ్యా! వినవయ్యా ♦ యఖిలభక్తి

సీ. తండ్రి మొన్మిదిసార్లు ♦ వడిభూమి జుట్టిరి
అంత నానందదాశ్ర ♦ మమును జేరి
వందలు పదమూడు ♦ వర్షముల్ సౌభ్యము
సౌభ్యము "అనుయోగ ♦ సూక్తిశాస్త్ర
ములు, మరి గ్రంథాల ♦ దిలకించి జదివితి
పదియు తొమ్మిదిసూర్లు ♦ ప్రబలశక్తి
కాలమృత్యువు నంత ♦ గడచినవాడనై
దివ్యశరీరాన ♦ దేజరిల్లి

తే.గీ. మూడు వేలును మున్నూట ♦ ముప్పదాఱు
బ్రహ్మకల్పము లుండితి ♦ ప్రబలశక్తి
అంత అవతారమూర్తినై ♦ యలరినాడ
అన్న యాజాఖ్య వినవయ్యా ♦ యతులభక్తి

సీ. ప్రథమావతారంబు ♦ బరగినానందాశ్ర
మంబును శిష్యుడ ♦ నయి చెలంగ
అది యెడువందల ♦ నవల తొంబదియాఱు
బ్రహ్మకల్పంబులు ♦ ప్రబలయాఱు
ద్వితీయావతారంబు ♦ తర తెనచొప్పటనే
యేనూట యరువది ♦ వినుము బ్రహ్మ

124 శ్రీ పోతులూరి-వీరబ్రహ్మంగారి జీవిత చరిత్ర

కల్పంబులంతట ♦ గాంచి తృతీయావవ
తారంబు దాల్చితి ♦ తగినయట్లు

తే-గీ. పదియు నెన్మిదివేల సం ♦ వత్సరములు
అంత నాల్గవయవతార ♦ మరిగెనే
వంద డెబ్బది కల్పముల్ ♦ పొందుగాను
అన్న యాజాఖ్య వినవయ్య ♦ యతులభక్తి

సీ. నాలుగు ఖర్వముల్ ♦ నల మూడువందల
యేబది కల్పముల్ ♦ నైదవదియు
కోట్లు డెబ్బదియేడు ♦ కుదుర నిర్వదిమూడు
బ్రహ్మకల్పంబుల ♦ బరగెనాలు
గడనయవతార ♦ మేగె నార్వందల
ముప్పదైదులు కల్ప ♦ ములును దొలగ
అష్టంబై నట్టి ♦ అవతారమదిదాటె
రెండులక్షలు మరి ♦ రెండువేల

తే-గీ. నరువదియు బ్రహ్మకల్పముల్ ♦ నరిగెనంత
డొడరె తొమ్మిది ♦ మూడుకోట్ల
ముప్పదార్లక్షలేగాక ♦ మూడువేల
మూడువందల యర్వది ♦ ముఖ్యమైన
బ్రహ్మకల్పంబు లేగెను ♦ బ్రహ్మరూప!

సీ. గత డెబ్బదియు మూడు నేగెను కోటుల
ముప్పదియార్లక్ష ♦ లప్పుడేగ

## మూడవ ప్రకరణము

వంత డెబ్బదివేలు ♦ యార్యుల్ల యరువది
నైదువత్సరములు ♦ యరిగె "బడయ"
యవతారమునమంటి ♦ నట్టులే కనిగిరి
పదునొకండవ దాన ♦ పదులునై
వర్షములంతట ♦ బనగానపల్లెలో
తప మొనరించి ♦ దరలి పిదప

[illegible]. నుండవాడ గృహస్థునిగా ♦ నొక్కచోట
శిష్యు లెందరో గొల్వరిగ ♦ జీవములో
జేరియుండు సమాధిని ♦ జింతపడలి
మానవుడవయ్యు వినవయ్య ♦ మానవియ!

[illegible]. అన్నాజయ్య నేనంత ♦ యవనిమీద
వీరభోగవసంతరా ♦ యండనగుచు
ఈ పరబ్రహ్మ వంశమం ♦ దవతరింతు
నందిమండల క్షేత్రము ♦ నందు వినుము.

౬ బ్రహ్మానందా! అన్నాజయ్యా! ఇప్పుడు ... కర్ణాట సామ్రాజ్యాధీశులలో గడపటివారు నరపతివంశ రా... రామరాయ తిరుమలరాయలతో నా రాజ్యమంతరింపగా ... దేశములగు తురుష్క ప్రభువులు ప్రబలి దేవబ్రా... ... గోహత్యల నాచరించుచుండిరి. ... ... పాప వినాశన మొనరింపదలచి ఆనంద... అన్నాజయ్యల జన్మింప జేసి నేను చిన్నతనము... ...య్య యనియు, ఆవల వీరభోగయ్య యనియు

వికారములు గలిగిన విలయతాలానకు కలువలుబారేని గజిబిజినయ్యాని. గణిక సమూహములు కలకలబారేవి. ఘన తరంబయిన కేకలు బుట్టేని కల్పంబులు కాయంబులతో పరిగేవి. గ్రహములు తప్పి తిరిగేవి. పంచాంగములు పనికి మాలినవైయేవి. "కాలమాన కల్పంబులకు వికల్పంబులు" బుట్టేవి. మానవుల మనంబులు మారేవి. అధ్యాసంతయోగ పురుషుండు ప్రకాశంబయ్యాని మస్నీలుమడసేని మహమ్మదీయులు సలాములు చేసేవి. తెల్ల చొక్కాయిల వారు వచ్చేవి. క్రిమిజాలంబుతో సహా విద్య నేర్చేవి. మాయా జాలంబులతో మహినంతయు నుండేవి. నా మహిమలు ముందు ముందు గానంబడీని. కాగల కార్యంబులు కనురెప్ప పాటులో జరిగేవి. ముక్కంటయ్య మ్రొక్కులు చెల్లేని లంకామల రామేశ్వరునికాక నిజంబయ్యాని. సోమవంశజులు గండికనుమార్గానసే దుర్గాధిపతిదురితభంజనుండై. ధూర్జటి పర్యాయనాము సంవత్సర కాలాంతర విచిత్రమాన సమాన భాసుర భానువారాన ధిక్షప్రకాశ ప్రళయనక్షత్ర దక్షిణ కాలానకు పక్షద్వయానకు ప్రవేశంబయ్యానిసత్యం బంగారు జంగమయ్య లింగాన్ని ప్రజ్వలింపజేసినదివినయ్యేని అంగాంగాలు అరచేను ఆర్తనానందం బయ్యేని అంబుధి సంభవుని అధికారము ప్రకాశబయ్యేను. మలినంబులు మారేని. మార్గశిర మాసంబునకు మందిరంబులు జేరేను. మహానంది మార్గానకు మరుకొండలు మూడు ధాటిపోగాను యెదురుగా దాటివచ్చిన యోగి వక్కాణించేను. ఇదియే నా రాకకు మీకు నిదానము ఇదియునుగాక మేలయిన శుకజన్మమంది

# గోవింద వాక్యములు
## ('కాల జ్ఞానము'లో గోవింద వాక్యములు కొన్ని గలవు)

**1) మకరమందును గురువు ప్రవేశమైతేను**
**మతములన్నియు గతములై పోయేనయా**

**2) ప్రక్కన చేతను పెన్నదాటి దండు**
**పెళ్ళికొడుకు వేగ వచ్చేనయా**

**3) ఆనంద గురువుకు కనకాభిశేఖములు**
**అర్థముతో ధర్మజుడు చేసేనయా**

ఇక్కడ రెండవ వాక్యములో "పెన్నదాటి దండు పెళ్ళికొడుకు వేగ వచ్చేనయా" అని కలదు. 'పెళ్ళి కొడుకు'లో అర్థము "పెళ్ళి" అనగా "దేవుడు" అని అర్థము గలదు. **"పెళ్ళి కొడుకు"** అనగా దేవుని కొడుకు **'గురువు'** లేక **'భగవంతుడు'** అని చెప్పవచ్చును. పెన్నానదీ ఒడ్డున "ప్రబోధాశ్రమము" నిర్మించబడినది. అందువలన 'పెన్నదాటి దండు' అని వాక్యములో చెప్పారు. పెన్నదాటి దండు అని అంటే పెన్నానదిని దాటి వస్తే పెన్నానదికి కేవలము ఫర్లాంగు దూరము లోపలే యున్న "ప్రబోధాశ్రమము"లో పెళ్ళి కొడుకయిన **"ఆనంద గురువు"** దర్శనము లభించునని ఈ వాక్యములో చెప్పడమైనది. తాడిపత్రి సమీపములో ప్రవహించుచున్న పెన్నానది ఒడ్డున గల ప్రబోధాశ్రమమున్నదనుటకు సాక్ష్యముగా ఈ వాక్యము గలదు.